క్లుప్తంగా

వ్యాన్ బోల్తా



జాతీయ రహదారిపై బోల్తా పడిన వ్యాన్

భోగాపురం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల సమీపంలో జాతీయ రహదారిపై వ్యాన్ మంగళవారం బోల్తా పడింది. వాటర్ బాటిల్స్ లోడుతో సబ్బవరం నుంచి పాలకొండ వెళ్తుండగా వ్యాన్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బోల్తా పడిన వ్యాన్‌ను జేసీబీ సాయంతో పక్కకు తొలగించారు.

వేగవంతంగా భూముల రీసర్వే



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌డీఓ అప్పారావు

నెల్లిమర్ల: మండలంలో భూముల రీ సర్వే వేగవంతం చేయాలని ఆర్‌డీఓ ఎం.అప్పారావు ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించిన ఆయన స్థానిక అధికారులతో సమావేశమయ్యారు. రికార్డులను పరిశీలించారు. మండలంలోని ఏయే గ్రామాల్లో సర్వే పూర్తయిందీ డీటీ శైలజను ఆరా తీశారు. సర్వే పూర్తయిన ఎప్పటికప్పుడు హద్దులు నిర్ణయించాలని సూచించారు. రైతుల మధ్య వివాదాలు తలెత్తకుండా సర్వే నిర్వహించాలన్నారు. సమావేశంలో ఆర్ఐ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

రీ సర్వేకు సహకరించాలి

నెల్లిమర్ల: నగర పంచాయతీలో సమగ్ర భూముల రీ సర్వే చేపట్టడానికి పట్టణ వాసులు సహకరించాలని కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలో భూముల రీ సర్వేకు సంబంధించిన ప్రకటనను తాజాగా నగర పంచాయతీతో పాటు అన్ని వార్డు సచివాలయాల్లోనూ ప్రచురించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నివాస ప్రాంతాలతో పాటు అన్ని రకాల భూములను సర్వే చేస్తామన్నారు. రెవెన్యూ, సర్వే అధికారుల సహకారంతో చేపట్టే రీ సర్వేకు పట్టణవాసులు సహకరించాలని కమిషనర్ సూచించారు.

చిరస్మరణీయుడు వెంకయ్యస్వామి

విజయనగరం టౌన్: భగవాన్ శ్రీవెంకయ్యస్వామి బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. స్థానిక లేడీస్ క్లబ్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో ఆయన పాల్గొని, స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు మానవరూపం ధరించి భక్తులను కటాక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు తురాల శ్రీనివాసరావు, సత్యన్నారాయణ, గదుల సత్యలత, బూర జగ్గారావు, నమ్మి ప్రసాద్, కరుమజ్జి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి సేవకు తరలిరండి



పసుపు కొమ్ములతో అలంకరణలో నిమగ్నమైన భక్తులు

విజయనగరం టౌన్: స్థానిక మయూరి జంక్షన్ వద్దనున్న సంతోషిమాత ఆలయంలో ఈ నెల 26న శుక్రవారం నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు ముందుగా వచ్చి సేవలందించాలని ఆలయ అర్చకులు రమేష్ తివారీ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అమ్మవారికి 150కిలోల పసుపు కొమ్ములతో ఆలయమంతా అలంకరణ చేస్తున్నామన్నారు. వివిధ రకాల పుష్పాలతో పూజాదికాలు ఉంటాయన్నారు. అమ్మ సేవకులు అలంకరణ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

సచివాలయ సేవలపై సమీక్ష



మాట్లాడుతున్న డీఎల్‌డీవో నిర్మలాదేవి

విజయనగరం రూరల్: మండలంలోని గ్రామ సచివాలయాల్లో అందిస్తున్న సేవలు, సచివాలయాల అభివృద్ధి పనులపై డీఎల్‌డీవో నిర్మలాదేవి స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలు, సచివాలయ భవన నిర్మాణాలపై ఆరా తీశారు. ప్రజలకు అందిస్తున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న సేవల పరిష్కారంపై చర్చించారు. డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు, చిట్టి గురువుల కార్యక్రమం అమలు, జగనన్న గృహ నిర్మాణంపై సమీక్షించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఎంపీడీవో జి.వెంకటరావు, ఈవోపీఆర్డీ డి.తిరుపతినాయుడు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే కోలగట్ల
- 38వ డివిజన్‌లో రూ.36.25 లక్షలతో కాలువలు, రోడ్డు పనులు ప్రారంభం



అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల

విజయనగరం: నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. నగరంలోని 38వ డివిజన్ ఉడా కాలనీ ఫేజ్ - 4 పాల్ నగర్‌లో రూ.36.25 లక్షలతో నిర్మించ తలపెట్టిన కాలువలు, రహదారి పనులకు ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద పీట వేయటం జరుగుతుందన్నారు. 38వ డివిజన్ పాల్‌నగర్‌లో ఎన్నో ఏళ్లుగా రహదారులు కాలువలు లేకపోవడంతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి రూ.36.25 లక్షలతో కాలువలు రహదారులు ఏర్పాటుకు చొరవ చూపారన్నారు. స్థానిక కార్పొరేటర్ సంధ్యారాణి మాట్లాడుతూ నూతనంగా రాజకీయాలలోకి వచ్చిన తమకు ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, వింత ప్రభాకర్‌రెడ్డి, దాసరి సత్యవతి, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణప్పడు, పిన్నింటి సూర్యనారాయణ, మజ్జి అప్పారావు, సురేష్, కార్పొరేషన్ ఈఈ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గధామాల నిర్మాణం నగరానికి తలమానికం

రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని, నగరంలో వారు నిర్మిస్తున్న స్వర్గధామాలు తలమానికంగా నిలుస్తాయని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. స్థానిక ఎస్.వి.ఎన్.లేక్ ప్యాలెస్‌లో రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ కైలాస భూమి సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరంలో పలుచోట్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన స్వర్గధామలకు సహకరించిన వారిని అభినందిస్తూ సత్కారాలను చేశారు. సమాజ హిత కార్యక్రమాలు చేస్తున్న రోటరీ సంస్థకు ప్రజలలో మంచి గుర్తింపు ఉందని కొనియాడారు. అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు భక్తదాస, రోటరీ ప్రతినిధులు ఎం. రామారావు, మనోజ్, గోపాల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటా



ఎమ్మెల్యే కోలగట్లను సత్కరిస్తున్న విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు

విజయనగరం టౌన్: ఉద్యోగ విరమణ చేసిన వారి కష్టసుఖాలలో తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణలో ఉన్న చా.సో స్మారక భవనంలో ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల తృతీయ మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ వర్తింపు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వద్ద సమస్యను వివరించాలని సూచించారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రేషన్ కార్డుల మంజూరులో తనవంతు సహాయ, సహకారాలందిస్తామన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జగన్ మోహన్‌రెడ్డి ఆర్టీసీని విలీనం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను ఉచితరీతిన సత్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష్యుడు వివికె.రాయ్, ప్రధాన కార్యదర్శి కెఆర్. ఆంజనేయులు, ఎ.రాములు, జోగారావు, పైడిరాజు, ఎస్ఎస్ఆర్..శర్మ తదితరులు పాల్గొన్నారు.

సర్వమానవాళికి దిక్సూచి భగవద్గీత



గంటస్తంభం మీదుగా వస్తున్న ఆధ్యాత్మిక ర్యాలీ

విజయనగరం టౌన్: సర్వమానవాళికి దిక్సూచి భగవద్గీత అని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురజాడ కళాభారతిలో ఐదురోజుల పాటూ నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకీ ఎత్తి ఊరేగింపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకృష్ణుడు దేవాది దేవుడన్నారు. లోకానికి ప్రేమతత్వాన్ని అందించారన్నారు. ఆరోగ్యవంతై మన సమాజం ఏర్పాటుకు కృష్ణుడు బోధనలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ర్యాలీ సింహాచలం మేడ, కోట, మూడులాంతర్లు, హుకుంపేట, కొత్తపేట మీదుగా తిరిగి వేదిక వద్దకు చేరుకుంది. దారి పొడుగునా భక్తులు భగవద్గీత శ్లోకాలు పఠిస్తూ, చిన్నారుల వేషధారణలు, కోలాట ప్రదర్శనలు భక్తిభావాన్ని పెంపొందించాయి. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు వానపల్లి శంకరరావు, రాజేష్, నాయుడు, ప్రసాద్, జగ్గన్న, భానుమతి, భారతి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో గడప గడపకు మన ప్రభుత్వం



15వ డివిజన్‌లోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోలగట్ల, నగర మేయర్ విజయలక్ష్మి

విజయనగరం: నగరంలోని 15వ డివిజన్‌లో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పండగ వాతావరణాన్ని తలపించింది. ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళుతున్న ఆయనకు మహిళలు హారతిలిచ్చి విజయ తిలకాలను దిద్దగా... గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరు గురించి అడిగే సమయంలో మహిళల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం పథకాలన్నీ నేరుగా తమ ఖాతాలకు జమ చేస్తున్నారని మహిళలు చెప్పడంతో ఆనందం వ్యక్తం అయింది. స్థానిక సమస్యలపై కూడా ఎమ్మెల్యే ఆరా తీశారు. గుంపవీధి, అద్దేపల్లి వారి వీధి వెళ్లే ప్రాంతంలో గట్టు సమస్య గుర్తించి తక్షణమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, కార్పొరేటర్ అల్లు చాణక్య, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వీవీ రాజేష్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారునాయుడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సత్యనారాయణ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చిట్టి, గుణ, గౌరీ, రామకృష్ణ, శివప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనమెక్కిన రైలింజన్



పట్టాలపై వెళ్లాల్సిన రైలింజన్ జాతీయ రహదారిపై ఓ భారీ వాహనంపై వెళ్లడం చూపరులను మంగళవారం ఆకట్టుకుంది. 90 చక్రాలున్న భారీ వాహనంపై రైలింజన్ బెంగళూరు నుంచి ఒడిశా వెళ్తుందని డ్రైవర్ రాహుల్ తెలిపారు.

– భోగాపురం

విద్యా సంస్థల బంద్

విజయనగరం పూల్‌బాగ్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ఓ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ జయప్రదం అయ్యిందని ఆయా సంఘాల నాయకులు తెలిపారు. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ర్యాలీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 80 మందికి పైగా విద్యార్థి సంఘాల నాయకులు అరెస్టు అయ్యారు. జిల్లా కేంద్రం కస్పా స్కూల్ వద్ద విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణ్, పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి గౌతమీప్రియ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి ఆభరణాలు వితరణ



వెండిప్లేట్లు, పూలసజ్జ

విజయనగరం టౌన్: స్థానిక రైల్వేస్టేషన్ వద్దనున్న వనంగుడిలో కొలువైన పైడితల్లి అమ్మవారికి భక్తులు వెండి ఆభరణాలను వితరణ చేశారు. వనంగుడిలో పైడితల్లి అమ్మవారికి 470 గ్రాముల 800మిల్లీ గ్రాముల రెండు వెండి ప్లేట్లు, 623 గ్రాముల 900 మిల్లీగ్రాముల వెండి పూలసజ్జను వైద్యులు బెలగం విద్యాసాగర్ మంగళవారం సమర్పించారు. వనంగుడిలో కొలువైన దుర్గాదేవికి కేజీ 695 గ్రాముల విలువైన వెండి కవచాన్ని దాత టివి.సుబ్బలక్ష్మి మంగళవారం అందజేశారని ఆలయ ఈఓ కిశోర్ కుమార్ తెలిపారు.



అమ్మవారికి వెండి కవచం

ఆటో దగ్ధం

భోగాపురం: మండలంలోని రాజాపులోవ గ్రామంలో మద్దెల జగదీష్‌కు చెందిన ఆటో ఆదివారం రాత్రి దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు తన ఆటోకు నిప్పు పెట్టి కాల్చారంటు జగదీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని ఎస్ఐ యు.మహేశ్ మంగళవారం తెలిపారు.

మండల ప్రత్యేకాధికారి సందర్శన

బొబ్బిలి రూరల్: మండలంలోని చింతాడ, పక్కి, కలువరాయి, రాముడువలస గ్రామ పాఠశాలలను మండల ప్రత్యేకాధికారి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఏడీ శ్యామ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా పాఠశాలల్లో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని, నాణ్యమైన భోజనం పిల్లలకు అందించాలని సూచించారు. ఆ తర్వాత జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు



నందిగాం పంచాయతీలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ

భోగాపురం: విధుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించాలని డీపీఓ ఎస్. ఇందిరారమణ సచివాలయ ఉద్యోగులకు సూచించారు. మండల కేంద్రంలోని సచివాలయంతో పాటు నందిగాం పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. సచివాలయ వ్యవస్థకు మంచి పేరు వచ్చిందని, దానిని మరింత ఇనుమడింపజేసి పంచాయతీల్లో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సమయపాలన కచ్చితంగా పాటిస్తూ, పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ సురేష్, సెక్రటరీ రామకృష్ణనాయుడు, శ్రీనివాస్, సర్పంచ్ మురళీమోహనరావు, కొమ్మూరు సుబోషణరావు, సిబ్బంది పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న సీఐ విజయనాథ్

భోగాపురం: నేరాలు, జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని సీఐ కేకేవీ విజయనాథ్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం పోలీస్‌స్టేషన్లకు సంబంధించి రికార్డులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని జాతీయ రహదారిపై ప్రధాన కూడళ్ల వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నాలుగు పోలీస్‌స్టేషన్లలో న్యాయస్థానంలో కేసులు మినహాయించి ఎటువంటి కేసులు పెండింగ్‌లో లేవని, సిబ్బంది పనితీరు చాలా చక్కగా ఉందని అన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు యు.మహేశ్, నరేష్, పద్మావతి, నారాయణరావు పాల్గొన్నారు.

శిథిలావస్థలో తాగునీటి ట్యాంకు



గాంధీనగర్ కాలనీ తాగునీటి ట్యాంకు

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధి గాంధీనగర్ కాలనీకి చెందిన తాగునీటి ట్యాంకుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కాలనీతో పాటు బీసీ కాలనీ, పద్మశాలివీధి, సెగిడివీధి, రామతీర్థం జంక్షన్ తదితర ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసే ఈ ట్యాంకు కొంతకాలం క్రితం శిథిలమైంది. ట్యాంకు అడుగు భాగం, గోడలకు రంధ్రాలు పడ్డాయి. దీంతో నీరు లీకవుతోంది. పైకి ఎక్కేందుకు నిర్మించిన మెట్ల రైలింగ్ కూడా పాడైంది. వెంటనే మరమ్మతులు చేపట్టకపోతే భవిష్యత్తులో కూలిపోయే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో నగర పంచాయతీ అధికారులు స్పందించి, మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా ట్యాంకు పరిశీలనకు పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులను పంపిస్తామన్నారు. మరమ్మతులకు అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు.

సీజనల్ జ్వరాలపై తస్మాత్..



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నెల్లిమర్ల: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణవాసులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా ఆఫీసర్ డాక్టర్ ఎం.తులసి, నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడానికి మంగళవారం వారు పలు వార్డుల్లో పర్యటించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం ట్యాంకులను ఖాళీ చేసి, డ్రైడే పాటించాలన్నారు. ప్రతిరోజూ మురుగునీటి కాలువల్లో దోమలు పెరగకుండా మందును పిచికారీ చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆశా వర్కర్లకు, శానిటరీ కార్యదర్శులకు, ఏఎన్ఎంలకు పలు సూచనలు చేశారు. వారి వెంట అర్బన్ పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి.వెంకటేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులున్నారు.

శతమానం భవతి



పూజలు నిర్వహిస్తున్న దంపతులు

విజయనగరం: వివాహ వ్యవస్థ ప్రాముఖ్యతను, సనాతన ధర్మాలను నేటి తరానికి తెలియ చెప్పేందుకు వాసవి వనిత క్లబ్ చేస్తున్న కృషి ఎంతైనా అభినందనీయమని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉల్లి వీధిలోని వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో మంగళవారం జరిగిన శతమానం భవతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో దాంపత్య జీవితం ఎంతో ముఖ్యమైందని అన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ ఆలవెల్లి శేఖర్, రీజనల్ చైర్మన్ మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, అద్ద నరసింగరావు, మురుగన్, ఏడుకొండలు, రాంజీ, పెంటపాటి కామరాజు, గూడూరు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం: టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తున్న కార్పొరేషన్ కమిషనర్, తదితరులు

భావితరాలకు స్ఫూర్తి టంగుటూరి

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు భావితరాలకు స్ఫూర్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. టంగుటూరి జయంతి పలుచోట్ల మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు టంగుటూరి సేవలను కొనియాడారు. నేటి యువతకు ఆయన ఆదర్శప్రాయుడన్నారు.



నెల్లిమర్ల: ప్రభుత్వ డైట్ కళాశాలలో టంగుటూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు



విజయనగరం పూల్‌బాగ్: ఎల్‌బీజీ నగర్‌లో జరిగిన సీపీఎం ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 154

బుధవారం 24-8-2022

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




స్వాగతం.. సుస్వాగతం...
బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం, మన యువనేత,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారి
సువర్ణ హస్తములతో దివంగత నేతలు
స్వర్గీయ డా॥ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి గారి
మరియు శ్రీ బూచేపల్లి సుబ్బారెడ్డి గారి
విగ్రహాల ఆవిష్కరణకు నేడు ప్రకాశం జిల్లా చీమకుర్తికి
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి
మా స్వాగతం.. సుస్వాగతం...
ప్రకాశం జిల్లా చిన్న తరహా
గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్
యర్రంనేని కోటేశ్వరరావు
రాష్ట్ర అధ్యక్షులు
క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి
ప్రకాశం జిల్లా అధ్యక్షులు
బారెడ్డి ప్రసాద్‌రెడ్డి
ప్రెసిడెంట్
బూదవాడ, చీమకుర్తి గ్రానైట్
ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్
వి. చలపతిరావు
సెక్రటరీ
బూదవాడ, చీమకుర్తి గ్రానైట్
ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 154

బుధవారం 24-8-2022

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరాలు ఎవరినీ క్షమించవు'



సైనా నెహ్వాల్ శుభారంభం

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ప్రీక్వార్టర్ ఫైనల్ చేరిన సైనా - 10లో

అదానీ గ్రూప్ చేతికి ఎన్‌డీటీవీ!

మెజారిటీ వాటా సొంతం చేసుకునే దిశగా 'అదానీ' అడుగులు - 11లో



బీజేపీ భయపడుతోంది

గుజరాత్‌లో ఆప్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి బీజేపీ విపరీతంగా భయపడుతోందని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అన్నారు.

వివరాలు 6లో



అల్లోపతిపై విమర్శలేల?

అల్లోపతి తదితర వైద్య పద్ధతులను విమర్శించడం సరికాదని యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు సుప్రీంకోర్టు హితవు పలికింది.

వివరాలు 6లో



బీజేపీ నేత సోనాలీ హఠాన్మరణం

హరియాణా నటి, బీజేపీ నేత సోనాలీ ఫోగట్ గోవాలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు 6లో



అవినీతి కేసులో నజీబ్ దోషే

అవినీతి కేసులో మలేసియా మాజీ ప్రధాని నజీబ్‌ను దోషిగా తేలుస్తూ ఆ దేశ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

వివరాలు 6లో

నేరుగా నేనే చూస్తా..

సచివాలయాల పరిధిలో పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలి: సీఎం జగన్

- 15 వేల సచివాలయాల్లో ప్రాధాన్యత పనుల కోసం రూ.3 వేల కోట్లు
- ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించాం
- ఆర్బీకేలు, సచివాలయాలు, హెల్త్ క్లినిక్స్ భవనాలు అక్టోబరు నెలాఖరుకు పూర్తిచేయాలి
- 3,966 గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీల నిర్మాణం డిసెంబరు నాటికి పూర్తి చేయాలి
- కలెక్టర్లు విధిగా నెలకు ఆరు సచివాలయాలను సందర్శించాలి
- సచివాలయాల్లో నిత్యం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 వరకు స్పందన జరగాలి
- ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, సబ్ డివిజన్, మండల స్థాయిల్లో కచ్చితంగా స్పందన
- ప్రతి బుధవారం స్పందన వినతులపై కలెక్టర్లు సమీక్షించాలి
- ప్రతి గురువారం కలెక్టర్లతో స్పందనపై సీఎస్ సమీక్ష.. ఎస్‌డీజీ లక్ష్యాలపై కూడా
- స్పందనలో కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్



> వృద్ధిరేటులో ఏపీ టాప్‌లో నిలవడం సంతోషకరం.. దేశం కంటే అధికంగా నమోదైంది. పారదర్శక విధానాలే మూల కారణం.. ఈ వృద్ధి నిలకడగా కొనసాగాలి.
> - సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రాధాన్యత పనులకు రూ.3,000 కోట్లు కేటాయించామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రాధాన్యత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడమే కాకుండా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. స్పందన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్లు, ఎస్పీలు, జేసీలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు సూచించిన ప్రాధాన్యత పనులు, ఆర్బీకేలు, సచివాలయాలు, హెల్త్ క్లినిక్స్, ఉపాధి హామీ పనులు, స్పందన వినతుల పరిష్కారం తదితర అంశాలపై కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే..

కలెక్టర్లూ పాల్గొనాలి..

గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యేలు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు నేరుగా ప్రజల వద్దకు వెళ్తున్నారు. ఒక్కో సచివాలయం

మిగతా 2వ పేజీలో ▶

నిర్వహణపై పర్యవేక్షణ

ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులపై ముఖ్యమంత్రి జగన్ ఆదేశం

- ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక ఫోన్ నంబర్లతో బోర్డులు
- అక్టోబరు 1 నాటికి రెండు వేల గ్రామాల్లో జగనన్న భూహక్కు పత్రాలు
- ఆ తర్వాత ప్రతి నెలా వెయ్యి గ్రామాల్లో..
- డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు
- సమాచారమిచ్చేందుకు ప్రతి కాలేజీలో ఎస్‌ఈబీ నంబర్ హోర్డింగులు

2లో

502 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

డీఎస్సీ లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీ

జెడ్పీ, ఎంపీపీ స్కూళ్లలో 199 పోస్టులు	మోడల్ స్కూళ్లలో 207, మున్సిపల్ స్కూళ్లలో 15 పోస్టులు	స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు 81

- డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ
- నేటి నుంచి సెప్టెంబర్ 17 వరకు ఫీజు చెల్లింపు
- రేపటి నుంచి సెప్టెంబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అక్టోబర్ 23 నుంచి పరీక్షలు
- నవంబర్ 4న తుది ఫలితాలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వివిధ యాజమాన్య పాఠశాలల్లో 502 టీచర్ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ సోమవారం రాత్రి నోటిఫికేషన్లు జారీ చేసింది. టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (లిమిటెడ్ రిక్రూట్‌మెంట్) ద్వారా వీటిని భర్తీ చేయనుంది. గతంలో భర్తీ కాకుండా మిగిలిపోయిన పోస్టులను భర్తీ చేయడానికి ఇప్పుడు నోటిఫికేషన్ ఇచ్చింది. జిల్లా పరిషత్ (జెడ్పీ), మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) స్కూళ్లలో 199 పోస్టులు, మోడల్ స్కూళ్లలో 207, మున్సిపల్ స్కూళ్లలో 15, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు 81 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ వేర్వేరుగా నోటిఫికేషన్లను విడుదల చేశారు. ఈ పోస్టులకు https://cse.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది.

కంప్యూటరాధారితంగా పరీక్షలు

ఈ టీచర్ పోస్టుల భర్తీకి అక్టోబర్ 23 నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. సబ్జెక్టుల వారీగా ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం కంప్యూటరాధారితంగా జరుగుతాయి. ఇందులో మెరిట్, రిజర్వేషన్లు, ఇతర నిబంధనల ప్రకారం ఆయా పోస్టులను భర్తీ చేస్తారు. ప్రభుత్వ, జెడ్పీ, ఎంపీపీ స్కూళ్లలో సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్), స్కూల్ అసిస్టెంట్ (నాన్ లాంగ్వేజెస్), టీజీటీ (లాంగ్వేజెస్)..

మిగతా 2వ పేజీలో ▶

ఏది నిజం?

ఇంకెన్నాళ్లీ గలీజు రాతలు?

అడుగడుగునా విషప్రచారంతో జగన్‌పై వ్యతిరేకతే ధ్యేయంగా రామోజీ శివాలు

- రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ వేసినందుకే అమికస్ క్యూరీ నివేదిక ఇచ్చారా?
- అసలు దానికీ దీనికీ ఏమైనా సంబంధం ఉందా రామోజీరావు గారూ?
- రాష్ట్రం ఏపీఎండీసీకి గనులు రిజర్వు చేయమని కోరటం మీకు కనపడటం లేదా?
- అలా చేస్తే కడప ఉక్కు ఫ్యాక్టరీకి లాభమని మీకు అనిపించడం లేదా?
- చంద్రబాబు రాజకీయ లబ్ధి తప్ప ఈ రాష్ట్రం ఏమైపోయినా మీకు పట్టదా?
- కాలపరిమితి ముగిసిన 3 లీజులను ఏపీఎండీసీ చేతికొస్తే మీకేంటి బాధ?
- ఆ గనుల్లో 2009 నుంచీ మైనింగ్ జరగటం లేదని మీకు తెలియదా?
- అయినా సరే ప్రభుత్వం ఎవరికో అప్పగించేస్తోందంటూ ఎందుకు అబద్ధాలు?
- మిగిలిన 3 లీజులపై సుప్రీం తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిందే కదా?
- అలా చేయటానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా ఎందుకీ అడ్డగోలు రాతలు?

వివరాలు 4లో ▶

'సీఏఎస్' తుది మెరిట్ జాబితా విడుదల

- 823 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను భర్తీ చేస్తున్న వైద్య శాఖ

వివరాలు 3లో ▶

ఇదండీ సంగతి



అయితే ఆకస్మిక దాడులేం కావన్నమాట.. ముందస్తు హెచ్చరికలు కూడా చేశారు!

వేడెక్కుతున్న తెలంగాణ!

- మునుగోడు పరిణామాలతో మొదలైన సెగ.. ప్రధాన రాజకీయ పక్షాల మధ్య మాటల తూటాలు
- లిక్కర్ స్కాంలో కేసీఆర్ కుమార్తె కవిత టార్గెట్‌గా ఆరోపణలు
- బీజేపీ నేతలపై నాన్ బెయిలబుల్ కేసులు
- ఫీనిక్స్ సంస్థపై ఐటీ దాడుల్లోనూ కేసీఆర్ కుటుంబమే లక్ష్యమంటున్న రాజకీయ వర్గాలు
- బండి సంజయ్ అరెస్టుతో మరింత ముదిరిన వివాదం
- ఈ రెండు పార్టీలవి రాజకీయ డ్రామాలేనంటున్న కాంగ్రెస్
- రాజాసింగ్ వివాదాస్పద వీడియోతో కలకలం

9లో



సంజయ్‌ను అరెస్టు చేస్తున్న దృశ్యం



కవితను కలిసిన తలసాని, దానం తదితరులు

ఆర్బీకేలు అద్భుత ఆవిష్కరణలే

ప్రపంచ బ్యాంక్ సీనియర్ కన్సల్టెంట్ హిమ్మత్ పటేల్

- వ్యవసాయాధారిత దేశాలన్నీ ఈ వ్యవస్థను అనుసరించాలి
- గ్రామస్థాయిలో రైతులకు అన్ని సేవలందిస్తున్నారు
- సీఎం దూరదృష్టి అభినందనీయం
- గన్నవరం ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్, ఆర్బీకే ఛానల్ సందర్శన
- వణుకూరు ఆర్బీకేలో రైతులతో, ఘంటసాల కేవీకేలో విద్యార్థులతో భేటీ
- త్వరలో రాష్ట్రానికి ఇథియోపియా ప్రతినిధి బృందం రాక

12లో



వణుకూరులోని ఆర్బీకే ఫొటో తీస్తున్న వరల్డ్ బ్యాంక్ సీనియర్ కన్సల్టెంట్ హిమ్మత్ పటేల్

రైల్వేస్టేషన్లలో 'స్థానిక' స్టాల్స్

ప్రతి రైల్వే స్టేషన్‌లో స్థానిక ఉత్పత్తుల విక్రయం

- 'వన్ స్టేషన్.. వన్ ప్రొడక్ట్' కింద రైల్వే శాఖ కార్యాచరణ
- స్థానిక ఉత్పత్తుల మార్కెటింగ్‌కు వేదికగా రైల్వే స్టేషన్లు
- ఏపీలో 91 స్టేషన్లు ఎంపిక.. తొలి దశలో 20 స్టేషన్లలో స్టాల్స్
- రైళ్లలో విక్రయాలకు స్థానిక చిరు వ్యాపారులకూ అవకాశం

5లో



రైల్వే స్టేషన్ స్టాల్‌లో కొండపల్లి బొమ్మలు

రాష్ట్రంలో గ్రానైట్ 'మెరుపులు'

- పరిశ్రమను ఆదుకునేందుకు శ్లాబ్ విధానం అమలు
- పాదయాత్రలో ఇచ్చిన మరో హామీ అమలుకు సీఎం శ్రీకారం.. శ్లాబ్ విధానం అమలుకు జీవో
- ఆసక్తి ఉన్న వారు ఈ విధానంలోకి వచ్చే వెసులుబాటు
- మూతపడిన పరిశ్రమలకు మళ్లీ మంచిరోజులు
- పెరగనున్న ఉపాధి అవకాశాలు
- చిన్న సైజు గ్రానైట్‌నూ దేశీయ మార్కెట్లో వినియోగించే అవకాశం
- సీనరేజీకీ శ్లాబు విధానం అమలు

9లో



క్లుప్తంగా

'టంగుటూరి' దేశానికే గర్వకారణం

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ప్రకాశం పంతులు జయంతి


ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మల్లాది విష్ణు, లేళ్ల అప్పిరెడ్డి

సాక్షి, అమరావతి: దేశం యావత్తూ గర్వించ దగ్గ నాయకుడు, స్వాతంత్య్ర సమరయోధుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని వైఎస్సార్‌సీపీ నేతలు కొనియాడారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు టంగుటూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన ఆలోచనలు, ఆశయాలను నెరవేర్చే దిశగా వైఎస్ జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు అడుగులు వేస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమన్వయకర్త పుత్తా ప్రతాప్‌రెడ్డి, 'నవరత్నాల' ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి పాల్గొన్నారు.

'గిడుగు' పురస్కారాలకు ఆరుగురు ఎంపిక


ఖదీర్‌బాబు

సాక్షి, అమరావతి: రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ తొలిసారిగా గిడుగు రామ్మూర్తి పంతులు భాషా పురస్కారాలను ప్రకటించింది. 2022 సంవత్సరానికి గాను ఆరుగురు ప్రముఖులను పురస్కారాలకు ఎంపిక చేసింది. తిరుపతిలోని జాతీయ సంస్కృత వర్సిటీ న్యాయ విభాగాధిపతి డాక్టర్ కుప్పా విశ్వనాథశాస్త్రి, ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ప్రసన్న, విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మీగడ రామలింగస్వామి, ప్రొద్దుటూరు శ్రీమలయాళస్వామి ప్రాచ్య కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ నరాల రామారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ ఖదీర్‌బాబు, ఆల్ ఇండియా రేడియో న్యూస్‌రీడర్, అనువాదకులు డాక్టర్ నాగమల్లేశ్వరరావు సమ్మెటను ఈ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఖదీర్‌బాబు సాక్షి దినపత్రికలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 25న తిరుపతిలోని ఎస్వీ వర్సిటీలో పురస్కారాలను అందించనున్నట్టు అకాడమీ అధ్యక్షురాలు లక్ష్మీపార్వతి తెలిపారు.

502 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



▶ మొదటి పేజీ తరువాయి
టీజీటీ (నాన్ లాంగ్వేజెస్), టీజీటీ (ఇంగ్లిష్ లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ), పీజీటీ (లాంగ్వేజెస్), పీజీటీ (నాన్ లాంగ్వేజెస్), పీజీటీ (ఇంగ్లిష్ లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్), మ్యూజిక్, ఆర్ట్స్ విభాగాల వారీగా ఈ పరీక్షలుంటాయి.

డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ

టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)లో వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, ఇతర నిబంధనలను అనుసరించి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. జనరల్ మహిళ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు ఈ పోస్టులకు దరఖాస్తు చేయడానికి అర్హులు.

షెడ్యూల్ ఇలా..

నోటిఫికేషన్ విడుదల	ఆగస్టు 22
పేమెంట్‌గేట్‌వే ద్వారా ఫీజు చెల్లింపు	ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 17 వరకు
ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ	ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 18 వరకు
హెల్ప్ డెస్కుల అందుబాటు	ఆగస్టు 22 నుంచి
మాక్ టెస్టు అందుబాటు	అక్టోబర్ 17 నుంచి
హాల్ టికెట్ల డౌన్‌లోడ్	అక్టోబర్ 6 నుంచి
పరీక్ష తేదీలు	అక్టోబర్ 23 నుంచి
ప్రాథమిక కీ విడుదల	అక్టోబర్ 28
అభ్యంతరాల స్వీకరణ	అక్టోబర్ 28 నుంచి 31 వరకు
తుది కీ విడుదల	నవంబర్ 2
తుది ఫలితాలు విడుదల	నవంబర్ 4

వివిధ పోస్టుల వివరాలు ఇలా..

జిల్లా	ప్రభుత్వ/ జెడ్పీ/ ఎంపీపీ	మున్సిపల్	స్పెషల్ టీచర్లు (ఎస్ఏ)
శ్రీకాకుళం	61	2	4
విజయనగరం	6	0	7
విశాఖపట్నం	13	0	6
తూ.గోదావరి	8	0	6
ప. గోదావరి	16	2	6
కృష్ణా	2	2	7
గుంటూరు	3	1	6
ప్రకాశం	4	0	6
నెల్లూరు	0	0	9
చిత్తూరు	27	0	5
వైఎస్సార్	11	4	7
అనంతపురం	13	3	10
కర్నూలు	35	1	2
మొత్తం	199	15	81

మోడల్ స్కూళ్లలోని పోస్టులు ఇలా..

జోన్	పీజీటీ	టీజీటీ	మొత్తం
1	55	7	62
2	4	0	4
3	41	7	48
4	76	17	93
మొత్తం	176	31	207

తెలుగువారి కీర్తి పతాక టంగుటూరి

ఆంధ్ర కేసరికి ముఖ్యమంత్రి జగన్ ఘన నివాళి


ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: స్వాతంత్య్ర సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఘన నివాళులర్పించారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి సీఎం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'స్వాతంత్య్ర సంగ్రామపథంలో తెలుగువారి కీర్తి పతాక ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఆయన వేసిన పునాదులు విశేషమైనవి. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఘన నివాళి' అంటూ ముఖ్యమంత్రి జగన్ ట్వీట్ చేశారు.

నేడు ప్రకాశం జిల్లాలో సీఎం జగన్ పర్యటన

సాక్షి,అమరావతి: సీఎం వైఎస్ జగన్ ఈ నెల 24న (బుధవారం) ప్రకాశం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9.45 గంటలకు తాడేపల్లి నుంచి సీఎం బయలుదేరి 10.35 గంటలకు చీమకుర్తి చేరుకుంటారు. 10.55కు చీమకుర్తి మెయిన్‌రోడ్డులోని బూచేపల్లి సుబ్బారెడ్డి కల్యాణ మండపం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను ఆవిష్కరిస్తారు. అనంతరం బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.40 గంటలకు అక్కడి నుంచి తిరుగు పయనం అవుతారు.1.30 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

న్యాయ కోవిదుడు సత్తి వెంకట్‌రెడ్డి కన్నుమూత

సాక్షి, హైదరాబాద్: మాజీ అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది సత్తి వెంకట్‌రెడ్డి (97) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వెంకట్‌రెడ్డి అంత్యక్రియలు బుధవారం సాయంత్రం జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో నిర్వహించనున్నారు. సత్తి వెంకట్‌రెడ్డి స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా కవిటం. 1926 ఫిబ్రవరి 25న జన్మించారు. 1951లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉత్తమ న్యాయవాదుల్లో ఒకరిగా పేరుగాంచారు. 1992–94 మధ్య కాలంలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, సత్తి వెంకట్‌రెడ్డి అడ్వొకేట్ జనరల్‌గా సేవలు అందించారు. ఆయన ముగ్గురు కుమారులు న్యాయవాదులే. వెంకట్‌రెడ్డి అల్లుడు సీవీ మోహన్‌రెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అడ్వొకేట్ జనరల్‌గా వ్యవహరించారు.

అట్టడుగు వర్గాల హక్కులకు రక్షణ కవచం

- ఎస్సీ కమిషన్ ఏర్పాటై నేటితో ఏడాది పూర్తి
- ఎస్టీ కమిషన్ ఏర్పాటై ఏడాదిన్నర కాలం
- విభజనతో మంచి ఫలితాలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నం

సాక్షి, అమరావతి: అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణ కవచంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీల హక్కుల ఉల్లంఘన, వేధింపులు, దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగినప్పుడు ఈ రెండు కమిషన్లు స్పందిస్తున్న తీరుపై హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి భిన్నమైన సమస్యలు, జీవన పరిస్థితులు ఉంటాయి. గతం నుంచీ వారిని ఒకే కమిషన్ పరిధిలో కొనసాగించడంతో సత్వర న్యాయం అందించడం కష్టంగా ఉండేది. క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితుల వల్ల వారికి వేర్వేరు కమిషన్‌లతోనే విశాల ప్రయోజనం ఉంటుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావించి సముచిత నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేసింది. మాజీ ఎమ్మెల్యే కుంభ రవిబాబు చైర్మన్‌గా ఏర్పాటైన ఎస్టీ కమిషన్‌కు దాదాపు ఏడాదిన్నర కాలం పూర్తి కావస్తోంది. న్యాయవాది, దళిత ఉద్యమ నాయకుడైన మారుమూడి విక్టర్ ప్రసాద్ చైర్మన్‌గా ఎస్సీ కమిషన్ ఏర్పాటై బుధవారం నాటికి ఏడాది పూర్తయ్యింది. ఈ రెండు కమిషన్‌లలోను చైర్మన్లతోపాటు ప్రాంతాల వారీగా సభ్యులను నియమించడంతో ఎప్పటికప్పుడు ఎస్సీ, ఎస్టీల సమస్యలపై స్పందిస్తూ తక్షణం వారి పక్షాన న్యాయం కోసం చర్యలు చేపడుతున్నాయి. పౌరహక్కుల చట్టం–1955, అత్యాచారాల నివారణ చట్టం–1989 వంటి అనేక చట్టాల అమలులో ఈ రెండు కమిషన్లు గణనీయమైన కృషి చేస్తున్నాయి. ఎక్కడ, ఏ ప్రధాన ఘటన జరిగినా అక్కడకు వెళ్లి బాధితులకు సత్వర న్యాయం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో ఆ రెండు కమిషన్లు మంచి ఫలితాలు సాధిస్తున్నాయి.

ఏడాదిలో ఎంతో సాధించాం



ఎస్సీ కమిషన్‌ను గతేడాది ఆగస్టు 24న ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలో ఎస్సీల హక్కుల పరిరక్షణ విషయంలో ఎంతో సాధించాం. 26 జిల్లాల్లో ఇప్పటికే మూడు పర్యాయాలు కమిషన్ పర్యటించింది. హక్కుల ఉల్లంఘన, సమస్యలపై వేలాది దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. దాడులు, హత్యలు, అత్యాచారాల ఘటనల్లో బాధితులకు న్యాయం చేయడం, పరిహారం ఇప్పించడంతో కమిషన్ సమర్థవంతంగా పనిచేస్తోంది. ఎస్సీలకు ఉన్న హక్కులను వారికి తెలియజేసి చైతన్యవంతుల్ని చేస్తున్నాం. – మారుమూడి విక్టర్ ప్రసాద్, చైర్మన్, ఎస్సీ కమిషన్

ఎస్టీల కోసం ఏడాదిన్నరగా కృషి



ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్‌ను గతేడాది మార్చిలో ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు చేపట్టాక దాదాపు ఏడాదిన్నర కాలంలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు పనిచేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా కమిషన్ పర్యటిస్తోంది. ఇప్పటివరకు దాదాపు 4,150 ఫిర్యాదులు మా దృష్టికి వచ్చాయి. వాటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులకు పంపించాం. అవి ఏమేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ప్రధానంగా చెంచు, యానాది వంటి వారి సమస్యలను అధ్యయనం చేసి వారి హక్కులను కాపాడేలా చర్యలు తీసుకుంటున్నాం. – కుంభ రవిబాబు, చైర్మన్, ఎస్టీ కమిషన్

నేరుగా నేనే చూస్తా..

▶ మొదటి పేజీ తరువాయి
పరిధిలో కనీసం రెండు రోజులు పర్యటించి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. ప్రజల నుంచి అందే వినతుల ఆధారంగా ప్రాధాన్యత పనులను గుర్తించి వాటిపై సంబంధిత ఎమ్మెల్యే విజ్ఞాపనలు పంపుతున్నారు. ఈ ప్రాధాన్యత పనులను పూర్తి చేసేందుకు ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించాం. వీటిని చేపట్టేలా, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంది. వేగంగా పనులు చేపట్టడమే కాకుండా వాటిని అంతే వేగంతో పూర్తి చేయాలి. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి. అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. దాదాపు 15 వేల సచివాలయాల పరిధిలో ప్రాధాన్యతా పనుల కోసం రూ.3 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నాం. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కలెక్టర్లు కూడా పాల్గొనాలి. దీనివల్ల అనుకున్న కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడానికి, సమన్వయ పరచడానికి ఆస్కారం కలుగుతుంది. కలెక్టర్లు విధిగా ప్రతి నెలా ఆరు సచివాలయాలను సందర్శించాలి. ఈ కార్యక్రమాలను నేనే నేరుగా పర్యవేక్షిస్తా.

ఉపాధి పనుల్లో మంచి ప్రగతి

ఉపాధి హామీ పనుల్లో మంచి ప్రగతి కనిపించింది. పనితీరు బాగుంది. ఉపాధి హామీలో మనం దేశంలో 2వ స్థానంలో ఉన్నాం. ఈ వేగం కొనసాగాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సగటున 117 శాతం పనిదినాల కల్పన జరుగుతోంది. రాష్ట్ర సగటు కన్నా తక్కువగా ఉన్న అన్నమయ్య, విజయనగరం, అనంతపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఉపాధి పనులపై దృష్టి పెట్టాలి. పనుల్లో నాణ్యత పెరగాలి.

రహదారులకు భూసేకరణపై దృష్టి

రాష్ట్రంలో రహదారులకు సంబంధించి 99 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. 3,079 కిలోమీటర్ల మేర రూ.29,249 కోట్ల అంచనా వ్యయంతో పనులు సాగుతున్నాయి. అంతర్ రాష్ట్ర సరిహద్దుల అనుసంధానం కోసం మరో 7 ప్రాజెక్టులు కూడా చేపడుతున్నాం. డీపీఆర్ స్థాయిలో మరో 45 ప్రాజెక్టులు ఉన్నాయి. మొత్తంగా 151 ప్రాజెక్టుల కోసం దాదాపు రూ.92 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. ఈ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయి.


ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

స్పందన.. ఎవరెవరు ఎప్పుడంటే..?

స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యత చాలా ముఖ్యం. ఎలా పరిష్కరిస్తున్నారన్న దానిపై కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ స్పందన కార్యక్రమం కచ్చితంగా జరగాలి. సంబంధిత సిబ్బంది ఆ సమయంలో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, సబ్ డివిజన్, మండల స్థాయిల్లో కచ్చితంగా స్పందన నిర్వహించాలి. సంబంధిత అధికారులంతా పాల్గొనాలి. కలెక్టర్లు దీన్ని కచ్చితంగా అమలు చేసేలా చూడాలి. ప్రతి బుధవారం స్పందన వినతులపై కలెక్టర్లు సమీక్ష చేయాలి. ప్రతి గురువారం చీఫ్ సెక్రటరీ కలెక్టర్లతో స్పందనపై సమీక్షించాలి. అదే సమయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన (ఎస్‌డీజీ) పైనా సమీక్ష చేపట్టాలి. లక్ష్యాలను చేరుకునేలా నిరంతరం పర్యవేక్షించాలి. స్పందన కార్యక్రమాన్ని నేనే నేరుగా పర్యవేక్షిస్తా.

ఈ వృద్ధి నిలకడగా కొనసాగాలి

2021–22లో ఏపీ స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు 11.43 శాతంగా నమోదు కావడం సంతోషకరం. ఇది దేశ వృద్ధిరేటు కంటే అధికంగా ఉంది. కీలక రంగాలపై నిరంతర సమీక్ష, పర్యవేక్షణ ఉండాలి. పారదర్శక విధానాలే ఈ వృద్ధికి మూలకారణమని భావిస్తున్నా. కలెక్టర్లందరికీ అభినందనలు. మీ అందరి కృషి ఫలితమే దీనికి కారణం. కీలక రంగాలపై దృష్టి పెట్టడం వల్లే ఇది సాధ్యమైంది. ఈ వృద్ధి నిలకడగా కొనసాగాలి. ఎంఎస్ఎంఈ రంగానికి వెన్నుదన్నుగా నిలవాలి. ఆ రంగం నుంచి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని సక్రమంగా పరిష్కరించాలి. ప్రతి పథకం ఎస్‌డీజీతో ముడిపడి ఉంటుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి. వాటిని సక్రమంగా పర్యవేక్షిస్తే ఎస్‌డీజీ యథావిధిగా పెరుగుతుంది.

ఈ స్పందన సమీక్షలో ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లం, సీఎస్ సమీర్ శర్మ, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, గృహ నిర్మాణం, సచివాలయాలశాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, పాఠశాల విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ప్లానింగ్ సెక్రటరీ విజయ్‌కుమార్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల రూపురేఖలను మార్చేస్తాయి

సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, హెల్త్ క్లినిక్స్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. ఇవి గ్రామాల స్వరూపాన్ని సమూలంగా మార్చేస్తాయి. ఈ పనులకు అత్యంత ప్రాధాన్యమిచ్చి వేగంగా, సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. గ్రామ సచివాలయాల భవనాలు త్వరగా పూర్తి చేయడంపై కలెక్టర్లు శ్రద్ధ పెట్టాలి. ఆర్బీకేల భవన నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలి. వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ పూర్తి చేయడంపైనా కలెక్టర్లు దృష్టి సారించాలి. వీటి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఆర్బీకేలు, గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్ భవన నిర్మాణ పనులను అక్టోబరు 31 నాటి కల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోవాలి. డిసెంబరు నాటికి 4,500 గ్రామాలకు ఫైబర్ ఆప్టిక్ కేబుల్ చేరుతుంది. మంజూరు చేసిన 3,966 గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీల నిర్మాణాన్ని డిసెంబర్ నెలాఖరునాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. వీటితోపాటు గ్రామాల్లో ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు ఉంటాయి. ఇవన్నీ గ్రామాల రూపురేఖలను సమూలంగా మారుస్తాయి. ప్రతి సచివాలయాన్నీ ఒక యూనిట్‌గా తీసుకుని పనులు పూర్తి చేయాలి. కలెక్టర్ల నుంచి మండల స్థాయి అధికారుల వరకూ కూడా వీటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. మొత్తం ఈ కార్యక్రమాలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలి.

నిర్వహణపై పర్యవేక్షణ

ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులపై సీఎం జగన్ ఆదేశం

- ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక ఫోన్ నంబర్లతో బోర్డులు
- అక్టోబరు 1 నాటికి రెండు వేల గ్రామాల్లో జగనన్న భూహక్కు పత్రాలు
- ఆ తర్వాత ప్రతి నెలా వెయ్యి గ్రామాల్లో సర్వే పూర్తి చేసి పత్రాలు జారీ
- వేగంగా పేదల ఇళ్ల పనులు.. ఈ ఏడాది ఇప్పటికే రూ.3,111.92 కోట్లు ఖర్చు
- డ్రగ్స్, నార్కోటిక్స్, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు


కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న సీఎం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సమర్థంగా పర్యవేక్షించాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, ఆస్పత్రుల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఫోన్ నంబర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్టోబరు 1 నాటికి రెండు వేల గ్రామాల్లో జగనన్న భూహక్కు పత్రాలు ఇవ్వాలని, అనంతరం ప్రతి నెలా వెయ్యి గ్రామాల చొప్పున భూహక్కు పత్రాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పేదల ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం కావాలని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రూ.3,111.92 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో మహిళల మొబైల్‌లో దిశ యాప్ ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్పందనలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఆ వివరాలివీ...

నాడు – నేడు పనులపై స్పెషల్ ఫోకస్

ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల్లో నాడు – నేడు పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. మొదటి విడతలో 15, 715 స్కూళ్లను బాగు చేశాం. రెండో విడత కింద 22,279 స్కూళ్లలో నాడు – నేడు కింద పనులు చేపట్టాం. పనులు నాణ్యంగా ఉండేలా కలెక్టర్లు నిశిత పరిశీలన చేయాలి. అక్కడక్కడా మిగిలిపోయిన చోట్ల కూడా నెలాఖరు నాటికి అన్ని స్కూళ్లలో పనులు ప్రారంభం కావాలి. నాడు – నేడుకు సకాలంలో నిధులు అందచేస్తూ ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపుతోంది. ప్రతి వారం జరుగుతున్న పనుల వివరాలు తెప్పించుకుని ఎక్కడైనా సమస్యలుంటే పరిష్కరించాలి. స్కూళ్ల నిర్వహణ, మరమ్మతులు (ఎస్ఎంఎఫ్), టాయిలెట్ల శుభ్రత కోసం అందుబాటులో ఉంచిన నిధులు వినియోగించుకోవాలి.

ఫిర్యాదులకు ప్రత్యేక ఫోన్ నంబర్లు

స్కూళ్ల నిర్వహణపై ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక నంబర్‌ను పాఠశాలల్లో ప్రదర్శించాలి. ఈ నంబర్‌కు అందే ఫిర్యాదులను స్వీకరించి వెంటనే మరమ్మతులు చేపట్టాలి. ప్రతి ఆస్పత్రి, స్కూల్‌లో నిర్వహణకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు ఈ నంబర్ ఉండాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు.. ఇలా ప్రతి చోటా ఈ ప్రత్యేక నంబర్‌ను ప్రదర్శించాలి. పార్వతీపురం మన్యం జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని నిర్మిస్తున్నాం. దీనికి సంబంధించి సంబంధిత జిల్లా కలెక్టర్, ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే పనులు ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో 16 మెడికల్ కాలేజీల నిర్మాణ పనులను కలెక్టర్లు పరిశీలించాలి. వైఎస్సార్ అర్బన్ క్లినిక్స్ వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి.

ఆగస్టు, సెప్టెంబరులో ఇవీ కార్యక్రమాలు

ఈ నెల 25న నేతన్న నేస్తం అమలు

వచ్చేనెల 22న వైఎస్సార్ చేయూత కార్యక్రమం అమలు

ఎస్ఈబీ నంబర్‌తో బోర్డులు

డ్రగ్స్, నార్కోటిక్స్, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టాలి. అన్ని స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలపైనా దృష్టి పెట్టాలి. విద్యాసంస్థల్లో ప్రతి చోటా ఈ తరహా అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించేందుకు వీలుగా ఒక నంబర్‌ను డిస్‌ప్లే చేయాలి. ఈ నంబర్ అందరికీ కనిపించేలా ప్రతి కాలేజీ, యూనివర్సిటీ ముందు హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలి. అక్రమ మద్యం, జూదం, నార్కోటిక్స్‌కి సంబంధించిన ఫిర్యాదుల కోసం ఎస్ఈబీ నంబర్‌ను డిస్‌ప్లే చేయాలి. వీటిపై కఠినంగా వ్యవహరించాలి. జిల్లా కలెక్టర్, ఎస్పీ కనీసం వారానికి ఒకసారి సమావేశమై ఈ తరహా కార్యకలాపాలపై చర్చించాలి. ఇది చాలా ముఖ్యమైన అంశం. వచ్చే సమావేశం నాటికి ప్రతి కాలేజీ, యూనివర్సిటీలో ఈ నంబర్‌తో హోర్డింగ్‌లు ఏర్పాటు కావాలి.

నాలుగు కీలక దశలు..

అత్యంత కీలకమైన జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష కార్యక్రమం చరిత్రలో ఓ అధ్యాయాన్ని సృష్టిస్తుంది. సర్వేకు సంబంధించి ఓఆర్ఐ జనరేషన్, గ్రౌండ్ సర్వే, నోటిఫికేషన్ జారీ, జగనన్న భూహక్కు పత్రాల పంపిణీ అనే నాలుగు కీలక దశలున్నాయి. ప్రతి అంశం ఫలానా తేదీలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనిపై కలెక్టర్ల సమగ్ర పర్యవేక్షణ ఉండాలి. అంతిమంగా ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకు రావాలన్నదే లక్ష్యం.

వేగంగా గృహ నిర్మాణాలు..

పేదల ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం కావాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రూ.3,111.92 కోట్లు ఖర్చు చేశాం. గృహ నిర్మాణాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి. రెండో విడత కింద మంజూరైన ఇళ్ల నిర్మాణంపైనా దృష్టి సారించాలి. విశాఖలో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి. లేఅవుట్లలో లెవలింగ్ పనులతోపాటు కరెంట్, నీరు లాంటి కనీస వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి. ఆప్షన్ –3 ఇళ్ల నిర్మాణంపై కలెక్టర్లు శ్రద్ధ తీసుకుని పనులను వేగవంతం చేయాలి. పది వేలకుపైగా ఇళ్లు నిర్మిస్తున్న విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, కాకినాడ, మచిలీపట్నం, విజయనగరంతో పాటు పెద్ద సంఖ్యలో నిర్మించాల్సిన ఏలూరు లేఅవుట్లపై సంబంధిత కలెక్టర్లు దృష్టి పెట్టాలి. కాలనీలు పూర్తయ్యే సమయానికి కరెంట్, తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలను కల్పించాలి.

ఇంటి పట్టాలపై పరిశీలన

ఇప్పటివరకూ ఇచ్చిన ఇంటి పట్టాలపై ఒక్కసారి పరిశీలన చేయాలి. లబ్ధిదారులకు పట్టాలు అందాయా? లేవా? వారి పొజిషన్‌కు అప్పగించామా? లేదా? అన్నది అధికారులు పరిశీలించాలి. ఎక్కడైనా అలా జరగకపోతే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. స్థలంలో లబ్ధిదారుడు పట్టాతో ఉన్న ఫొటో తీసుకోవాలి. ఈ నెలాఖరు నాటికి ఈ ఆడిట్ పూర్తి చేయాలి. 90 రోజుల్లోగా ఇంటిపట్టాలు అందించే కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు పరిశీలన చేయాలి. అర్హులుగా గుర్తించిన వారికి ఇప్పటికే ఉన్న లేఅవుట్లలో ఖాళీగా ఉన్న చోట్ల వెంటనే కేటాయించాలి. అవసరమనుకుంటే వెంటనే భూ సేకరణ చేసి వారికి పట్టాలు ఇవ్వండి. స్వాపింగ్ విధానాన్ని వినియోగించుకోండి. కుదరని చోట భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇవ్వండి.

ప్రతి మహిళ మొబైల్‌లో దిశ యాప్

ప్రతి ఇంట్లో మహిళల మొబైల్‌లో దిశ యాప్ ఉండాలి. వలంటీర్, మహిళా పోలీసుల సహకారంతో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలి. 15 రోజులకు ఒకసారి దిశ యాప్ పనితీరును కూడా పర్యవేక్షించాలి. ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేయడం, ఫోన్‌ను షేక్ చేయడం ద్వారా దిశ యాప్‌ను యాక్టివేట్ చేస్తూ పోలీసుల ప్రతిస్పందనను గమనించాలి. తద్వారా ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ఎస్పీ, కలెక్టర్, జేసీ స్థాయిలో ఈ తరహా మాక్‌డ్రిల్ నిర్వహించాలి. ఇది చాలా పెద్ద కార్యక్రమం.

ఇంజనీరింగ్‌లో 1.42 లక్షల సీట్లు

375 కాలేజీలకు ఏఐసీటీఈ అనుమతి

- ఇంజనీరింగ్‌లో 261 కాలేజీలకు గ్రీన్‌సిగ్నల్
- ఫార్మసీలో 71 కాలేజీల్లో 6,670 సీట్లు
- ఫార్మ్‌డీలో 43 కాలేజీల్లో 1,290 సీట్లు
- బీ కేటగిరీపై ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం
- ప్రైవేటు వర్సిటీల్లోని 35 శాతం సీట్లపైనా కసరత్తు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌కు కాలేజీలు, సీట్ల సంఖ్య దాదాపు ఖరారైంది. రాష్ట్రంలో 375 ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లోని 1,50,837 సీట్లు కౌన్సెలింగ్‌కు అందుబాటులో ఉన్నాయి. ఈ సీట్లకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) అనుమతి ఇచ్చింది. ఈ కాలేజీలను తనిఖీలు చేసి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నాయో, లేదో పరిశీలించాక ఆయా యూనివర్సిటీలు వాటికి అఫ్లియేషన్ ఇవ్వనున్నాయి. ఏపీ ఈఏపీసెట్–2022 తొలి విడత అడ్మిషన్ల కౌన్సెలింగ్ ఈ నెల 22 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. 30 వరకు ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు గడువు ఉంది. 31 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొనసాగనుంది. 28 నుంచి సెప్టెంబర్ 2 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, సెప్టెంబర్ 3న ఆప్షన్లలో మార్పులకు అవకాశం ఇచ్చారు. సెప్టెంబర్ 6న సీట్లు కేటాయించనున్నారు. ఈ ఏడాది మొత్తం 1,94,752 మంది విద్యార్థులు ఏపీఈఏపీసెట్‌కు హాజరుకాగా 1,73,572 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరు https://sche.ap.gov.in/APSCHEHome.aspx ద్వారా కౌన్సెలింగ్‌లో పాల్గొనొచ్చు. ఈ నెల 28 నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఆలోగా యూనివర్సిటీల అఫ్లియేషన్‌ను పూర్తి చేసేలా సాంకేతిక విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

17 వర్సిటీ కాలేజీల్లో 5 వేల ఇంజనీరింగ్ సీట్లు..

కాగా, 2022–23 విద్యా సంవత్సరానికి ఏఐసీటీఈ అనుమతి ఇచ్చిన ప్రకారం.. ఇంజనీరింగ్ విభాగంలో మొత్తం 261 కాలేజీల్లో 1,42,877 సీట్లు ఉన్నాయి. వీటిలో 17 యూనివర్సిటీ కాలేజీల్లో 5 వేల సీట్లు ఉండగా.. 244 ప్రైవేటు కాలేజీల్లో 1,37,877 సీట్లున్నాయి.

- ఫార్మసీలో 71 కాలేజీల్లో 6,670 సీట్లున్నాయి. వీటిలో ఆరు యూనివర్సిటీ కాలేజీల్లో 400 సీట్లు, 65 ప్రైవేటు కాలేజీల్లో 6,270 సీట్లు ఉన్నాయి.
- 43 ప్రైవేటు ఫార్మ్‌డీ కాలేజీల్లో 1,290 సీట్లు ఉన్నాయి.

ప్రైవేటు వర్సిటీల్లో ఈసారీ 35% కోటా

గతేడాది మాదిరిగానే 2022–23 విద్యా సంవత్సరంలో కూడా ప్రైవేటు వర్సిటీల్లో ఇంజనీరింగ్, ఫార్మా కోర్సుల్లో 35 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో ఈఏపీసెట్‌లో మెరిట్ విద్యార్థులకు కేటాయించనున్నారు. ఈ 35 శాతం కోటా కింద గతేడాది వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ విట్)లో 1,509 సీట్లు, ఎస్ఆర్ఎం వర్సిటీలో 527 సీట్లు, బెస్ట్ వర్సిటీలో 1,074 సీట్లు, సెంచూరియన్ వర్సిటీలో 504 సీట్లు, క్రియా వర్సిటీలో 146 సీట్లు, సవితా వర్సిటీలో 81 సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. ఏపీ ఈఏపీసెట్‌లో ర్యాంకులు పొందిన దాదాపు 3 వేల మంది ఈ వర్సిటీల్లో చేరారు. వీరికి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటుతో చదువుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. తద్వారా ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్థల్లో ఏ భారమూ లేకుండా విద్యార్థులు చదువుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

బీ కేటగిరీ సీట్ల భర్తీపై వెలువడని తుది నిర్ణయం

ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లయిన బీ కేటగిరీ సీట్ల భర్తీపై ఉన్నత విద్యామండలి తర్జనభర్జనలు పడుతోంది. గతంలో ఈ సీట్లు మెరిట్ విద్యార్థులకు దక్కేలా గతేడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జీవో 48ని జారీ చేసింది. గతంలో బీ కేటగిరీ సీట్ల భర్తీని యాజమాన్యాలే చేపట్టేవి. అయితే ఈ జీవోతో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా కన్వీనర్ ద్వారా ప్రభుత్వమే భర్తీ చేసేలా చర్యలు తీసుకున్నారు. కన్వీనర్ కోటా (ఏ కేటగిరీ) సీట్ల భర్తీతో పాటు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా బీ కేటగిరీ సీట్ల భర్తీ చేపట్టారు. అయితే ఏ కేటగిరీ సీట్ల భర్తీ ముందుగా అయిపోతున్నందున బీ కేటగిరీ సీట్లు భర్తీ కావడం లేదని యాజమాన్యాలు చెబుతున్నాయి. అందువల్ల తామే ఆ సీట్లను భర్తీ చేసుకునేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాయి. ఈ తరుణంలో బీ కేటగిరీ సీట్ల భర్తీపై అనుసరించాల్సిన విధానం గురించి ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి నివేదించింది. ప్రభుత్వం నుంచి ఇంకా దీనిపై తుది నిర్ణయం రాలేదు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు బీ కేటగిరీ సీట్ల భర్తీపై ఉన్నత విద్యామండలి ముందుకు వెళ్లనుంది.

ఓటుకు రూ.కోట్లు కేసు విచారణ రేపటికి వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: ఓటుకు రూ.కోట్లు కేసు విచారణను సుప్రీంకోర్టు గురువారానికి వాయిదా వేసింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం జస్టిస్ దినేష్‌మహేశ్వరి, జస్టిస్ కృష్ణమురారిలతో కూడిన ధర్మాసనం ముందుకొచ్చింది. ఈ పిటిషన్‌ను గురువారం విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది.

ఫొటో మధుర స్మృతులకు ప్రతీక : గవర్నర్



సాక్షి, అమరావతి: సమాజ గతిని మార్చే చిత్రాలు తీసి ప్రజలకు చేరువ చేయడంలో ఫొటో జర్నలిస్టులు ముందుండాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఏపీ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలకు ఆయన విజయవాడలోని రాజ్‌భవన్‌లో మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. గవర్నర్ మాట్లాడుతూ ఒక ఫొటో చెదరని జ్ఞాపకాలు, మధురస్మృతులకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో అవార్డులు పొందిన వారిలో 'సాక్షి' ఫోటోగ్రాఫర్లు హుస్సేన్ (కర్నూలు), ఎం.ప్రసాద్ (ఒంగోలు), ఎండీ నవాజ్ (వైజాగ్), కేతారి మోహనకృష్ణ (తిరుపతి) తదితర ఫొటోగ్రాఫర్లతోపాటు ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీపీజేఏ) అధ్యక్షుడు సాంబశివరావు, సీనియర్ ఫొటో గ్రాఫర్లు రూబెన్ బెసాలియల్, నారాయణ, దుర్గాప్రసాద్, మహేష్, రాజ్ భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేల ద్వారా పశుగ్రాసం విత్తనాలు

సర్టిఫై చేసిన సీఎస్‌హెచ్–24 విత్తనం సరఫరా

సాక్షి, అమరావతి: వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా సర్టిఫై చేసిన నాణ్యమైన పశుగ్రాస విత్తనాల సరఫరాకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్థానికంగా డిమాండ్ ఎక్కువగా ఉన్న సీఎస్‌హెచ్–24 జొన్న రకం పశుగ్రాసం విత్తనాలను సరఫరా చేయనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 75 శాతం సబ్సిడీపై 1,503.87 టన్నులు సరఫరా చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాల వారీగా స్థానికంగా ఉన్న పశు సంపద, డిమాండ్ ఆధారంగా ఆర్బీకేలకు కేటాయిస్తున్నారు. 20 సెంట్ల నుంచి ఎకరం వ్యవసాయ పొలం కలిగిన సన్న, చిన్నకారు రైతులకు 5 నుంచి 20 కిలోల వరకు సరఫరా చేయనున్నారు. మార్కెట్‌లో ఐదు కిలోల ప్యాకెట్ విలువ రూ.436.75 ఉండగా, ప్రభుత్వం రూ.327.55 సబ్సిడీగా భరిస్తుంది. రైతు కేవలం రూ.109.20 చెల్లిస్తే చాలు. వర్షాలు పడుతున్న ప్రస్తుత తరుణంలో ఈ విత్తనం చల్లుకుంటే మూడు నెలల్లో పంట చేతికొస్తుంది. ఎకరాకు 15–20 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఆరేడు పశువులకు కనీసం ఆరు నెలలపాటు పశుగ్రాసానికి లోటు లేకుండా అందించవచ్చు. వీటిలో అత్యధికంగా 8–10 శాతం వరకు మాంసకృత్తులతో పాటు కార్బోహైడ్రేట్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఆసక్తి గల రైతులు సమీప ఆర్బీకేలోని కియోస్క్ ద్వారా బుక్ చేసుకుని సబ్సిడీ పోనూ మిగిలిన మొత్తం చెల్లిస్తే 24 గంటల్లోనే సరఫరా చేస్తారు.

ఆర్బీకేల్లో సంప్రదించండి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్బీకేల ద్వారా సర్టిఫై చేసిన నాణ్యమైన పశుగ్రాసం విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నాం. అర్హత, ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమీప ఆర్బీకేల్లోని పశుసంవర్థక సహాయకులను సంప్రదించండి. నాణ్యమైన సీఎస్‌హెచ్–24 విత్తనాన్ని తీసుకొని అదును దాటిపోకుండా నాటుకోవాలి.

– ఆర్.అమరేంద్రకుమార్, డైరెక్టర్, పశుసంవర్థక శాఖ

ఆర్టీసీ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ ప్రకారం జీతాలు

- ఆర్థిక శాఖ ఆమోదం
- సెప్టెంబరు 1న కొత్త వేతనాలు

సాక్షి, అమరావతి: ప్రజా రవాణా విభాగం (ఆర్టీసీ) ఉద్యోగులకు కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు అడ్డంకులు తొలగిపోయాయి. కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు ఆర్థిక శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖతో మంగళవారం జరిపిన సంప్రదింపులు ఫలించాయి. ఆర్టీసీలో మొత్తం 51,500 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో దాదాపు 2 వేల మందికి ఇటీవల పదోన్నతులు కల్పించారు. పదోన్నతులు పొందిన వారు మినహా మిగిలిన ఉద్యోగులు అందరికీ సెప్టెంబరు ఒకటిన కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. పదోన్నోతులు పొందిన వారి ఫైల్‌ను ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించారు. పదోన్నతులను ప్రభుత్వం ఆమోదించిన తర్వాత వారికి కూడా కొత్త పే స్కేల్ ప్రకారం జీతాల చెల్లింపునకు ఆర్థిక శాఖ అనుమతినిస్తుందని అధికారులు తెలిపారు. వారం రోజుల్లో ప్రభుత్వ ఆమోదం లభిస్తే వీరికి కూడా సెప్టెంబరు ఒకటిన కొత్త పే స్కేల్ ప్రకారం జీతాలు చెల్లిస్తారు. లేకపోతే అక్టోబరు ఒకటి నుంచి కొత్త జీతాలు చెల్లిస్తారు. ఆర్టీసీ ఉద్యోగులు అందరికీ ఎరియర్స్‌తో సహా జీతాలు చెల్లిస్తారని, ఎవరికీ ఇబ్బంది ఉండదని ఆర్టీసీ వర్గాలు చెబుతున్నాయి.

'సీఏఎస్' తుది మెరిట్ జాబితా విడుదల

సాక్షి, అమరావతి: ప్రజారోగ్య, వైద్య విధాన పరిషత్ విభాగాల్లో 823 సివిల్ అసిస్టెంట్ సర్జన్(సీఏఎస్) పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా తుది మెరిట్ జాబితా విడుదలైంది. ప్రాథమిక మెరిట్ జాబితాపై అభ్యంతరాల పరిశీలన అనంతరం 3,974 మంది అభ్యర్థులతో ఈ జాబితాను విడుదల చేశారు. కాగా, 59 మంది అభ్యర్థులు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యారు. తుది మెరిట్, తిరస్కరించిన అభ్యర్థుల జాబితాలను https://hmfw.ap.gov.in/ వెబ్‌సైట్‌లో ఉంచారు. అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వడం కోసం ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నేడు సీఏఎస్ జనరల్ పోస్టులకు కౌన్సెలింగ్

ఏపీ వైద్య విధాన పరిషత్‌లోని సీఏఎస్ జనరల్ పోస్టుల భర్తీలో భాగంగా బుధవారం ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. మార్చి నెలలో 29 సీఏఎస్ జనరల్ పోస్టుల భర్తీకి లిమిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సెలక్షన్ జాబితాను https://hmfw.ap.gov.in/ వెబ్‌సైట్‌లో ఉంచారు. వీరికి జూమ్‌లో బుధవారం కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

సాగు పరికరాల పంపిణీకి చర్యలు చేపట్టండి

- 15లోపు 100 శాతం ఈ–క్రాప్ నమోదు చేయాలి
- నెలాఖరులోగా కిసాన్ డ్రోన్ల కోసం గ్రూపులు
- వ్యవసాయ, ఉద్యాన శాఖల సమీక్షలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతులకు సబ్సిడీపై టార్పాలిన్లు, స్ప్రేయర్లను పంపిణీ చేసేందుకు అవసరమైన మార్గదర్శకాలు రూపొందించాలని అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశించారు. విజయవాడ ఆర్ అండ్ బీ భవన్‌లో మంగళవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖలపై సమీక్ష నిర్వహించారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు సంక్షేమ ఫలాలు దక్కాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని చెప్పారు. జూలైలో సంభవించిన ఆకస్మిక వరదల వల్ల రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు వాటిల్లిన నష్టాలపై సత్వరమే నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా, ఏ దశలోనూ డీఏపీ సహా ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 15వ తేదీలోపు ఖరీఫ్ సీజన్‌లో సాగయ్యే 90 లక్షల ఎకరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయాలన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా–ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను పగడ్బందీగా, పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి మూడు ఆర్బీకేల్లో కిసాన్ డ్రోన్‌ల ఏర్పాటుకు ఈ నెలాఖరులోపు రైతు గ్రూపులను గుర్తించాలని చెప్పారు. ఉద్యాన రైతులకు పంటల మార్పిడిని అలవాటు చేయాలని సూచించారు. మిర్చిలో తామర పురుగు, అరటిలో సిగటోక తెగులు, పత్తిలో తెల్లదోమ వంటి తెగుళ్ల నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్, ఉద్యానవన శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్, అడిషనల్ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కల పెంపకందారులకు ప్రోత్సాహం

ఆయుష్ కమిషనర్ రాములు



మాట్లాడుతున్న కల్నల్ వి.రాములు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): రాష్ట్రంలో ఔషధ మొక్కలను సాగుచేసే రైతులకు, పారిశ్రామిక వేత్తలకు మధ్య సమన్వయం చేసి ఔషధ మొక్కల పెంపకందారులను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని ఆయుష్ కమిషనర్ కల్నల్ వి.రాములు చెప్పారు. విజయవాడలోని పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం ఏపీలో 'ఔషధ మొక్కల రంగం అభివృద్ధి'పై వ్యవసాయదారుల వర్క్‌షాప్ నిర్వహించారు. రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఔషధ మొక్కలు సాగుచేసే రైతులు ఎక్కువగా పొరుగు రాష్ట్రాలకు వెళ్లి తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ ఔషధ ఉత్పత్తులను ఏపీలో ఉన్న పారిశ్రామికవేత్తలు కొనుగోలు చేసేలా మార్కెటింగ్, ఆయుష్ శాఖలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ బీఎంకే రెడ్డి మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో అశ్వగంధ మొక్కలకు డిమాండ్ బాగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మెడిసినల్ అండ్ అరోమాటిక్ ప్లాంట్స్ బోర్డు సీఈవో అశోక్‌కుమార్, నేషనల్ మెడిసిన్ ప్లాంట్స్ బోర్డు మాజీ శాస్త్రవేత్త శాస్త్రి, కేరళ శాస్త్రవేత్త చాకో పాల్గొన్నారు. సభ అనంతరం ఔషధ మొక్కల పెంపకంపై శాస్త్రవేత్త అపర్ణ రైతులకు అవగాహన కల్పించారు.

25 మంది ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు



ప్లేస్‌మెంట్‌లో ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్

నూజివీడు: ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 25 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన ఫోర్సిస్ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెండు రోజులుగా ట్రిపుల్ ఐటీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. రాతపరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్, ఇంటర్వ్యూలు నిర్వహించి 25 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసింది. వీరందరికి రూ.8 లక్షల వార్షిక వేతనాన్ని అందించనుంది. ఎంపికైన వారిలో సీఎస్ఈ నుంచి 15 మంది, ఈసీఈ నుంచి 10 మంది విద్యార్థులున్నారు. వీరిని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు, ప్లేస్‌మెంట్ సెల్ ఇన్‌చార్జి దువ్వూరి నాగార్జునదేవి, కో–ఆర్డినేటర్ కిరణ్ అభినందించారు.



ఒక పువ్వు పుట్టుకకు సంబంధించిన అద్భుతాన్ని గనక
మనం స్పష్టంగా చూడగలిగితే
మన మొత్తం ప్రపంచమే మారిపోతుంది.
– బౌద్ధ ధర్మం

సాక్షి

బుధవారం, ఆగస్టు, 24

శరణార్థుల గోడు పట్టదా?

రోహింగ్యా శరణార్థుల అంశం మళ్ళీ పతాక శీర్షికలకెక్కింది. అధికారంలో ఉన్నవారికి ఈ కాందిశీకుల పట్ల అనుసరించాల్సిన వైఖరిలో స్పష్టత లేదని మరోసారి రుజువైంది. మురికివాడల్లోని 1100 మంది రోహింగ్యాలను ఢిల్లీ శివార్లలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు ఉద్దేశించిన నివాసాల్లోకి తరలించి, ప్రాథమిక వసతులు కల్పించి, పోలీసు భద్రత కల్పిస్తామంటూ కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ఆగస్టు 17న ట్వీట్ చేశారు. కానీ, అమిత్ షా సారథ్యంలోని హోమ్ శాఖ తక్షణమే రంగంలోకి దిగి, ''చట్టవిరుద్ధమైన రోహింగ్యా విదేశీయులకు'' ఆ నివాసాలివ్వాలంటూ ఎలాంటి ఆదేశాలూ జారీ చేయలేదని వివరణనిచ్చింది. కొద్ది గంటల తేడాలో ఒకే అంశంపై రెండు మంత్రిత్వశాఖలు రెండు రకాలుగా స్పందించడం విడ్డూరం. కాందిశీకుల అంశంపై దేశంలో జాతీయ స్థాయిలో ఓ చట్టం అవసరమని తాజా వివాదం మరోసారి గుర్తుచేస్తోంది.

గతంలో యూపీ నీటిపారుదల శాఖ స్థలంలో ఉంటున్న నివాసాలు ప్రభుత్వం నోటీసిచ్చిన మరునాడే అనూహ్యంగా అగ్నికి ఆహుతయ్యాక, ఢిల్లీ శివారులోని ఓ ఇస్లామిక్ ఛారిటీకి చెందిన స్థలంలో తాత్కాలిక నివాసాల్లో, దగ్గరలో మరుగుదొడ్లు కూడా లేని దుర్భరస్థితిలో రోహింగ్యాలు బతుకులు వెళ్ళదీస్తున్నారు. వారికి కనీస వసతులు కల్పిస్తామని సర్కార్ 2021లోనే అంది. ఆ పరిణామ క్రమంలోనే దౌత్యవేత్త, సీనియర్ మంత్రి పూరీ తాజా ట్వీట్ వచ్చింది. తీరా విశ్వహిందూ పరిషత్ సహా అధిక సంఖ్యాక హిందూ సమర్థకుల విమర్శలకు వెరచి, ప్రభుత్వం ప్లేటు ఫిరాయించడం శోచనీయం. రోహింగ్యా అనేది పశ్చిమ మయన్మార్ (బర్మా)లోని రఖైన్ ప్రావిన్స్‌కు చెందిన సమూహం. ముస్లిమ్‌లైన వీరు బెంగాలీలోని ఓ మాండలికంలో మాట్లాడతారు. మయన్మార్ వీరిని 'నివాసిత విదేశీయులు' అనీ, 'సహచర పౌరుల'నీ పేర్కొంటోంది. 2012 నుంచి వరుస హింసాకాండలతో వీరు మయన్మార్‌ను వదిలిపోవాల్సి వచ్చింది. 5 లక్షల మంది సౌదీ అరేబియాకు పారిపోయారు. 2017లో మళ్ళీ మయన్మార్ సైన్యం దాడులతో, లక్షలాది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌లో తలదాచుకున్నారు. 2012లో 1200 మంది తొలి బృందం శరణార్థులుగా ఢిల్లీకి వచ్చింది.

అయితే, 2018 అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు భారత్ మొత్తం 12 మంది శరణార్థుల్ని మయన్మార్‌కు తిప్పి పంపింది. ఇది రోహింగ్యాల అంశంపై గళం విప్పుతున్న 'హ్యూమన్ రైట్స్ వాచ్' బృందం లెక్క. వారందరూ స్వచ్ఛందంగా తిరిగి వెళ్ళారని సర్కారు వారి మాట. కానీ, ఐరాస శరణార్థి సంస్థ స్వతంత్రంగా ఆ సంగతి నిర్ధారించుకొనేందుకు పదే పదే అభ్యర్థించినా, అనుమతి నిరాకరించడం గమనార్హం. మన దేశంలో మొత్తంగా 40 వేల మంది రోహింగ్యా కాందిశీకులు ఉన్నారు. వారిలో 5700 మంది జమ్మూలో, మిగిలినవారు తెలంగాణ, పంజాబ్, హర్యానా, యూపీ, రాజస్థాన్‌లలో తలదాచుకున్నారు. అయితే వీరిలో 16 వేల మందే ఐరాస శరణార్థి సంస్థ వద్ద నమోదు చేసుకున్నారు. రోహింగ్యాలు దేశభద్రతకు ముప్పు అని చిత్రీకరిస్తూ మెజారిటీ వర్గీయులు పోనుపోనూ స్వరం పెంచుతున్నారు. రోహింగ్యాలకు వ్యతిరేకంగా ఎంత గట్టిగా మాట్లాడితే, అంత ఎక్కువగా జాతీయతావాదులనే కీర్తి దక్కుతుందని భావిస్తున్నారు.

నిజానికి, 1951 నాటి ఐరాస అంతర్జాతీయ శరణార్థుల ఒప్పందంపై కానీ, కాందిశీకుల హోదాకు సంబంధించిన 1967 నాటి ప్రోటోకాల్‌పై కానీ భారత్ సంతకం చేయలేదు. కాబట్టి, అవతలి దేశంలో పీడనకు గురవుతారని తెలిసీ రోహింగ్యాలను మయన్మార్‌కు బలవంతాన పంపేయడం చట్టప్రకారం సరైనదేనని వాదించవచ్చు. అందుకు మునుపటి సుప్రీమ్ కోర్ట్ తీర్పుల్నీ ఉదాహరణగా చూపవచ్చు. కానీ, తెలిసి తెలిసీ అలా పంపరాదన్నదే సంతకాలతో సంబంధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ చట్టంలో అందరూ అనుసరించే సంప్రదాయం, ధర్మం. న్యాయస్థానం సైతం ఈ నిస్సహాయులకు అండగా నిలవకపోవడం విషాదం. హోమ్‌శాఖ 2011లో జారీ చేసిన 'ప్రత్యేక వ్యవహార సూత్రాలు' మినహా ఇప్పటికీ మన దేశంలో అంతర్జాతీయ ఆదర్శాలకు తగ్గట్టు శరణార్థులకు ఓ జాతీయ చట్టమంటూ లేకపోవడమే దీనికి కారణం. శశిథరూర్ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టినా రాజకీయ ఏకాభిప్రాయం లేక, లాభం లేకపోయింది.

ఇప్పటికీ పాకిస్తానీ హిందువులు, శ్రీలంక తమిళులు, టిబెటన్లు దేశంలోని శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఏ ప్రాంతానికీ చెందని ఇలాంటివారు దేశంలో 2.89 లక్షల మంది ఉన్నారు మరి, ఐరాస గుర్తింపుకార్డులిచ్చిన రోహింగ్యాల పట్ల పాలకులు అదే తరహా వైఖరి చూపడానికి ఇబ్బందేమిటి? పదేళ్ళుగా ఈ గడ్డపైనే ఉంటున్న సాటి మనుషులుగా రోహింగ్యాలు మెరుగైన జీవితం గడిపేలా చూడడం మానవత్వం. ఆ మేరకు గతంలో చేసిన బాసలకు భారత్ కట్టుబడాలి.

వేదికలపై 'వసుధైక కుటుంబం' లాంటి కబుర్లు చెప్పే పాలకులు తీరా చేతల్లో తద్భిన్నంగా వ్యవహరిస్తే ఎలా? శరణార్థులపై విదేశాంగ విధానాల్లో ఒక మాట, దేశంలో రాజకీయ లబ్ధి కోసం వారినే 'చెదలు' అని ఈసడిస్తూ మరోమాట మాట్లాడడం ఏ రకంగా సమర్థనీయం? రోహింగ్యాలంటే తీవ్రవాదులే అన్న భావన ఎవరు, ఎందుకు కల్పిస్తున్నారు? 'అంతర్జాతీయ శరణార్థుల ఒప్పందా'న్ని భారతదేశం గౌరవిస్తుంది. జాతి, మతం, ధార్మిక విశ్వాసాల సంబంధం లేకుండా అందరికీ ఆశ్రయమిస్తుంది' అనే మంత్రి గారి మాట ఉత్తుత్తిదేనా? శరణు కోరినవారిని కాపాడమనే శ్రీరాముడే ఆదర్శం అనే పాలకులు ఆలోచించాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు
శ్రావణమాసం, తిథి: బ.ద్వాదశి ఉ.7.55 వరకు, తదుపరి
త్రయోదశి, నక్షత్రం: పునర్వసు ప.2.16 వరకు, తదుపరి పుష్యమి
వర్జ్యం: రా.11.03 నుండి 12.48 వరకు
దుర్ముహూర్తం: ప.11.36 నుండి 12.28 వరకు
అమృతఘడియలు: ప.11.37 నుండి 1.22 వరకు.

సూర్యోదయం : 5.47
సూర్యాస్తమయం : 6.18
రాహుకాలం : ప. 12.00 నుంచి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుంచి 9.00 వరకు

ఇంకెన్నాళ్లీ గలీజు రాతలు?

ప్రతి రోజూ కొంత విషం!. ఒకో రోజు కాస్త ఎక్కువ డోసు!!. మొత్తానికి ఎన్నికలు దగ్గరకొచ్చేసరికి... అసత్యాలు, అతిశయోక్తులతోనైనా జనంలో ఎంతోకొంత వై.ఎస్.జగన్ సర్కారుపై వ్యతిరేకత నింపాలన్నదే రామోజీరావు అత్యాశ. ఆ మేరకు తన ఆత్మబంధువు చంద్రబాబు నాయుడిని కొంతైనా పైకి లేపాలన్నది ఆయన పరమోద్దేశం. అందుకే 'ఈనాడు'లో ఏ కథనం రాసినా దాని దృష్టి వేరు.. ప్రయోజనాలు వేరు. బయటకు ప్రభుత్వాన్ని ఎండగడుతున్నట్లు కనిపిస్తున్నా... అడుగడుగునా వక్రీకరణలే. టార్గెట్ జగన్ మాదిరిగా సాగిపోవాల్సిందే. మంగళవారం వండివార్చిన 'ఓబుళాపురం మైనింగ్ లీజుల్లో అక్రమాలు' కూడా అంతే!!. 2009లోనే మైనింగ్ ఆగిపోయిన ఈ గనుల గురించి అసలిప్పుడెందుకు రాసినట్లు? అక్కడ గతంలో జరిగిన అక్రమాలపై తాజాగా అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారని... ఇదంతా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ వేసిన నేపథ్యంలోనే జరిగిందంటూ బోడిగుండుకు– అరికాలుకు లింకు పెడుతూ రాసి పారేశారు రామోజీ. ఏ కాస్త ఇంగితజ్ఞానం... తన వృత్తిపట్ల కనీస జవాబుదారీతనం ఉన్నవారెవరూ ఇలాంటి రాతలు రాయరు గాక రాయరు. పచ్చి అబద్ధాలను అచ్చేయరు. ఓబుళాపురం గనుల విషయంలో అసలు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందో, వాస్తవంగా ఏం జరుగుతోందో... 'ఈనాడు' ఎలా భ్రష్టు పట్టించాలని చూస్తోందో చెప్పేదే ఈ 'ఏది నిజం?'

అడుగడుగునా విషప్రచారంతో జగన్‌పై వ్యతిరేకతే ధ్యేయంగా రామోజీ శివాలు



ఏది నిజం?



ఓబుళాపురం గనుల్లో ఇనుప ఖనిజం తవ్వకాల్లో గతంలో చెలరేగిన వివాదాలు అన్నీ ఇన్నీ కావు. అందుకే అక్కడ అత్యంత పారదర్శకంగా మైనింగ్ కార్యకలాపాలు జరిపించడానికి ముఖ్యమంత్రి జగన్ ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వమే మైనింగ్ చేస్తే ఏ గొడవా ఉండదన్న ఉద్దేశంతో... ఏపీఎండీసీకి ఆ లీజులను రిజర్వు చేయించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికోసం కేంద్ర గనుల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదనలు పంపగా.. స్వయంగా ముఖ్యమంత్రి జగన్ సైతం ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఏపీఎండీసీ ద్వారా ఇనుప ఖనిజాన్ని వెలికితీసి, దాన్ని కడప ఉక్కు ఫ్యాక్టరీకి ముడి ఖనిజంగా రవాణా చేయడం ద్వారా ప్రభుత్వ రంగంలోని సంస్థలను ప్రోత్సహించాలని ఆయన కోరుతున్నారు. రెండు రోజుల కిందట కూడా ప్రధానిని కలిసినపుడు కడప ఉక్కు ఫ్యాక్టరీకి గనులను కేటాయించాలని కోరారంటే ఆయన చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు రావటంతో పాటు ప్రభుత్వానికి ఆదాయమూ పెరుగుతుందని... అనేక ఆరోపణలున్న ఇనుప ఖనిజం లీజుల్లో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా, పారదర్శకంగా మైనింగ్ జరుగుతుందని భావిస్తున్నారు. 'ఈనాడు' రామోజీరావు మాత్రం అసలు ఈ గనులే తెరుచుకోకూడదన్న ఏకైక లక్ష్యంతో ఎప్పటికప్పుడు బురద కథనాలను అచ్చేస్తున్నారు. అదీ తేడా!.

పరిమితి ముగిసిన లీజులను ఏపీఎండీసీకి ఇవ్వాలనడం తప్పా?

ఓబుళాపురం ప్రాంతంలో 6 ఐరన్ ఓర్ లీజులను 1956 నుంచి 2007 వరకు వివిధ దశల్లో అప్పటి ప్రభుత్వాలు మంజూరు చేశాయి. ఆరోపణలు రావటంతో 2009లో అప్పటి ప్రభుత్వం ఈ లీజులన్నిటినీ సస్పెండ్ చేసింది. బళ్ళారి ఐరన్ ఓర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు 27.12 హెక్టార్లలో 1956లో, ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి 25.98 హెక్టార్లలో 1964లో, అనంతపురం మైనింగ్ కంపెనీకి 6.5 హెక్టార్లలో 1956లో లీజులు మంజూరు చేశారు. వీటి గడువు 2020 మార్చి 31తో ముగిసిపోయింది. లీజు ముగిసిన వెంటనే ఈ గనులను ఏపీఎండీసీకి రిజర్వు చేయాలని కోరుతూ 09.10.2019నే కేంద్ర గనుల శాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇదే విషయమై 2022 జనవరి 3న ప్రధాని మోదీకి రాసిన లేఖలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అభ్యర్థించారు కూడా. ఆ తర్వాత 2022 ఫిబ్రవరి 3న ఈ 3 లీజులను ఏపీఎండీసీకి ఇవ్వాలని కేంద్ర గనుల శాఖ కార్యదర్శికి రాష్ట్రం తరఫున మరోసారి లేఖ రాశారు. ఈ వాస్తవాల్లో ఒక్కటి కూడా ఎన్నడూ ప్రస్తావించని 'ఈనాడు'... పదేపదే ఈ లీజులను కావాల్సిన వారికి కట్టబెట్టడానికి ప్రయత్నిస్తోందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచార ఎజెండాను కొనసాగిస్తోంది.

సుప్రీంలో కేసు...
అంతిమ తీర్పును బట్టే ఏదైనా!

ఓబుళాపురం గనులకు సంబంధించి గతంలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన కేసులపై సుప్రీంకోర్టులో ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. ఈ విచారణ సమయంలోనే... కాలపరిమితి ముగిసిన మూడు ఇనుప ఖనిజం లీజులను... అన్ని అర్హతలూ ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం లీజులు జారీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తాజాగా ప్రభుత్వం అఫిడవిట్ వేసింది. ఇప్పటికే ఈ ప్రాంత గనులకు సంబంధించి అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదం కోర్టు విచారణలో ఉంది. సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన మేరకు ఓబుళాపురం సరిహద్దులను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సర్వే రాళ్ళను కూడా ఏర్పాటు చేసింది. అదే విషయాన్ని కోర్టుకు తెలియజేసింది. సరిహద్దుల నిర్ధారణ పూర్తయిందని, అన్ని అర్హతలూ ఉన్నవారికి కేంద్ర నిబంధనల ప్రకారం లీజులు జారీ చేయటానికి తమకెలాంటి అభ్యంతరం లేదని స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో కోర్టులో ఉన్న కేసును పరిష్కరించడం కోసం త్వరగా వాదనలు వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వం అడ్వోకేట్ ఆన్ రికార్డ్స్‌ను అభ్యర్థించింది. ఇదేమైనా తప్పా? ఈ వివాదం పరిష్కారమైతే మూడు గనులకూ లీజులు జారీ అవుతాయి. దాంతో రాష్ట్రానికి కొంత రాయల్టీ.. కొందరికి ఉద్యోగాలు వస్తాయన్నదే ఏ ప్రభుత్వమైనా భావించేది. ఇదంతా తప్పంటే ఎలా రామోజీరావు గారూ?

ఇదీ మిగిలిన 3 లీజుల పరిస్థితి...

ఇవి కాకుండా ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి 2007 జూన్ 19న 39.48 హెక్టార్లు, 68.50 హెక్టార్లలో రెండు లీజులను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. వాటి కాలపరిమితి 2057 జూన్ 18 వరకు ఉంది. వై.మహాబలేశ్వరప్ప అండ్ సన్స్‌కు 1978 జనవరి 12న 20.240 హెక్టార్లలో మరో లీజు మంజూరు చేశారు. దీని కాలపరిమితి 2028 జనవరి 11 వరకు ఉంది. ఈ మూడు లీజులు ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నాయి. గతంలో చంద్రబాబు– రామోజీరావు కలిసి నడిపించిన కిరణ్‌కుమార్ రెడ్డి హయాంలో ఈ లీజులను సస్పెండ్‌చేశారు. కంపెనీ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ కిరణ్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేయగా... ఆ విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. మరి దీనికి రాష్ట్ర ప్రభుత్వమేం చేస్తుంది? ఈ 3 లీజులకు సంబంధించి కోర్టు ఇచ్చే తీర్పునకు అనుగుణంగా చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. నిజానికి ఏ ప్రభుత్వమైనా చేసేది అదే. అంతకన్నా ప్రత్యామ్నాయం కూడా ఉండదు. కానీ రామోజీ మాత్రం ఇంకా కోర్టు తీర్పు రాకముందే శివాలెత్తిపోతున్నారు. సుప్రీంకోర్టు ఇంకా తీర్పు ఇవ్వకుండానే... ప్రభుత్వం ఎవరెవరికో లీజులిచ్చేయడానికి ప్రయత్నిస్తోందంటూ చేతికొచ్చిన రాతలు రాస్తున్నారు. ఇవన్నీ చూస్తే వయసు ప్రభావంతో ఈయన మానసిక స్థితి ఏమైందోనన్న అనుమానం రాకమానదు.

అమికస్ క్యూరీ నివేదిక అడ్డం పెట్టుకుని అడ్డగోలు రాతలు

విచారణ నేపథ్యంలో... ఓబుళాపురం ప్రాంతంలో గతంలో జరిగిన అక్రమాలపై తాజాగా అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు ఒక నివేదికను సమర్పించారు. కానీ రామోజీ దాన్ని వక్రీకరిస్తూ... రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్ నేపథ్యంలోనే అమికస్ క్యూరీ తన నివేదికను సమర్పించినట్లు అడ్డగోలు రాతలు రాశారు. ఈ గనులను కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఆయనకు కనిపించటమే లేదు. అదే ఈ రాష్ట్ర దౌర్భాగ్యం.

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

చూడటం లేదా?



మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత బాలీవుడ్‌లో ఉన్న మాదక ద్రవ్యాల సమస్యలన్నీ పరిష్కారమైనట్టున్నాయి.

– కునాల్ కమ్రా, కమెడియన్

ఎంత దారుణం!



బలూచిస్తాన్‌లో (పాకిస్తాన్) సంభవించిన వరదల వల్ల రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఏడు లక్షలకు పైగా ఇల్లు నివసించేందుకు అనుకూలంగా లేవు. సింధ్ సర్వనాశనమైంది. కానీ ఇవేవీ కూడా ప్రధాన స్రవంతి మీడియాలో వార్తలుగా రావడం లేదు. చూస్తుంటే చిల్లర రాజకీయాలనే సాధారణ జనం పట్టించుకుంటున్నారు.

– వాలిద్ బిజెంజో, విశ్లేషకుడు

అక్కడా ఉన్నాయి



పాశ్చాత్యులు ఇండియాకు వస్తారు, మురికివాడలు షూట్ చేస్తారు, ఇండియా ఎంత చెత్తగా ఉందో ప్రపంచానికి చూపుతారు. దానికి బదులుగా ఒక జర్నలిస్ట్ అమెరికాకు వెళ్లి అక్కడ అలాంటి ప్రదేశాలను షూట్ చేసింది. అందులో ఒకటి, లాస్ ఏంజెల్స్‌లోని స్కిడ్ రో. ఇంకోమాట, ఇండియాలో మురికివాడలు తగ్గుతున్నాయి, అమెరికాలో పెరుగుతున్నాయి.

– నారాయణన్ పీఎస్, మీడియా కంపెనీ సీఈఓ

అవును కదా!



ఏమీ చేయకుండా ఉండటంలోని సౌందర్యం ఏమిటంటే, దాన్ని పర్‌ఫెక్టుగా చేయవచ్చు. అదే మనం ఏదైనా చేయాలనుకున్నప్పుడే తప్పులు లేకుండా చేయడం అసాధ్యం అవుతుంది. కాబట్టి స్థిరంగా విమర్శించడమే తప్ప, సమాజానికి ఏమీ చేయకుండా ఉంటున్నవారు మేధాపరంగానూ, నైతికంగానూ ఆధిక్యతను ఫీల్ కావొచ్చు.

– థామస్ సోవెల్, రచయిత

అసలు సమస్య



ప్రపంచంలోని ఎనభై శాతం ప్రధాన స్రవంతి మీడియాను కొద్దిమంది కోటీశ్వరులు నియంత్రిస్తున్నారు. కార్పొరేట్ మీడియా సిండికేట్ ప్రజాభిప్రాయాన్ని రూపొందించగలదు. ప్రతి సమస్యకూ కారణమయ్యే క్యాపిటలిస్టులకు బదులుగా వాళ్లు దానికి కొత్త బూచోడిని నిందిస్తుంటారు.

– అద్వైద్, హిస్టారియన్

గొప్ప కథ



1994లో తనకు పన్నెండేళ్లున్నప్పుడు సవిత మూకుమ్మడి అత్యాచారానికి గురైంది. తన పదమూడో ఏట పిల్లాడికి జన్మనిచ్చింది. ముప్ఫై ఏళ్ల తర్వాత, ఆ అత్యాచారం వల్ల పుట్టిన కొడుకు ఆమె ఎక్కడుందో కనుక్కుని ఆమెను కేసు పెట్టేలా ప్రేరేపించాడు. రెండు వారాలకు హైదరాబాద్‌లో తలదాచుకుంటున్న ఆ ఇద్దరు మగవాళ్లను ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

– నిధి సురేశ్, రిపోర్టర్

అవి ముఖ్యం కాదా?



మమతా బెనర్జీ ప్రభుత్వం దుర్గా పూజ కమిటీలకు రూ.60,000 నుంచి 43,000 వరకు ఇవ్వనుంది. మొత్తం ఖర్చు 258 కోట్లు. అదే రోజువారీ మధ్యాహ్న భోజనానికిగానూ చేస్తున్న కేటాయింపులు: ప్రాథమిక విద్యార్థులకు రూ. 4.48, ప్రాథమికోన్నత విద్యార్థులకు రూ. 6.71. ఈ కేటాయింపులు పెంచడానికి మాత్రం ప్రభుత్వం దగ్గర నిధులు లేవు.

– అపర్ణ, వ్యాఖ్యాత

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

ఎలా చూసినా సంక్షేమ పథకాలు సమర్థనీయమే!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉందని ఒక విమర్శ ఉంది. దీనికి కారణం ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అనీ, రాష్ట్రం దివాలా తీసే దిశలోకి ప్రయాణిస్తోందనీ అభిప్రాయాలూ వెల్లువెత్తుతున్నాయి. నిజంగా ఆంధ్రప్రదేశ్ అప్పు ప్రమాదపు అంచుకి చేరిందా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాల్లో పెరుగుతున్న అప్పులను ఎలా అర్థం చేసుకోవాలి?

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో చెప్పిన దాని ప్రకారం ప్రస్తుతానికి ఆంధ్ర ప్రదేశ్ అప్పు మార్చ్ 2022 నాటికి 3.98 లక్షల కోట్ల రూపాయలు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఇది 32.51 శాతంగా ఉంది. మరి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇది ఎక్కువ ఏమి కాదు. ఉదాహరణకి, ఈ అప్పు పంజాబులో 53.3 శాతంగా, రాజస్థాన్‌లో 39.5 శాతంగా, బీహార్‌లో 38.7 శాతంగా, కేరళలో 37.2 శాతంగా, పశ్చిమ బెంగాల్‌లో 34.2 శాతంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌ది ఏడవ స్థానం. ఈ అప్పు కేంద్రానికి 60 శాతంగా ఉంది. ఇది అభివృద్ధి చెందిన దేశాల అప్పుతో పోలిస్తే చాలా తక్కువే. కానీ ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో కేంద్రం 40 శాతం, రాష్ట్రాలు 20 శాతంగా... మొత్తం దేశం అప్పు 60 శాతం మించొద్దని పేర్కొన్నారు. ఈ అరవై శాతం పరిమితికి సైద్ధాంతిక ప్రాతిపదిక ఏమీ లేదు. పైగా ఎవరూ ఈ పరిమితిని పాటించలేక పోతున్నారన్నది కూడా వాస్తవం.

ప్రభుత్వం చేసే అప్పులు ఎంత దాకా సుస్థిరమో చెప్పే మూడు సూత్రాలు ఆర్థిక శాస్త్రంలో ఉన్నాయి. అవి ఏమిటంటే: ఒకటి– రాష్ట్రం అప్పు మీద చెల్లించే వడ్డీ రేట్ల కంటే రాష్ట్ర ఆదాయ రేటు ఎక్కువగా ఉన్నన్నాళ్ళు ప్రభుత్వ అప్పు అనేది కొనసాగించవచ్చు అనేది. ఇక రెండవ సూత్రం– దీర్ఘ కాలిక అప్పును వడ్డీ రేటు పెట్టి డిస్కౌంట్ చేసిన తర్వాత ఆ అప్పు స్థిరంగా ఉంటే, అలాంటి అప్పు ఫరవాలేదు. మూడవది– వడ్డీ వాయిదాలు తీసివేసిన తరవాత మిగిలే ప్రాథమిక అప్పు కాలక్రమేణా స్థిరంగా ఉంటే, ఆ అప్పు కూడా ఫరవా లేదు.

ఈ సూత్రాల ఆధారంగా చెప్పేది ఏమిటంటే... ఆంధ్ర ప్రదేశ్ అప్పు మొదటి రెండు టెస్టులు సునాయాసంగా పాస్ అయ్యి, మూడవ టెస్టు కొంచెం కష్టంగా పాస్ అవుతోంది. కానీ అప్పుల ఊబి అంచున ఉందన్న వాదనకు మాత్రం ఏమీ ఆధారం లేదు. కొందరు శ్రీలంకతోటి పోల్చి అలాంటి



సంక్షోభం వస్తుందా అని అడుగుతున్నారు. అయితే విదేశీ అప్పు, అంతర్గత అప్పు రెండూ వేరు వేరు విషయాలు. కేంద్రం అప్పు, రాష్ట్రం అప్పు కూడా వేరు వేరు విషయాలే. అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం ప్రమాదభరితంగా అప్పులు చేసింది అన్నదానికి సైద్ధాంతిక ఆధారాలు లేవు.

అనేక సోషల్ మాధ్యమాలలో కొంతమంది మేధావులు చేసే ఆరోపణ ఏమిటంటే ఉచితాలు ఎక్కువగా ఇవ్వడం వలన ప్రభుత్వ ఖర్చు పెరిగి, అప్పుల భారం పెరిగిందని! ఇది చాలా అభ్యంతరకర వాదన. ఆధునిక సమాజంలో అన్ని వర్గాలకూ విద్య, వసతి, ఆరోగ్యం, జీవనోపాధి, ఇతర మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వాల బాధ్యత. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏ కారణం వల్ల ఇచ్చినా అది సమర్థనీయమే.

'నవరత్నాలు' అని చెప్పే సంక్షేమ పథకాల ద్వారా ఏపీ ప్రభుత్వం పేద ప్రజలకు గణనీయమైన ధన సహాయమే చేస్తోంది. విద్య మీద ఖర్చు 2019 –20లో రాష్ట్ర జీడీపీలో ఒకేసారి 2.71 శాతానికి పెంచారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సంక్షేమం... ఎన్నడూ లేని విధంగా చివరి మూడేళ్లలో 2.24, 2.21, 2.11 శాతంగా ఉన్నాయి. ఇంకా ఆర్థిక సేవా విభాగ వ్యయం చివరి రెండేళ్లలో అత్యధికంగా 3.71, 3.55 శాతంగా ఉన్నాయి. ఆ విధంగా రాష్ట్రం మిలీనియం సస్టయినబుల్ గోల్స్ అందుకోవడానికి ఇవి అవసరమే. మరో పక్క, మూల ధన వ్యయం చివరి మూడేళ్లలో గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ (జీఎస్‌డీపీ)లో 1.27, 1.87, 1.54 శాతాలతో కావాల్సిన దానికంటే చాలా తక్కువగా ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ఆర్థిక పరిస్థితుల సుస్థిరత కోసం నిధుల్ని మూల ధన వ్యయానికి మరల్చడం అవసరం. అది చేయకపోతే రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటు మందగించడం, దరిమిలా రాష్ట్ర ఆదాయం పెరగక పోవడం జరగవచ్చు. ఆదాయం పెరగక పోతే పథకాల అమలు ప్రమాదంలో పడవచ్చు. దీనికి సంక్షేమ పథకాలను తప్పు పట్టి ఎవరూ ఏమీ చెయ్యలేరు.


పెట్టుబడిదారీ విధానంలో అభివృద్ధి ఫలాలు అందరికీ చేరవు కాబట్టి ప్రభుత్వాలు అప్పు చేసైనా అల్పాదాయ వర్గాల సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సి ఉంది. అప్పుల పెరుగుదలకు తగ్గ ఆదాయ సామర్థ్యం పెంచుకోవడం రాష్ట్రాలకు అవసరం. కానీ జీఎస్టీ విధానం తర్వాత రాష్ట్రాలు తమ స్వేచ్ఛను అనూహ్యంగా కోల్పోయాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం తన ఖర్చుల కోసం సెస్సులు విధించి, రాష్ట్రాలకు రావాల్సిన నిధుల విషయంలో మోసం చేస్తోంది. 15వ ఫైనాన్స్ కమిషన్, రిజర్వ్ బ్యాంకు వాళ్ళ నివేదికలలో కూడా దీని ప్రస్తావన ఉంది.

గత ఏడేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ సగటు నిజ ఆర్థిక వృద్ధి రేటు 7.76గా ఉంది. ఇది దేశ జీడీపీ రేటు 5.08తో పోలిస్తే మెరుగ్గానే ఉంది. ఇక నామినల్ వడ్డీ రేటు 15 నుండి 18 శాతం మధ్య ఉంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో ఉందనడం అవాస్తవం. రాష్ట్ర రెవెన్యూ ఆదాయం, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో కూడా రాష్ట్ర పరిస్థితి బాగానే ఉంది. రాష్ట్ర ఆదాయ సామర్థ్యం గణనీయంగా ఉన్నప్పటికీ, రాష్ట్రానికి పన్ను విధింపు అధికారాలు పరిమితం చేయడం వల్ల పెరిగిన ఖర్చును ఆదాయం ద్వారా అందుకోలేక పోతోంది. కేంద్రం... రాష్ట్రాలకు సరైన గ్రాంట్లు ఆలస్యం చేయకుండా ఇవ్వడం, కేంద్ర–రాష్ట్ర పన్నుల జాబితాలను సవరణ చేసి రాష్ట్రాలకు అదనపు పన్నులు విధించుకునే అధికారాలు ఇవ్వడం ఇందుకు పరిష్కార మార్గాలు.

– శివదుర్గా రావు, రీసర్చ్ స్కాలర్,
– రమణ మూర్తి, ఆర్థిక శాస్త్ర ఆచార్యులు
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

కర్మ జ్ఞానయోగాల సంగమం

భారతీయ చింతనాసరళిని పరిశీలిస్తే మనకు రెండు ధోరణులు స్పష్టంగా కనిపిస్తాయి. ఒకటి కర్మమార్గానికి చెందినదైతే, రెండోది జ్ఞాన మార్గానికి చెందినది. కర్మ మార్గం అవలంబించే వాడిని కర్మయోగి అనీ, జ్ఞాన మార్గం అవలంబించే వాడిని జ్ఞాన యోగి అనీ అనటం తెలిసిందే. కర్మయోగి లక్ష్యం ఇహపర లోకాల్లో సుఖ సంపాదనం. జ్ఞాన యోగి లక్ష్యం బ్రహ్మమును సాక్షాత్కరింప జేసుకొని శాశ్వతమైన పరమపదాన్ని చేరుకోవటం. అయితే, కర్మ కూడా ఫలాపేక్ష లేకుండా చేస్తే జ్ఞానానికి దారి తీస్తుందని కూడా చెప్పారు.



ఈశావాస్య ఉపనిషత్తు కర్మయోగులను, జ్ఞాన యోగులను ఇద్దరినీ ఉద్దేశించి కర్తవ్య బోధ చేస్తుంది. చాలా ప్రసిద్ధమైన మొదటి శ్లోకం జ్ఞాన యోగులను ఉద్దేశించి చెప్పబడింది. అనిత్యమైన ప్రపంచంలో ప్రతిదీ మార్పునకు లోనవుతుందనీ, అట్లా మార్పునకు లోనయ్యే ప్రతిదీ భగవంతునిచే నింపబడాలనీ, త్యాగ చింతనతో ఈ లోకంలో ఉన్న దాన్ని అనుభవించాలనీ, ఎవరి ధనాన్నీ ఆశించకూడదనీ ప్రబోధిస్తుంది. దాని తరువాత రెండో శ్లోకం కర్మ యోగులను ఉద్దేశించి వాళ్లు ఎలా జీవించాలో చెబుతుంది. 'నీవు నీ కర్తవ్యాలను నిర్వర్తించు. నీకై నిర్ణయించబడ్డ కర్మలను నీవు చెయ్యి. అట్లా ఉంటూ నూరు సంవత్సరాలు బ్రతకాలని కోరుకో. అట్లా గనుక నీవు నీ జీవితం గడిపితే కర్మలు నిన్ను బంధించవు'.

ఇట్లా కొన్ని శ్లోకాలు కర్మయోగినీ, మరికొన్ని జ్ఞానయోగినీ ఉద్దేశించి చెప్పబడ్డాయి. చివరగా, ఈ ఉపనిషత్తును ప్రవచించిన ఋషి భావం ఏమిటంటే... ఈ రెండు మార్గాలు అందరూ అనుకొనేట్టు విడివిడిగా ఉండనక్కర లేదు. వాటిని సమన్వయపరచి ఆదర్శవంతమైన జీవితం జీవించవచ్చు అని.

– దీవి సుబ్బారావు

‘భూముల’ పరిరక్షణకు పటిష్ట చర్యలు

మంత్రి మేరుగ నాగార్జున



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ భూములను సర్వే చేయించి వాటిని ఆక్రమణ నుంచి రక్షించేందుకు కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవి ఎస్సీ కార్పొరేషన్ భూములని తెలియజేసే బోర్డులు పెట్టాలని సూచించారు. అలాగే గతంలో కోళ్ల పెంపకం కోసం లబ్ధిదారులకు లీజుకిచ్చిన భూములను కూడా వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,407 పౌల్ట్రీ షెడ్ల కోసం సుమారు 594 ఎకరాల భూములను కేటాయించగా.. అందులో 1,245 షెడ్లు నిరుపయోగంగా ఉన్నట్లు తేలిందన్నారు. పీఎం అజయ్ పథకాన్ని ఉపయోగించుకొని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఏడాది రూ.136 కోట్లతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నిరుద్యోగులకు పలు వృత్తి విద్యల్లో శిక్షణ ఇస్తామని.. తర్వాత వారికి తప్పనిసరిగా ఉద్యోగాలు లభించేలా చూస్తామన్నారు. పీఎం అజయ్ పథకంలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన ఖాళీ భూముల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే నిర్మాణ కార్యక్రమాలను చేపడతామని వివరించారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ చిన్న రాముడు, జీఎం సునీల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

2024లోనూ వైఎస్సార్‌సీపీదే విజయం: వైవీ



మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి

సీతమ్మధార (విశాఖ ఉత్తర): సీఎంగా వైఎస్ జగన్ మళ్లీ రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విశాఖలోని నగర పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారే అధికారంలో ఉంటారని, 2024లో సీఎంగా వైఎస్ జగన్ మరోసారి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. ఈ నెల 26న సీఎం వైఎస్ జగన్ విశాఖలో పర్యటించనున్నట్లు చెప్పారు. పవన్‌కల్యాణ్ చెప్పారని వేరే వాళ్లు అధికారంలోకి వస్తారనుకోవడం ఆయన భ్రమని వ్యాఖ్యానించారు.

కాపు–శెట్టిబలిజ–గౌడ మైత్రీ సంఘం ఏర్పాటు



మాట్లాడుతున్న సూర్యనారాయణ తదితరులు

ఏలూరు (టూటౌన్): స్వాతంత్య్రం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయినా నేటివరకు మెజార్టీ ప్రజలున్న కాపు, శెట్టి బలిజ, గౌడ కులాలు రాజకీయంగా వెనుకబడి ఉన్నాయని తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరులోని పవర్ పేటలోని శెట్టిబలిజ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాధికారం కోసం కాపు–శెట్టిబలిజ–గౌడ మైత్రీ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు మెజారిటీ జనాభా ఉన్న ఈ కులాలు రాజ్యాధికారం సాధించలేకపోయాయన్నారు. 2024 ఎన్నికల్లో మైత్రీ సంఘం తరఫున ఉమ్మడి అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతామన్నారు. దీనివల్ల పాత ఉభయగోదావరి జిల్లాల్లో గణనీయమైన స్థానాలు సాధించి తీరుతామని స్పష్టం చేశారు. శెట్టిబలిజ కార్పొరేషన్‌కు రూ.2,000 కోట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలవకొలను తాతాజీ, సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడు కోడి దుర్గారావు, శెట్టిబలిజ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కియా ఎండీతో టీవీఎస్ అధినేత చర్చలు



కియాలో నిలిపి ఉన్న టీవీఎస్ మోటార్ చైర్మన్ వేణు శ్రీనివాసన్ హెలికాప్టర్

పెనుకొండ: శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలంలోని కియా కార్ల పరిశ్రమలో ఆ సంస్థ ఎండీ జీటెన్ పార్క్‌తో టీవీఎస్ మోటార్ సంస్థ చైర్మన్ వేణు శ్రీనివాసన్ మంగళవారం రహస్య చర్చలు జరిపారు. వేణు శ్రీనివాసన్ ప్రత్యేక హెలికాప్టర్‌లో కియా పరిశ్రమకు చేరుకుని కియా ఎండీతో నాలుగు గంటల పాటు చర్చలు జరిపారు. టీవీఎస్ కంపెనీ నుంచి కియా కార్ల పరిశ్రమకు విడి భాగాలను అందించే విషయమై చర్చించినట్లు కియా వర్గాలు తెలిపాయి.

శ్రీవారి దర్శనానికి 14 గంటలు



ఆలయం వెలుపల జస్టిస్ రవీంద్రబాబు, మంతెన సత్యనారాయణ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 24 కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. సోమవారం అర్ధరాత్రి వరకు 72,804 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. 39,142 మంది తలనీలాలు సమర్పించారు. హుండీలో రూ.4.65 కోట్లు వేశారు. కాగా, శ్రీవారిని మంగళవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ రవీంద్రబాబు, మంత్రి చెల్లుబోయిన వేణు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రకృతి వైద్య నిపుణుడు మంతెన సత్యనారాయణరాజు దర్శించుకున్నారు.

దుర్గమ్మ సేవలో తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి కుటుంబం మంగళవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకుంది. అమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన జగదీష్‌రెడ్డిని ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, అమ్మవారి పట్టువస్త్రాలు, చిత్రపటం, ప్రసాదాలను ఆలయ అధికారులు అందచేశారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి సన్నిధిలో వచ్చే నెలాఖరు నుంచి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాల గురించి వివరించారు.

రైల్వేస్టేషన్లలో ‘స్థానిక’ స్టాల్స్

ప్రతి రైల్వే స్టేషన్‌లో స్థానిక ఉత్పత్తుల విక్రయం

‘వన్ స్టేషన్.. వన్ ప్రొడక్ట్’ కింద రైల్వే శాఖ కార్యాచరణ

సాక్షి, అమరావతి: తిరుపతికి వచ్చిన భక్తులు తిరిగి వెళ్తూ శ్రీవారి లడ్డూలతో పాటు రైల్వే స్టేషన్లో శ్రీకాళహస్తి కలంకారీ చేనేతలూ కొని ఇంటికి పట్టుకెళ్లొచ్చు..

విజయవాడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు అక్కడే ముచ్చటైన కొండపల్లి బొమ్మలూ కొనచ్చు..

ఇలా.. రైల్వే స్టేషన్లు ప్రయాణానికే కాదు.. స్థానిక ఉత్పత్తుల మార్కెటింగ్‌కూ వేదికగా నిలవనున్నాయి. ‘వన్ స్టేషన్ – వన్ ప్రొడక్ట్’ విధానంతో స్థానిక ఉత్పత్తుల విక్రయాలకు ప్రోత్సాహం అందించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఇందుకోసం అహ్మదాబాద్‌లోని ‘నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్’ సంస్థ స్టాల్స్‌ను రూపొందించింది. తక్కువ స్థలంలో ఉత్పత్తులను ప్రదర్శించేలా స్టాల్స్‌ను డిజైన్ చేసింది. ఉత్పత్తుల విక్రయాలకు స్థానిక డ్వాక్రా సంఘాలు, ఇతర హస్తకళా ఉత్పత్తుల తయారీదారులతో రైల్వే శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంటోంది.

ఏపీలో 91 రైల్వే స్టేషన్లలో స్టాల్స్

‘వన్ స్టేషన్ – వన్ ప్రొడక్ట్’ విధానం కింద రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ పరిధిలో 91 రైల్వే స్టేషన్లను ఎంపిక చేసింది. ప్రధానంగా చేనేత వస్త్రాలు, హస్తకళలు, గిరిజన ఉత్పత్తులు, స్థానిక ఆహార ఉత్పత్తులకు ప్రాధాన్యమిస్తోంది. దక్షిణ భారత దేశంలోనే పైలట్ ప్రాజెక్ట్‌గా రోజూ సగటున 30 వేల మంది వచ్చే తిరుపతి రైల్వే స్టేషన్‌లో శ్రీకాళహస్తి కలంకారీ చేనేతలను విక్రయిస్తోంది. ఈ స్టాల్‌కు విశేష స్పందన వస్తోంది. దాంతో మిగిలిన 90 స్టేషన్లలో కూడా దశలవారీగా స్టాల్స్ ఏర్పాటు చేస్తోంది. మొదటి దశలో సెప్టెంబరు 20 నాటికి 20 స్టేషన్లలో స్టాల్స్‌ను



విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్టాల్

ఏర్పాటు చేస్తోంది. వీటిలో 10 స్టేషన్లలో ఇప్పటికే స్టాల్స్ ఏర్పాటు పూర్తయింది.

స్థానిక వెండార్లకు రైళ్లలో విక్రయాలకు అనుమతి

ప్రయాణిస్తున్న రైళ్లలో ఆహార పదార్థాలు, ఇతర ఉత్పత్తులను విక్రయించే చిరు వ్యాపారుల కోసం రైల్వే శాఖ కొత్త నిబంధనను అమల్లోకి తెస్తోంది. ప్రస్తుతం ఐఆర్‌సీటీసీ అనుమతి ఉన్న వ్యాపారులను మాత్రమే రైళ్లలో అనుమతిస్తున్నారు. పలువురు చిరు వ్యాపారులు అనధికారికంగా రైళ్లలో ప్రవేశించి వారి ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. వారిని నిరోధించడం సమస్యగా మారింది. భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. దీనికి పరిష్కారంగా వారికి కూడా లైసెన్సు ఇవ్వాలని నిర్ణయించింది. రూ.1,500 ఫీజుతో 15 రోజులకు లైసెన్స్ జారీ చేస్తుంది. ఈ వెండార్లు వారికి నిర్దేశించిన స్టేషన్ల మధ్య రైళ్లలో ఉత్పత్తులను విక్రయించుకోవచ్చు. వీరి కోసం ‘నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్’ సంస్థ ప్రత్యేకంగా బాడీవేర్ కిట్లను డిజైన్ చేసింది. తక్కువ స్థలంలోనే ఆహార పదార్థాలు, ఇతర ఉత్పత్తులను రెండు ర్యాకుల్లో భుజానికి తగిలించుకునే తేలికైన కిట్‌ను రూపొందించింది. లైసెన్సు పొందిన వెండార్లకు వాటిని అందిస్తారు.

మొదటి దశలో స్టాల్స్ ఏర్పాటు చేసే రైల్వే స్టేషన్లు.. ఉత్పత్తులు

రైల్వే స్టేషన్	విక్రయించే ఉత్పత్తులు
తుని	కలంకారీ చేనేతలు, చీరలు
ఏలూరు	జనపనార ఉత్పత్తులు
గూడూరు	చెక్క బొమ్మలు
నెల్లూరు	చెక్క బొమ్మలు
గుడివాడ	కలంకారీ చీరలు, హస్తకళాకృతులు
భీమవరం టౌన్	ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు (వెజ్, నాన్ వెజ్ పచ్చళ్లు)
ఒంగోలు	ఇమిటేషన్ ఆభరణాలు
తణుకు	ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు (వెజ్, నాన్ వెజ్ పచ్చళ్లు)
కాకినాడ టౌన్	సెమీ ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు (వివిధ పొడులు, మసాలా పౌడర్లు)
తెనాలి	సేంద్రీయ ఉత్పత్తులు
బాపట్ల	క్రిస్టల్ బ్యాగులు, ఇమిటేషన్ ఆభరణాలు
విజయవాడ	కొండపల్లి బొమ్మలు, పర్యావరణహిత బ్యాగులు, వస్త్రాలు
మచిలీపట్నం	ఇమిటేషన్ ఆభరణాలు / రోల్డ్ గోల్డ్ ఉత్పత్తులు
రాజమహేంద్రవరం	తెల్ల చెక్క బొమ్మలు, విస్తరాకుల ప్లేట్లు, ఉత్పత్తులు
సామర్లకోట	సెమీ ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు (వివిధ పొడులు, మసాలా పౌడర్లు)
అనంతపురం	జ్యూట్ బ్యాగులు, టెర్రకోట ఉత్పత్తులు
చిత్తూరు	టెర్రకోట ఉత్పత్తులు
డోన్	హస్త కళ ఉత్పత్తులు
రేణిగుంట	స్ఫటిక మాలలు, రుద్రాక్ష మాలలు

త్వరలో దసరా ఆర్జిత సేవల టికెట్లు

- బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది ప్రత్యేక శ్రీ చక్రార్చన
- రెండు షిఫ్టులలో కుంకుమార్చనలు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): బెజవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించే దసరా మహోత్సవాలకు సంబంధించిన పలు ఆర్జిత సేవల టికెట్ల ధరలను ఖరారు చేసినట్లు ఆలయ ఈవో భ్రమరాంబ చెప్పారు. వాటిని త్వరలో భక్తులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. దసరా ఉత్సవాలలో అమ్మవారికి ప్రతి నిత్యం విశేష కుంకుమార్చన, చండీయాగాలను నిర్వహిస్తారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలలో భక్తుల సమక్షంలో శ్రీ చక్రార్చన కూడా నిర్వహించాలని నిర్ణయించారు. ఏటా శ్రీ చక్రార్చన నిర్వహించినప్పటికీ భక్తులను అనుమతించేవారు కాదు. అలాగే ఉత్సవాలు ప్రారంభం అయ్యే తొలి రోజున కుంకుమార్చనను ఒకసారి మాత్రమే నిర్వహిస్తారు. ఆ తర్వాత తొమ్మిది రోజులూ రెండు షిఫ్టులలో.. ఉదయం 7 నుంచి 9 వరకు, ఉదయం 10 నుంచి 12 వరకు కుంకుమార్చన నిర్వహిస్తారు. ప్రత్యేక కుంకుమార్చన, శ్రీ చక్రార్చన టికెట్ల ధరను రూ.3 వేలుగా నిర్ణయించినట్లు ఈవో చెప్పారు. ప్రత్యేక కుంకుమార్చనను మహా మండపంలోని 6వ అంతస్తులో అమ్మవారి ఉత్సవమూర్తి ఎదుట నిర్వహిస్తారు. శ్రీ చక్రార్చనను అమ్మవారిని దర్శించుకుని బయటకు వచ్చే మార్గం వద్ద, ప్రస్తుతం కుంకుమార్చన జరుగుతున్న ప్రదేశంలో నిర్వహించాలని నిర్ణయించారు. దేవస్థాన యాగశాలలో నిర్వహించే చండీ యాగానికి టికెట్ ధరను రూ.4 వేలుగా నిర్ణయించారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు చండీ యాగం జరుగుతుంది. ఆర్జిత సేవల టికెట్లు వారం, పది రోజులలో ఆన్‌లైన్, దేవస్థాన కౌంటర్లలో అందుబాటులోకి రానున్నాయి.

డ్రైవర్లు, క్లీనర్ల హక్కుల పరిరక్షణకు సహకరించాలి

- భవిష్యత్ భద్రతా దళం అధ్యక్షుడు మురళీకృష్ణ



మాట్లాడుతున్న మురళీకృష్ణ

గుడివాడ రూరల్: తెలుగు రాష్ట్రాల్లో ఉన్న భారీ వాహన డ్రైవర్లు, క్లీనర్ల సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు చొరవ చూపాలని భవిష్యత్ భద్రతా దళం అధ్యక్షుడు వైవీ మురళీకృష్ణ కోరారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్జీవో హోంలో మంగళవారం తెలుగు రాష్ట్రాల భారీ వాహనాల డ్రైవర్స్, క్లీనర్స్ హక్కుల సాధన సమితి మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన మురళీకృష్ణ మాట్లాడుతూ..రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థలను నడిపించేది డ్రైవర్స్ అని వారి వ్యవస్థను ప్రోత్సాహమిచ్చి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సమితి అధ్యక్షుడు మల్లిపూడి దుర్గారావు మాట్లాడుతూ..డ్రైవర్లు, క్లీనర్ల సంఘానికి ప్రభుత్వాలు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, ఆ ఖర్చును ప్రభుత్వాలే భరించాలని కోరారు. వాహనాలు ప్రతిరోజు సరఫరా చేసే డీజిల్ నుంచి 25 పైసలు, దేశంలో అమ్ముడుపోయే ప్రతి భారీ వాహనాల నుంచి వచ్చే 1 శాతం నగదును ప్రభుత్వాలు డ్రైవర్స్, క్లీనర్స్ నిధికి ఇవ్వాలని కోరారు. వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటశివ, జనరల్ సెక్రటరీ బాబూరావు, జాయింట్ సెక్రటరీ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటి గుంతలో పడి బాలుడి మృతి

- మూడేళ్ల కిందట ఇదే గుంతలో పడి బాలుడి అన్న మృతి
- ప్రకాశం జిల్లా బండి వెలిగండ్లలో విషాదం

దర్శి: ఇంటి ముందున్న నీటి గుంతలో పడి 16 నెలల బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన ప్రకాశం జిల్లా దర్శి మండలం బండి వెలిగండ్లలో చోటుచేసుకుంది. బండి వెలిగండ్లకు చెందిన రావూరి కొండయ్య, మరియమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. చిన్నకుమారుడు ఉదయ్‌కిరణ్ (16 నెలలు) సోమవారం సాయంత్రం తమ ఇంటి సమీపంలో స్థానిక పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా, తల్లి మరియమ్మ వెళ్లి తీసుకువచ్చి స్నానం చేయించేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో వారి గేదెలు పొలం నుంచి రావడంతో వాటికి కుడితి పెట్టేందుకు మరియమ్మ వెళ్లారు. ఒంటరిగా ఉన్న ఉదయ్ కిరణ్ ఆడుకుంటూ ఇంటి ఎదురుగా ఉన్న వాడుక నీటి గుంతలో పడిపోయాడు. మరియమ్మ వచ్చి పిల్లవాడు కనిపించకపోవడంతో బయట వెతికారు. ఎంత సేపటికీ కనిపించకపోవడంతో నీటి గుంతలో చూడగా, ఉదయ్ కిరణ్ కనిపించాడు. వెంటనే బయటకు తీసి దర్శిలోని ఆస్పత్రికి తీసుకువెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కన్నబిడ్డ మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ కుప్పకూలిపోయారు. దీంతో బాలుడి పెదనాన్న మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు.

ఇద్దరు పిల్లలను బలితీసుకున్న గుంత

రావూరి కొండయ్య ఇంటి ముందు ఉన్న గుంత అతని ఇద్దరు పిల్లలను బలితీసుకుంది. కొండయ్య ఇంటి ముందు గతంలో భూగర్భ జలాలు పెంచాలనే ఉద్దేశంతో ఎనిమిది అడుగుల ఇంకుడు గుంత తవ్వారు. అప్పట్లో వర్షాలు కురవకపోవడంతో ఇంకుడు గుంతలో వరలు ఏర్పాటు చేసుకుని సిమెంట్‌తో ప్లాస్టింగ్ చేయించి నీరు నిల్వ చేసుకుని వినియోగించుకుంటున్నారు. మూడేళ్ల కిందట కొండయ్య పెద్ద కుమారుడు ఏసేబు రెండేళ్ల వయసులో ఇదే గుంతలో పడి మృతిచెందాడు. ఇప్పుడు చిన్న కుమారుడు కూడా ఇదే గుంతలో పడి ఉదయ్‌కిరణ్ మరణించాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రస్తుతం మరియమ్మ, కొండయ్య దంపతులకు మరో కుమారుడు గాలిబ్ ఉన్నాడు.

పట్టిసీమలో కాసులు దోచేసి.. పోలవరాన్ని విస్మరించారు

చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ నేత విజయసాయిరెడ్డి ధ్వజం



సాక్షి, అమరావతి: పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా భారీగా లబ్ధి పొందిన చంద్రబాబు.. పోలవరం ప్రాజెక్టును పూర్తిగా విస్మరించారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్‌సీపీ నేత విజయసాయిరెడ్డి విమర్శించారు. అందువల్లే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమయ్యిందని మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అప్పట్లో కేంద్రంలో మిత్రపక్షమైన బీజేపీ అధికారంలో ఉన్నా కూడా చంద్రబాబు పోలవరంను పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. కేవలం కాసుల కోసం 2015లో పట్టిసీమ అనే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చి.. మరుసటి ఏడాదికే పూర్తి చేయించారని దుయ్యబట్టారు. ఇందులో బాబు, టీడీపీ నేతలు భారీగా లబ్ధి పొందారని పేర్కొన్నారు. అధికారంలో ఉండగా పోలవరాన్ని సరిగ్గా పట్టించుకోని చంద్రబాబు.. ఇప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని నిందించడం వింతగా ఉందన్నారు.

అమరావతి పాదయాత్రకు పవన్ కల్యాణ్ మద్దతివ్వడం సిగ్గుచేటు

- మండిపడ్డ బహుజన పరిరక్షణ సమితి నాయకులు



దీక్షలో పాల్గొని నిరసన తెలియజేస్తున్న బహుజన పరిరక్షణ సమితి నాయకులు

తాడికొండ: కులవాదంతో టీడీపీ నాయకులు చేస్తున్న అమరావతి పాదయాత్రకు పవన్ కల్యాణ్ మద్దతివ్వడం సిగ్గుచేటని బహుజన పరిరక్షణ సమితి నాయకులు మండిపడ్డారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారం 695వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కోర్టుల్లో స్టేలు తీసుకొచ్చి పేదలు, బహుజనుల అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రెండు చోట్ల పోటీచేసి తన సీటును తాను గెలవలేని పవన్ కల్యాణ్ టీడీపీ అజెండాను నెత్తిన పెట్టుకొని రాజకీయాల గురించి మాట్లాడుతుండటం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో పిట్టల దొరలా బయటకు వచ్చే పవన్ రాజకీయాల్లో సాధించేదేమీ ఉండదన్నారు. పేదలకు మేలు చేసే పథకాలను సైతం విమర్శించే ప్రతిపక్షాలు దేశంలో ఎక్కడా ఉండవని, వీరంతా కలిసి ఎంత తప్పుడు ప్రచారం చేసినా రాష్ట్రంలో 85 శాతం ఉన్న బహుజనులు ఎటు ఉంటే ఆ పార్టీలే విజయం సాధిస్తారని తెలుసుకుని మసలుకుంటే మంచిదన్నారు. రాజధాని ప్రాంతంలో 54 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే పేదలు ఈ ప్రాంతంలో నివసిస్తే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందంటూ తప్పుడు కేసులు వేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య, పల్లె బాబు, పెరికే వరప్రసాద్ పలువురు దళిత నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చిన ఏకైక సీఎం జగన్

ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ



థాంక్యూ సీఎం సార్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాన్ వెస్లీ తదితరులు

భవానీపురం (విజయవాడ పశ్చిమ): దేశంలో ఎక్కడా లేని విధంగా లో పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం క్రిస్టియన్ మైనార్టీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీఎండీసీ) ప్రథమ వార్షికోత్సవం జరిగింది. పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేసిన సీఎం జగన్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ ‘థాంక్యూ సీఎం సార్’ పేరుతో ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. వెస్లీ మాట్లాడుతూ..అక్షయ ఫౌండేషన్, గివింగ్ ఇండియా, సైట్ సేవర్స్ వంటి స్వచ్ఛంద సంస్థల మాదిరిగానే సీఎండీసీ ఎదగాలని ఆకాంక్షించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ..చర్చిల్లోని పాస్టర్లకు గౌరవ వేతనం ఇవ్వడాన్ని కూడా ప్రతిపక్షాలు తప్పు పట్టడం దుర్మార్గమన్నారు. సమాజంలో పేదరికం నిర్మూలించాలని ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి ముందుకు వెళుతోందని చెప్పారు. సీఎండీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవరెండ్ గుణ శామ్యూల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పులివెందుల మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, టిడ్కో డైరెక్టర్ నాగేశ్వరి, సంస్థ వ్యవస్థాపకుడు పంద ప్రేమ్‌కుమార్, అధ్యక్షుడు డేవిడ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

- భారత్ ఒక అణుశక్తిగా ఎదిగినప్పుడే దేశం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని యూసీఐఎల్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.రావు చెప్పారు. భారత్ అణుశక్తి విభాగం ఐకానిక్ వారోత్సవాల్లో భాగంగా వైఎస్సార్ జిల్లా పులివెందులలోని జెఎన్‌టీయూలో మంగళవారం విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూసీఐఎల్ కర్మాగారంలో వెలికితీసే యురేనియం దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందనే అంశాన్ని వివరించారు.

క్రిమియా నుంచి క్రిమియా వరకు..

రష్యాతో చావో రేవోకి సిద్ధమైన ఉక్రెయిన్

- క్రిమియాను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి వ్యూహాలు
- క్రిమియాలో మోహరించిన ఉక్రెయిన్ ప్రత్యేక దళాలు

రష్యా, ఉక్రెయిన్ మధ్య పోరు మరోసారి క్రిమియా చుట్టూ తిరుగుతోంది. రష్యా దండయాత్రను మొదట్నుంచి ప్రతిఘటిస్తున్న ఉక్రెయిన్ ఇకపై చావో రేవో తేల్చుకోవడానికి సిద్ధమైంది. క్రిమియాని తిరిగి స్వాధీనం చేసుకుంటే యుద్ధానికి తెర పడుతుందన్న భావనలో ఉక్రెయిన్ ఉంది. ఇందుకోసం తన యుద్ధ వ్యూహాలను మార్చుకుంటూ క్రిమియా లక్ష్యంగా గత కొద్ది రోజులుగా డ్రోన్లతో దాడులకు పాల్పడుతోంది. క్రిమియాతో మొదలైన యుద్ధం క్రిమియాతోనే ముగుస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఆగస్టు రెండో వారం నుంచి క్రిమియా లక్ష్యంగా ఉక్రెయిన్ యుద్ధ వ్యూహాలకు పదును పెడుతోంది. క్రిమియాలో రష్యాకు చెందిన రెండు వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ దాడులు చేసింది. ఒక ఆయుధాగారంలో పేలుళ్లు జరిపింది. రష్యా, క్రిమియాను కలిపి ఉంచే కెర్చ్ స్ట్రెయిట్ వంతెనను కూల్చివేయడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కేవలం వారం వ్యవధిలో ఉక్రెయిన్ క్రిమియాలో రెండు వైమానిక స్థావరాలపై దాడులు జరపడం కలకలం రేపుతోంది. సాకి వైమానిక స్థావరంపై జరిపిన దాడిలో రష్యాకు చెందిన ఎనిమిది మిలటరీ విమానాలు ధ్వంసమయ్యాయి.

గెరిల్లా దాడులకి సన్నాహాలు

క్రిమియాలో గెరిల్లా తరహా దాడులకు ఉక్రెయిన్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రత్యేక దళాలను క్రిమియాలో మోహరించింది. ఉక్రెయిన్ నుంచే క్రిమియాపై దాడులు చేసేటంత క్షిపణి బలం ఉక్రెయిన్‌కి లేదు. అందుకే కొత్త వ్యూహాలకు తెర తీసి గెరిల్లా తరహా దాడులకు దిగనున్నట్టు ఉక్రెయిన్ మిలటరీలో పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక జనరల్ వెల్లడించారు. ఉక్రెయిన్ చేస్తున్న వరస దాడులతో క్రిమియా వాసులు వణికి పోతున్నారు. చాలా మంది ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ప్రస్తుతం అత్యంత అభద్రతలో ఉన్న ప్రాంతంగా క్రిమియా నిలిచింది. ఉక్రెయిన్ దాడుల్ని తక్కువ చేసి చూపించాలని రష్యా ప్రయత్నిస్తున్నప్పటికీ అంతర్గతంగా ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ క్రిమియాలో ఉన్న బ్లాక్ సీ ఫ్లీట్ కమాండర్‌ను మార్చేసినట్టు వార్తలు వస్తున్నాయి.

క్రిమియాను రష్యా ఎలా వినియోగించుకుంది?

ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకి దక్షిణం వైపు నుంచి ముట్టడి క్రిమియా మీదుగా సాగింది. రష్యాకు చెందిన బ్లాక్ సీ ఫ్లీట్ ఇక్కడే ఉండడంతో మిలటరీ కార్యకలాపాలన్నింటీ ఈ గడ్డ మీద నుంచి సాగిస్తోంది. క్రిమియాలోని సేవాస్‌టోపల్ నగరం అత్యంత కీలకమైన రేవు పట్టణం. నావికా శక్తికి మరోపేరుగా నిలుస్తుంది. ఈ సముద్ర ప్రాంతాన్ని రష్యా బ్లాక్ చేయడంతో ఉక్రెయిన్ పోర్టులకు వాణిజ్య కార్యకలాపాలు నిలిచి పోయాయి. క్రిమియా నుంచి రష్యాకు ఒక వంతెన ద్వారా రాకపోకలు సాగించవచ్చు. రెండు ప్రధాన రైల్వే లైన్లు ఉన్నాయి. రష్యా ఈ రైళ్ల ద్వారానే యుద్ధానికి అవసరమయ్యే భారీ మిలటరీ పరికరాలను క్రిమియాకి తరలించింది.ఇటు ఉక్రెయిన్ కూడా క్రిమియాని అధికారానికి, ఆధిపత్యానికి చిహ్నంగా చూస్తుంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభమైన దగ్గర్నుంచి రష్యా దళాలకు క్రిమియా నుంచే ఆహారం, ఆయుధాలు వంటివి వెళ్లాయి. యుద్ధ విమానాలు ఇక్కడ్నుంచి వెళ్లి ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులతో దాడి చేశాయి. ఇప్పుడు తిరిగి క్రిమియాను ఆక్రమించుకోవడం ద్వారా రష్యాపై పై చేయి సాధించాలని ఉక్రెయిన్ ఆరాటపడుతోంది. క్రిమియాలో రష్యా భాష మాట్లాడే ప్రజలే అధికంగా ఉన్నారు. 2014లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా రష్యాలో విలీనం కావడానికే ఇష్టపడ్డారు. దీంతో ఇక్కడ ప్రజల్లో ఉక్రెయిన్‌పై వ్యతిరేకత పెరిగే అవకాశం ఉండడంతో ఈ మొత్తం వ్యవహారం సంక్లిష్టంగా మారింది.

వ్యూహాత్మకంగా క్రిమియాయే కీలకం

క్రిమియాను రష్యన్లు అత్యంత పవిత్రమైన స్థలంగా చూస్తారు. అదొక విలాసవంతమై నగరం. బీచ్‌లు, రిసార్ట్‌లతో అలరారుతూ ఉంటుంది. సమశీతోష్ణస్థితి వాతావరణం కలిగి ఉండడంతో రష్యాలో ధనవంతులకు వేసవి విడిదిగా మారింది. ఈ నగరంలో 20 లక్షల మంది నివసిస్తారు. ఒకప్పుడు ఉక్రెయిన్‌లో అంతర్భాగంగా ఉండే క్రిమియాను 2014లో రష్యా స్వాధీనం చేసుకుంది. అయితే పశ్చిమ దేశాలు క్రిమియాని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన నగరంగానే ఇప్పటికీ గుర్తిస్తున్నాయి. రష్యా మిత్రదేశాలు క్యూబా వంటివి మాత్రమే ఈ ద్వీపకల్పంలో రష్యా సార్వభౌమాధికారాన్ని గుర్తించాయి. క్రిమియాలో నల్ల సముద్రం, సహజసిద్ధంగా ఏర్పడిన రేవులు వ్యూహాత్మకంగా కీలకంగా మారాయి. రష్యాకి అత్యంత కీలకమైన సైనిక, నావికా స్థావరం క్రిమియా .రష్యా, ఉక్రెయిన్ విభజన సమయంలోనే క్రిమియాని కీలక స్థావరంగా రష్యా వినియోగించుకోవడానికి ఇరుపక్షాల మధ్య ఒప్పందం కూడా జరిగింది. రష్యాకు చెందిన సైనిక బలగాలు 25 వేలు, 24 శతఘ్ని వ్యవస్థలు, 132 సాయుధ వాహనాలు క్రిమియాలోనే ఉంటాయి. బ్లాక్ సీ ఫ్లీట్ వ్యవస్థ కలిగి ఉండడం రష్యాకు కలిసొచ్చే అంశం.

– నేషనల్ డెస్క్, సాక్షి



అపార ప్రాణనష్టం

రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై ఇప్పటికి ఆరు నెలలు గడిచింది. ఇన్నాళ్లలో రష్యా వైపు ఎక్కువగా నష్టం సంభవించింది. అమెరికా అంచనాల ప్రకారం రష్యా సైనికులు 70 నుంచి 80 వేల మంది మరణించారు. అయితే ఉక్రెయిన్ చెబుతున్న లెక్కలు వేరేలా ఉన్నాయి. ఇప్పటివరకు రష్యాకు చెందిన 45,400 మంది మరణించారు. ఆ దేశానికి చెందిన 234 యుద్ధ విమానాలు, 198 హెలికాప్టర్లు, 1919 యుద్ధ ట్యాంకులు 15 నౌకలు, 194 క్రూయిజ్ క్షిపణులు, 4230 సాయుధ వాహనాలు, 1032 శతఘ్ని వ్యవస్థ ధ్వంసం చేసినట్టు ఉక్రెయిన్ వెల్లడించింది. ఇక ఉక్రెయిన్ వైపున దాదాపుగా 9 వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారని ఆ దేశ మిలటరీ వెల్లడించింది. యుద్ధానికి సామాన్య పౌరులు కూడా వెళ్లడంతో ఎంతమంది సైనికులు మరణించారో నిర్ధారణగా తెలీడం లేదు. ఐక్యరాజ్య సమితి ఉక్రెయిన్‌లో 5,587 మంది సాధారణ పౌరులు మరణించారని, 7,890 మంది గాయపడ్డారని చెబుతోంది. ఇక ఈ యుద్ధంతో ఉక్రెయిన్‌లో వెయ్యి మందివరకు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని యూనిసెఫ్ అంచనా వేసింది.

క్లుప్తంగా...

హరియాణా బీజేపీ నేత సోనాలీ హఠాన్మరణం



చండీగఢ్: హరియాణాకు చెందిన నటి, బీజేపీ నేత సోనాలీ ఫోగాట్(42) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. హిందీ బిగ్‌బాస్ ఫేమ్, మాజీ టిక్‌టాక్ స్టార్ అయిన ఆమె సన్నిహితులతో కలిసి సోమవారం గోవాకు వెళ్లారు. ఉత్తర గోవా జిల్లా అంజునాలోని ఓ రెస్టారెంట్‌లో ఉన్న సమయంలో అస్వస్థతగా ఉందని చెప్పడంతో స్థానిక సెయింట్ ఆంథోనీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో పోలీసులు అసహజ మరణంగా పేర్కొంటూ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ముగ్గురు భారతీయ విద్యార్థుల దుర్మరణం

లండన్: బ్రిటన్‌లోని స్కాట్లాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్‌కు చెందిన పవన్ బాశెట్టి(23), బెంగళూరుకు చెందిన గిరిశ్ సుబ్రమణ్యం(23), ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుకు చెందిన మోదేపల్లి సుధాకర్(30) దుర్మరణం చెందారు. హైదరాబాద్‌కు చెందిన సాయి వర్మ(24) ఇంకా ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. లీసెస్టర్ యూనివర్సిటీలో పవన్, గిరిశ్ ఎరోనాటికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్ డిగ్రీ చదువుతున్నారు. వారి స్నేహితుడు, సుధాకర్ వర్సిటీ మాజీ విద్యార్థి. శుక్రవారం మధ్యాహ్నం స్కాట్లాండ్‌లోని ఆర్గిల్ కౌంటీలోని అప్పీన్ ఏరియాలో ఏ828 రహదారిపై క్యాసెల్ స్టేకర్ సమీపంలో భారీ సరకు రవాణా వాహనం, కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మరణించారని స్కాట్లాండ్ పోలీసులు చెప్పారు.

తికాయత్.. ఓ చౌకబారు వ్యక్తి

లఖీమ్‌పూర్ ఖేరి(యూపీ): వివాదాస్పద సాగు చట్టాలపై నిరసన తెలుపుతున్న రైతులపై కారు దూసుకెళ్లిన కేసులో అరెస్టయిన ఆశిష్ మిశ్రా తండ్రి, కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా.. రైతు సంఘాల నేత రాకేశ్ తికాయత్‌పై నోరు పారేసుకున్నారు. ఎనిమిది మంది మరణానికి కారకుడైన ఆశిష్‌కు తండ్రి అయిన అజయ్.. మంత్రిగా రాజీనామా చేయాలంటూ డిమాండ్‌చేస్తున్న తికాయత్‌ను 'చౌక బారు వ్యక్తి' అంటూ తక్కువచేసి మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని ఖేరి ఎంపీ నియోజకవర్గ బీజేపీ మద్దతుదారులనుద్దేశిస్తూ అజయ్ మాట్లాడిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. 'ఒకవేళ నేను మంచి వేగంతో కారులో వెళ్తున్నాను అనుకుందాం. అప్పుడు ఊర కుక్కలు వెంటబడతాయి. మొరుగుతాయి. వాటి తీరే అంత. అంతకుమించి నేను చెప్పేదేం లేదు. తికాయత్ గురించి నాకు బాగా తెలుసు. పొట్టకూటి కోసం రాజకీయాలు, ఉద్యమాలు చేస్తుంటాడు' అంటూ ఆ వీడియోలో అజయ్ వ్యాఖ్యానించారు. అజయ్ వ్యాఖ్యానాల వీడియోపై తికాయత్ స్పందించారు. 'ఏడాదికాలంగా కుమారుడు జైలు ఊచలు లెక్కపెడుతున్నాడు. అందుకే అజయ్ మిశ్రాకు నాపై కోపం' అని అన్నారు.

కాంగ్రెస్ 'భారత్ జోడో యాత్ర' లోగో విడుదల

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వచ్చే నెల 7వ తేదీ నుంచి ప్రారంభించనున్న భారత్ జోడో యాత్ర లోగో, వెబ్‌సైట్‌ను కాంగ్రెస్ పార్టీ మంగళవారం ఆవిష్కరించింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్, యాత్ర నిర్వాహక కమిటీ దిగ్విజయ్ సింగ్ మీడియా సమావేశంలో 'కలిసి నడుద్దాం..దేశాన్ని కలిపి ఉంచుదాం(మిలే కదమ్.. జుడే వతన్)'అనే నినాదంతో కూడిన జోడో యాత్ర నాలుగు పేజీల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. యాత్రలో పాల్గొనదలిచిన వారు వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. కన్యాకుమారి నుంచి రాహుల్ గాంధీ పాల్గొనే ప్రధాన యాత్ర 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుకుని 5 నెలల పాటు 3,570 కిలోమీటర్ల మేర కొనసాగి కశ్మీర్‌లో ముగియనుందన్నారు.

బిల్కిస్ కేసులో రెమిషన్‌పై సుప్రీంలో కేసు

న్యూఢిల్లీ: గోధ్రా రైలు దుర్ఘటన తర్వాత సంభవించిన అల్లర్ల సందర్భంగా దారుణ సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో కేసులో దోషులను రెమిషన్ కింద విడుదల చేయడాన్ని ఇద్దరు లాయర్లు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. 'గతంలో ఈ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మేం సవాల్ చేయట్లేదు. కేవలం రెమిషన్ నియమావళి ప్రామాణికతను ప్రశ్నించదలిచాం' అంటూ లాయర్లు కపిల్ సిబల్, అపర్ణా భట్ స్పష్టం చేశారు. సీపీఐ(ఎం) నేత సుభాషిణి అలీ, మహిళా పాత్రికేయురాలు రేవతి, మహిళా కార్యకర్త రూప్ రేఖారాణి తరఫున వీరు పిటిషన్ వేశారు. దీంతో కేసును కోర్టు విచారణకు స్వీకరించింది.



మంగళవారం ఢిల్లీలో భేటీ సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకి పుష్పగుచ్ఛమిస్తున్న కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ

మాకు భయపడుతోంది

- బీజేపీపై కేజ్రీవాల్ విసుర్లు
- గుజరాత్‌లో జోరుగా ప్రచారం
- రాష్ట్రంలో నియామక కుంభకోణం
- బీజేపీ కనుసన్నల్లో ప్రశ్నపత్రాల లీకేజీ
- మేమొస్తే నిందితులకు కఠిన శిక్షలు
- రాష్ట్ర యువతకు 15 లక్షల ఉద్యోగాలు
- నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి



భావ్‌నగర్/న్యూఢిల్లీ: గుజరాత్‌లో ఆమ్ ఆద్మీ పార్టీకి నానాటికీ పెరిగిపోతున్న ఆదరణను చూసి బీజేపీ విపరీతంగా భయపడుతోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. అందుకే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సీఆర్ పాటిల్‌ను త్వరలో తొలగించబోతోందంటూ ట్వీట్ చేశారు. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గుజరాత్‌లో మంగళవారం ఆయన పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్య, ఉపాధి తదితరాలపై భావ్‌నగర్‌లో విద్యార్థులు, యువతతో ముచ్చటించారు. మధ్యప్రదేశ్ వ్యాపం స్కాంను తలదన్నే రీతిలో గుజరాత్‌లో భారీ స్థాయి లీకేజీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర స్థాయి నియామక పరీక్షల్లో ఏళ్ల తరబడి ప్రశ్నపత్రాలు లీకవుతున్నాయన్నారు. 2015 నుంచి రాష్ట్రంలో నమోదైన ప్రశ్నపత్రాల లీకేజీ కేసులను ప్రస్తావించారు. బీజేపీ ప్రభుత్వానికి సిగ్గుగా అన్పించడం లేదా అని ప్రశ్నించారు. పరీక్షలే సరిగా నిర్వహించడం చేతగానివారు రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వాలను నడుపుతున్నారంటూ ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వస్తే లీకేజీతో సంబంధమున్న వారందరినీ ఊచలు లెక్కబెట్టిస్తామని ప్రకటించారు. పేపర్ల లీకేజీకి పాల్పడేవారికి పదేళ్ల జైలుశిక్షపడేలా చట్టం తెస్తామన్నారు. లీకేజీ కేసులన్నింటినీ తిరగదోడతామని చెప్పారు. ప్రభుత్వ రంగంలో 15 లక్షల ఉద్యోగాలివ్వడంతో పాటు ప్రైవేటు రంగంలో స్థానికులకు 80 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. ఇందుకోసం నియామక క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని పునరుద్ఘాటించారు. "ఢిల్లీలో 12 లక్షల మంది యువతకు ఉద్యోగాలిచ్చాం. ఉపాధి కల్పనకు ఏం చేయాలో మాకు బాగా తెలుసు" అన్నారు. "తప్పుడు కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ మంత్రి మనీశ్ సిసోడియాపై సీబీఐ దాడులు చేయించారు. కానీ ఇక్కడ లీకేజీ సూత్రధారులు, పాత్రధారులంతా బీజేపీ వాళ్లే. అందుకే వారిపై సీబీఐ దర్యాప్తు లేదు' అంటూ దుయ్యబట్టారు. 'అధికార పార్టీ వాళ్లకే ప్రభుత్వోద్యోగాల్లో ప్రాధాన్యమిస్తామని గుజరాత్ మంత్రి ఒకరన్నారు. ఉద్యోగాలేమన్నా మీ అబ్బ సొత్తా? అవి గుజరాత్ యువతకే సొంతం తప్ప ఏ పార్టీకో కాదు' అని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ, ఆప్ మధ్య ధర్మ యుద్ధంగా కేజ్రీవాల్ అభివర్ణించారు. సోషల్ మీడియాలో యువత ఆప్‌కు మద్దతివ్వాలని కోరారు. భావ్‌నగర్ సంస్థాన చివరి పాలకుడు మహరాజా కృష్ణకుమార్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిసోడియా కూడా పాల్గొన్నారు.

న్యూయార్క్ టైమ్స్‌కు లంచం ఎర

"ఇటీవల ఓ పార్టీ నాయకుడు న్యూయార్క్ టైమ్స్‌లో తనపాటో వేయించుకోవాలనుకున్నాడు. అందుకు లంచం కూడా ఆఫర్ చేశాడు. తాము అమ్ముడు పోయేవాళ్లం కాదంటూ ఆ పత్రిక తిరస్కరించింది" అని కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రపంచంలో దేన్నైనా కొనేయొచ్చన్నది ఇలాంటి వాళ్ల నమ్మకమంటూ దుయ్యబట్టారు. మరోవైపు తాము భయపడుతున్నామన్న వ్యాఖ్యలను గుజరాత్ బీజేపీ తిప్పికొట్టింది. "కేజ్రీవాల్ పగటి కలలు మానాలి. తన గురించి, తన లిక్కర్ మంత్రి గురించి ఆలోచించుకోవాలి" అని సూచించింది.

ఎక్సైజ్ పాలసీ ఉల్లంఘనలమయం: బీజేపీ

వివాదాస్పద ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ విషయమై ఆప్‌పై విమర్శల దాడిని బీజేపీ మరింత తీవ్రతరం చేసింది. అందులో చోటుచేసుకున్న పలు ఉల్లంఘనలను, నిపుణుల కమిటీ సిఫార్సులను ఆప్ సర్కారు పట్టించుకోలేదని పార్టీ ఎంపీలు పర్వేశ్ వర్మ, సుధాన్షు త్రివేదీ ఆరోపించారు. దాంతో ఖజానాకు ఏకంగా రూ.6,500 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందన్నారు. "అవకతవకలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి కాబట్టే మా ప్రశ్నలకు ఆప్ బదులివ్వకుండా తప్పించుకుంటోంది. మేం కెమిస్ట్రీ ప్రశ్నలడుగుతుంటే సిసోడియా హిస్టరీ సమాధానాలిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు.

సిసోడియాపై ఈడీ కేసు

- మనీ లాండరింగ్ అభియోగాలు
- త్వరలో అరెస్టు చేస్తారేమో: కేజ్రీవాల్

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ అవతకవతలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి మనీశ్ సిసోడియా తదితరులపై ఈడీ మంగళవారం మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. సిసోడియా, 14 మందిపై సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ చర్యలు తీసుకుంది. ఈ కేసులో ఇటీవలే సిసోడియాతో పాటు దేశవ్యాప్తంగా 32 చోట్ల పలువురి నివాసాలు, కార్యాలయాలపై సీబీఐ దాడులు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిసోడియాను రెండు మూడు రోజుల్లో అరెస్టు చేస్తారని కేజ్రీవాల్ అన్నారు. కాగా, ఆప్‌ను అబద్ధలకోరు పార్టీగా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దుయ్యబట్టారు.

రాజకీయ పార్టీలన్నీ ఉచితాలవైపే

అందుకే మా జోక్యం: సీజేఐ

న్యూఢిల్లీ: బీజేపీతో సహా రాజకీయ పార్టీలన్నీ ఉచిత హామీల పక్షమేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందుకే ఏవి ఉచితాలో, ఏవి సంక్షేమ పథకాలో తేల్చేందుకు న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల వేళ ఉచిత హామీలిచ్చే పార్టీల గుర్తింపును రద్దు చేయాలంటూ దాఖలైన వ్యాజ్యంపై జస్టిస్ రమణ, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ సీటీ రవికుమార్‌ల ధర్మాసనం మంగళవారం విచారించింది. 'ఉచితాలు అందరికీ కావాల్సిందే. పార్టీలు ఈ విషయంలో ఒక్కతాటిపై ఉన్నాయి. అందుకే దీనిపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాలన్న ఉద్దేశంతోనే మేం జోక్యం చేసుకున్నాం" అని జస్టిస్ రమణ ఈ సందర్భంగా అన్నారు. ఉచితాలపై డీఎంకే చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "వాళ్ల తీరు నిజంగా దురదృష్టకరం. ఇంకా చాలా అనాలనుకున్నా నేను సీజేఐగా ఉన్న కారణంగా ఇక్కడితో సరిపెడుతున్నా. అయితే తెలివితేటలు కేవలం ఒక్క వ్యక్తికో, పార్టీకో పరిమితం కాదని గుర్తుంచుకోండి" అంటూ డీఎంకే తరఫు న్యాయవాది పి.విల్సన్‌ను ఉద్దేశించి ఆగ్రహం వెలిబుచ్చారు.

ప్యానల్ కావాలి: సిబల్


ఉచితాల అంశాన్ని ఒక నిర్దిష్ట వ్యవస్థ ద్వారా పరిష్కరించాలని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ అభిప్రాయపడ్డారు. 'వీటి కట్టడికి కేంద్ర ఆర్థిక సంఘం పర్యవేక్షణలో చట్టబద్ధ అధికారాలతో ఓ ప్యానల్‌ను ఏర్పాటు చేయాలి. ఉచితాలు బడ్జెట్లో 3 శాతం మించకుండా చూడాలి. ఒకవేళ మించితే ఆ తర్వాత ఏడాదిలో సదరు రాష్ట్రానికి ఆర్థిక సంఘం ఆ మేరకు కేటాయింపులను తగ్గించాలి" అని సూచించారు. దీనిపై ఇంకా చర్చ జరిగి ఇలాంటి సూచనలు చాలా రావాలని సీజేఐ అభిప్రాయపడ్డారు. 'కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పేదలకు సైకిళ్లు ఇస్తున్నాయి. వాటివల్ల వారి జీవన విధానం మెరుగైందని పలు నివేదికలు చెబుతున్నాయి. మారుమూల గ్రామానికి చెందిన ఓ నిరుపేద జీవనోపాధికి సైకిళ్లు, చిన్న పడవలపై ఆధారపడవచ్చు. దీనిపై మనమిక్కడ కూర్చుని వాదించి నిర్ణయించలేం" అన్నారు. సంక్షేమ పథకాలను ఎవరూ వద్దనరని, టీవీల వంటివాటిని ఉచితంగా పంచడంపైనే అభ్యంతరమని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. ఉచిత పథకాలను నిధులెలా సమీకరిస్తారన్నది ఎన్నికల మేనిఫెస్టోలోనే పార్టీలు స్పష్టంగా చెప్పాలని పిటిషనర్ తరఫు న్యాయవాదులు అన్నారు.

అవినీతి కేసులో నజీబ్ దోషే

పుత్రజయ(మలేసియా): అవినీతి కేసులో మలేసియా మాజీ ప్రధాని నజీబ్ రజాక్‌ను దోషిగా తేలుస్తూ ఆ దేశ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు మంగళవారం సమర్థించింది. దీంతో మాజీ ప్రధానుల్లో చెరసాలకు వెళ్తున్న తొలి వ్యక్తిగా నజీబ్ అప్రతిష్ట మూటగట్టుకోనున్నారు. దోషిగా నిర్ధారణ కావడంతో ఆయనకు హైకోర్టు గతంలోనే 12 ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 'ఆయన చేసిన అధికార దుర్వినియోగం, నమ్మకద్రోహం, మనీ లాండరింగ్ నేరాలకు తగిన శిక్షే ఇది' అని హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఐదుగురు సభ్యుల ఫెడరల్(సుప్రీం) కోర్టు ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. వెంటనే ఆయన తన జైలుజీవితం మొదలుపెట్టాలని ఆజ్ఞాపించింది. మలేసియా అభివృద్ధికి ఉద్దేశించిన 1 మలేసియా డెవలప్‌మెంట్ బెర్హాత్(1ఎండీబీ) నుంచి ఏకంగా 450 కోట్ల అమెరికన్ డాలర్లను నజీబ్ దోచుకున్నారని, 1ఎండీబీ విదేశీ విభాగమైన ఎస్ఆర్‌సీ ఇంటర్నేషనల్ నుంచి 94 లక్షల డాలర్లు అక్రమంగా పొందారని దర్యాప్తులో తేలింది. దేశ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి మైమన్‌ను ఈ కేసు విచారణ ప్యానెల్ నుంచి తప్పించాలంటూ నజీబ్ అంతకుముందు చేసిన అభ్యర్థననూ కోర్టు తిరస్కరించింది.

సరిహద్దుల్లో మారణాయుధాల కలకలం

న్యూఢిల్లీ/జలంధర్: భారత్–పాక్ సరిహద్దుల్లోని పంజాబ్‌లో మంగళవారం సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) మారణాయుధాలను స్వాధీనం చేసుకుంది. ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో తనిఖీల సందర్భంగా మూడు ఏకే–47 రైఫిళ్లు, రెండు ఎం–3 సబ్ మెషీన్ గన్లు, రెండు పిస్టళ్లతోపాటు మొత్తం 10 మేగజీన్లున్న ప్యాకెట్లు ఒక పొలంలో పడి ఉండగా గుర్తించినట్లు బీఎస్ఎఫ్ తెలిపింది. వీటిని పాకిస్తాన్ నుంచి తెచ్చారని భావిస్తోంది. మారణాయుధాలను సకాలంలో గుర్తించి సంఘ వ్యతిరేక శక్తుల చేతుల్లో పడకుండా నివారించగలిగామని పేర్కొంది.



కృష్ణబిలం 'వినిపిస్తోంది'

కృష్ణబిలం. ఆయువు తీరిన తార తనలోకి తాను కుంచించుకుపోయే క్రమంలో ఏర్పడే అనంత గురుత్వాకర్షణ శక్తి కేంద్రం. సెకనుకు మూడు లక్షల కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే కాంతితో సహా సర్వాన్నీ శాశ్వతంగా తనలోకి లాక్కుంటుంది. దాని గుండా కాంతి కూడా ప్రసరించలేదు గనక కృష్ణబిలం (బ్లాక్‌హోల్) ఎలా ఉంటుందో మనం చూసే అవకాశం లేదు. అలాంటి కృష్ణబిలం నాసా శాస్త్రవేత్తల కృషి ఫలితంగా తొలిసారి 'విన్పించింది'. ఇందుకోసం 2003లో సేకరించిన ఒక కృష్ణబిలం తాలూకు డేటాకు శాస్త్రీయ పద్ధతిలో నాసా శబ్ద రూపమిచ్చింది. దాని కేంద్రం నుంచి అన్నివైపులకూ ఊహాతీతమైన వేగంతో నిత్యం వెలువడే అతి తీవ్రమైన ఒత్తిడి తరంగాలను శబ్ద రూపంలోకి మార్చి విడుదల చేసింది. శబ్దం శూన్యంలో ప్రయాణించదన్నది తెలిసిందే. అంతరిక్షం చాలావరకూ శూన్యమయం. కానీ పాలపుంతల సమూహాల్లో అపారమైన వాయువులుంటాయి. వాటిగుండా ప్రయాణించే కృష్ణబిలపు ఒత్తిడి తరంగాలకు నాసా తాలూకు చంద్ర అబ్జర్వేటరీ స్వర రూపమిచ్చింది. ఈ శబ్దం అచ్చం హారర్ సినిమాల్లో నేపథ్య సంగీతం మాదిరిగా 'హూం'... అంటూ విన్పిస్తోంది. నాసా విడుదల చేసిన వీడియోలో దీన్ని స్పష్టంగా వినవచ్చు. సైన్స్‌ను మరింత మందికి చేరువ చేసే లక్ష్యంతోనే ఈ శబ్ద సృష్టి చేసినట్టు నాసా తెలిపింది.

అల్లోపతిపై విమర్శలేల?

బాబా రామ్‌దేవ్‌కు సీజేఐ అక్షింతలు



న్యూఢిల్లీ: అల్లోపతి తదితర వైద్య పద్ధతులను విమర్శించడం సరికాదని యోగ గురు బాబా రామ్‌దేవ్‌కు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ హితవు పలికారు. రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థ ప్రకటనలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ రమణ, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ రవి కుమార్‌ల ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. రోగుల సమస్యలకు, లక్షలాది మరణాలకు అల్లోపతే కారణమంటూ జారీ చేసిన ప్రకటనలను తీవ్రంగా తప్పుబట్టింది. కోవిడ్ ఉధృతికాలంలో ఇలాంటి పలు ప్రకటనలను పతంజలి సంస్థ జారీ చేసిందని ఐఎంఏ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 'రామ్‌దేవ్‌కు ఏమైంది? అల్లోపతిపై తీవ్ర విమర్శలు చేస్తూ, డాక్టర్లంటే ఏదో హంతకులన్నట్టుగా వారందరినీ తప్పుబడుతూ వార్తా పత్రికల్లో భారీ ప్రకటనలా? ఏమిటిది? ఇలా ఎలా చేస్తారు?" అంటూ సీజేఐ తప్పుబట్టారు. 'ఆయనంటే మాకు గౌరవం. యోగాకు ప్రాచుర్యం కల్పించారు. టీవీల్లో రామ్‌దేవ్ యోగా ప్రోగ్రాంలను మేమూ చూసేవాళ్లం. మీ వైద్య విధానం గొప్పదనం గురించి చెప్పుకోవచ్చు. కానీ ఇలా ఇతర వైద్య విధానాలను విమర్శించడం సరికాదు' అన్నారు. రామ్‌దేవ్ అనుసరిస్తున్న ఆయుర్వేదమో, లేదా మరేదైనా విధానమో మాత్రమే అన్ని రోగాలకూ నివారిణి అని గ్యారెంటీ ఇవ్వగలరా అని సీజేఐ ప్రశ్నించారు. ఇలాంటి విమర్శలకు దూరంగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌కు సూచించారు. కేంద్రానికి, పతంజలి ఆయుర్వేద సంస్థకు నోటీసులు జారీ చేశారు. కరోనా వ్యాక్సీన్ల సామర్థ్యాన్ని ప్రశ్నిస్తూ చేసిన వ్యాఖ్యల విషయంలో ఢిల్లీ హైకోర్టు కూడా గత వారం రామ్‌దేవ్‌ను మందలించడం తెలిసిందే.

రాజ్యాంగ ధర్మాసనానికి శివసేన వివాదం

న్యూఢిల్లీ: అసలైన శివసేన తమదేనంటూ ఉద్ధవ్ ఠాక్రే, ఏక్‌నాథ్ షిండే వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు సీజే జస్టిస్ రమణ నిర్ణయం మంగళవారం తీసుకున్నారు. ఈ కేసులో పార్టీ ఫిరాయింపులు, విలీనం, ఎమ్మెల్యేల అనర్హతలకు సంబంధించి పలు రాజ్యాంగపరమైన ప్రశ్నలు ఇమిడి ఉన్నందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ధర్మాసనం ముందు గురువారం కేసును లిస్ట్ చేయాలని ఆదేశించారు. "అసలైన సేన ఎవరిదో, పార్టీ గుర్తు ఎవరికి చెందాలో ధర్మాసనం నిర్ణయిస్తుంది. పార్టీ, గుర్తు తమకే చెందాలంటూ షిండే వర్గం పెట్టుకున్న పిటిషన్‌పై కేంద్ర ఎన్నికల సంఘం అప్పటిదాకా ఏ నిర్ణయమూ తీసుకోవద్దు" అని పేర్కొన్నారు.

ముగ్గురు ఐఏఎఫ్ అధికారులపై వేటు

న్యూఢిల్లీ: మార్చి 9వ తేదీన బ్రహ్మోస్ క్షిపణి ఒకటి పొరపాటున దూసుకెళ్లి పాకిస్తాన్ భూభాగంలో పడిపోయిన ఘటనకు బాధ్యులైన ముగ్గురు భారత వైమానిక దళం(ఐఏఎఫ్) అధికారులపై వేటు పడింది. తక్షణమే వీరిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. పేర్లు, హోదా వెల్లడించనప్పటికీ ఈ ముగ్గురిలో ఒకరు గ్రూప్ కెప్టెన్ అని సమాచారం. వీరు క్షిపణి వ్యవస్థల నిర్వహణలో నిర్దేశిత ప్రమాణాలను పాటించడంలో నిర్లక్ష్యం వహించినట్లు కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీలో తేలిందని పేర్కొంది. ప్రమాదవశాత్తు చోటుచేసుకున్న ఈ ఘటనపై అప్పట్లో పాక్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

రిటైర్డు సీజేఐకి 6 నెలల ఉచిత వసతి

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు పదవీ విరమణ చేసిన తర్వాత 6 నెలల పాటు అద్దె చెల్లించనవసరం లేని నివాస వసతిని కేంద్రం సమకూర్చనుంది. సుప్రీంకోర్టు జడ్జీలకు పదవీ విరమణ చేసిన నాటి నుంచి ఏడాదిపాటు 24 గంటల వ్యక్తిగత భద్రతా సౌకర్యం ఏర్పాటు చేయనుంది. వీరికి డ్రైవర్ సౌకర్యం, సెక్రటేరియల్ అసిస్టెంట్‌ను పొడిగించనుంది. న్యాయశాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సవరించిన నిబంధనలతో ఈ మేరకు మంగళవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. 'సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి, లేదా న్యాయమూర్తులు విమానాశ్రయాల్లోని లాంజ్‌లలో ప్రోటోకాల్ ప్రకారం గౌరవ మర్యాదలు అందుతాయి. వీరి వాహన డ్రైవర్‌కు ఇతర ఉద్యోగులకు మాదిరిగా పూర్తి వేతనం, ఇతర అలవెన్సులను సుప్రీంకోర్టు/హైకోర్టు నిధుల నుంచి చెల్లిస్తారు. వీరికి కేటాయించే సెక్రటేరియల్ అసిస్టెంట్ స్థాయి సుప్రీంకోర్టు బ్రాంచ్ ఆఫీసర్‌తో సమానంగా ఉంటుంది. రిటైర్డు ప్రధాన న్యాయమూర్తి/ న్యాయమూర్తులకు వ్యక్తిగత భద్రతతోపాటు వీరి నివాసాలకు ఏడాదిపాటు పూర్తి స్థాయిలో భద్రత సమకూరుస్తారు. రిటైర్డు సీజేఐకి ఢిల్లీలో ఉచిత టైప్–7 భవన వసతిని పదవీ విరమణ చేసిన నాటి నుంచి ఆరు నెలల పాటు కల్పిస్తారు. ఇటీవల జరిగిన ముఖ్యమంత్రులు, ప్రధాన న్యాయమూర్తుల సదస్సు సందర్భంగా సంబంధించిన పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయని అధికార వర్గాలు తెలిపాయి.

సాక్షి 7
శ్రీకాకుళం । బుధవార । ఆగస్టు । 24 । 2022 । www.sakshi.com

కాకినాడ జీజీహెచ్‌లో శిశువుకు పునర్జన్మ



మాట్లాడుతున్న డాక్టర్ హరి విజయకుమార్

కాకినాడ క్రైం: ప్రాణాపాయంతో పుట్టిన ఓ ఆడ శిశువుకు కాకినాడ జీజీహెచ్ చంటి పిల్లల వైద్యులు ప్రాణం పోసి పునర్జన్మనిచ్చారు. ఈ వివరాలను కాకినాడ జిల్లా కాకినాడ జీజీహెచ్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ హరి విజయకుమార్ మంగళవారం ఆసుపత్రిలోని పీడియాట్రిక్ లెక్చర్ గ్యాలరీలో విలేకరులకు చెప్పారు. రాజవొమ్మంగి మండలం దూసరపాముకి చెందిన కలింకుంట మంగ, అప్పారావు దంపతులకు కుమార్తె(4), కుమారుడు(3) ఉన్నారు. ఈ ఏడాది మే 23న మంగ రాజవొమ్మంగి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మూడో సంతానంగా మరో ఆడబిడ్డను ప్రసవించింది. శిశువు బరువు 800 గ్రాములే ఉంది. శిశువులో చలనం లేకపోవడం, తక్కువ బరువు ఉండటంతో శిశువు ప్రాణాలు నిలవడం అసాధ్యమని వైద్యులు చెప్పారు. చివరి ప్రయత్నంగా కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో శిశువును, మంగను తీసుకొని అప్పారావు కాకినాడ జీజీహెచ్‌కు అదే రోజు వచ్చాడు. వైద్యులు పరీక్షించి శిశువు ప్రాణాపాయంతో ఉందని నిర్ధారించి ఎన్‌బీసీలో ఉంచి వెంటిలేటర్ అనుసంధానం చేశారు. చిన్నారికి 3 యూనిట్ల రక్తాన్ని ఎక్కించారు. వైద్యులు నిరంతరాయంగా శిశువు ఆరోగ్యాన్ని 3 నెలల పాటు సమీక్షించారు. దీంతో శిశువు ప్రాణాపాయం నుంచి బయటపడింది. వివిధ పరీక్షల ద్వారా పూర్తి ఆరోగ్యంగా ఉందని నిర్ధారించుకున్న వైద్యులు మంగళవారం శిశువును డిశ్చార్జి చేశారు. చిన్నారికి వైద్య సేవలందించిన వారిలో చంటిపిల్లల విభాగాధిపతి డాక్టర్ ఎంఎస్ రాజు, ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిమ, డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, డాక్టర్ కీర్తి, డాక్టర్ సత్యకుమారి, డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ సింధు ఉన్నారు.

పర్యాటక భూములకు డిజిటల్ ఆల్బమ్

- విశాఖ జిల్లాలో నూతన విధానానికి టూరిజం అధికారుల ప్రణాళికలు
- ప్రాంతాల వారీగా ఫొటోలు, రోడ్ మ్యాప్ పొందుపరిచేలా ఏర్పాటు
- జిల్లాలోని 475.51 ఎకరాల పర్యాటక భూములకు డిజిటలైజేషన్



సాక్షి, విశాఖపట్నం: పర్యాటక రాజధానిగా భాసిల్లుతూ.. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా అడుగులు వేస్తున్న విశాఖలో టూరిజం ప్రాజెక్టులకు బోలెడు అవకాశాలున్నాయి. కొత్త టూరిజం పాలసీతో నవ్య పథంలో పర్యాటకాన్ని పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో టూరిజం శాఖకు చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలకు ఉపక్రమిస్తోంది. సరికొత్త ప్రాజెక్టులతో విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు భూములను కాపాడుకునేలా అడుగులు వేస్తోంది. జిల్లా వ్యాప్తంగా తమకు చెందిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి.. వాటి ప్రస్తుత స్థితి ఎలా ఉంది? తదితర అంశాల కోసం రెవెన్యూ రికార్డులు పరిశీలించిన పర్యాటకశాఖ అధికారులు.. మొత్తం భూముల వివరాలను నమోదు చేసుకున్నారు. వీటిని పరిరక్షించేందుకు టెక్నాలజీని వినియోగించుకుంటూ డిజిటల్ ఆల్బమ్ రూపకల్పనకు సిద్ధమవుతున్నారు.

ప్రతి సమాచారం ఉండేలా..

జిల్లాలో పర్యాటక శాఖకు మొత్తం 656.43 ఎకరాలుండగా.. ఇందులో ఇప్పటికే 120.41 ఎకరాలను పలు ప్రాజెక్టులకు కేటాయించారు. మిగిలిన 475.51 ఎకరాలకు సంబంధించిన వివరాలతో డిజిటల్ ఇంటిగ్రేటెడ్ ఆల్బమ్ రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే జిల్లా పర్యాటక శాఖ అధికారులు టూరిజం ఎండీ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లగా.. ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో.. దానికి సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఏ భూమి ఎక్కడ ఉంది.. దాని ప్రస్తుత స్థితి ఫొటోలు, గూగుల్ ఇమేజ్, ఆ స్థలం ఏ ప్రాంతంలో ఉందో తెలిపే గూగుల్ మ్యాప్‌తో పాటు రెవెన్యూ రికార్డులకు సంబంధించిన వివరాలు ఈ ఆల్బమ్‌లో ఉంటాయి. అదేవిధంగా.. సదరు స్థలానికి సంబంధించి ఏమైనా కోర్టు సమస్యలు, ఆక్రమణలు ఇతర సమస్యలున్నాయా అనే వివరాలను సైతం ఇందులో పొందుపరచనున్నారు. దీనివల్ల పారదర్శకత ఉంటుందని పర్యాటక శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా సమగ్ర వివరాలతో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఆల్బమ్‌ను తయారు చేస్తే.. భవిష్యత్తులో టూరిజంకి సంబంధించిన భూములు ఎక్కడ ఉన్నాయి.. ప్రస్తుతం దాని స్థితి ఏమిటనే వివరాల్ని సులువుగా ఇన్వెస్టర్లకు తెలియజేసేందుకు వీలవుతుందని భావిస్తున్నారు. డిజిటల్ ఆల్బమ్ పూర్తయిన తర్వాత.. దాంట్లో అదనంగా.. భూములకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ కూడా జతపరిచే ఆలోచన చేస్తున్నట్లు పర్యాటక శాఖ అధికారులు చెబుతున్నారు.

రిఫర్.నెం. 2267/ 2022/G2 dt.22.08.2022 — కలెక్టరు వారి కార్యాలయం, విజయనగరం.

(తేది.29.11.2019 గల రెవిన్యూ (ఎల్.ఏ) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.487 కు అనుబంధం)

ఫారం-సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(6/12 వ నియమం చూడండి)
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
విజయనగరం జిల్లా

క్రింది చూపిన విధముగా, ప్రజా ప్రయోజనార్థం అనగా కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయము నిర్మాణం కొరకు మెంటాడ మండలం చినమేడపల్లి గ్రామము లో ఎ.50.59 సెంట్లు భూమి అవసరమని ఈ జిల్లా కలెక్టరు / అధీకృత అధికారి భావించు చున్నారు.

షెడ్యూలు

మండలం: మెంటాడ — గ్రామం: చినమేడపల్లి

వ.సం	సర్వే నం	మొత్తం విస్తీర్ణం	భూ సేకరణ చేసిన విస్తీర్ణం	వర్గీకరణ	భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా		సరిహద్దులు: ఉత్తరం	దక్షిణ	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
	'2-1'	1.71	1.71	డై. పుం.	వారాది సింహాచలం(సూరయ్య)	సంగిరెడ్డి చిన్నాలమ్మ(అప్పలనాయుడు)	1'	2-2'	2-2'	వి.సం. రేగ	టేకు-27 మామిడి-31 జీడి-2 వేప-5
					వారాది చిన్నమ్మ(రాములు)	వారాది ఎల్లమ్మ (లేటు అప్పయ్య)					టేకు-30 మామిడి-30 జీడి-1
					వారాది గోవిందనాయుడు(రాములు)	వారాది కృష్ణ (లేటు రాములు)					టేకు-10 జీడి-56 వేప-15
					వారాది అప్పయ్య(సూరయ్య)	గొర్లె రాములమ్మ(అప్పలనాయుడు)					టేకు-110 జీడి-82 వేప -30
	'2-4'	0.32	0.32	డై. పుం.	వారాది సింహాచలం(సూరయ్య)	వారాది కృష్ణ (లేటు రాములు)	1'	2-2'	2-5'	2-2'	జీడి-28 వేప-7
					వారాది చిన్నమ్మ(రాములు)	వారాది సూరినాయుడు (గోవిందనాయుడు)					జీడి-40 వేప-9
					వారాది గోవిందనాయుడు(రాములు)	వారాది గోవిందనాయుడు(రాములు)					
					వారాది అప్పయ్య(సూరయ్య)	వారాది అప్పయ్య(సూరయ్య)					
	'2-5'	0.19	0.19	డై. పుం.	లోకవరపు అప్పయ్యమ్మ(లేట్ అప్పలనాయుడు)	లోకవరపు అప్పయ్యమ్మ(లేట్ అప్పలనాయుడు)	1'	2-2'	2-2'	2-5'	
	'2-6'	1.36	1.36	డై. పుం.	తంగుడు రాము(లేటు సింహాచలం)	తంగుడు రాము(లేటు సింహాచలం)	2-2'	10-1'	10-1'	2-7', 2-8	
					తంగుడు కృష్ణమ్మ(లేటు సింహాచలం)	తంగుడు కృష్ణమ్మ(లేటు సింహాచలం)					
					తంగుడు అప్పలనాయుడు(లేటు సింహాచలం)	తంగుడు అప్పలనాయుడు(లేటు సింహాచలం)					
	'2-7'	0.09	0.09	డై. పుం.	వగరు రాముడు(లేటు రామస్వామి)	వగరు రాముడు(లేటు రామస్వామి)	2-2'	2-8,2-9	2-6'	2-2'	
	'2-8'	0.72	0.72	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	2-7'	2-12',10-1	2-6,10-1'	2-9',2-10	
	2-9'	0.62	0.62	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	2-7'	2-8, 2-10	2-8'	2-2'	
	'2-10'	0.41	0.41	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	2-9'	2-11,2-12	2-8'	2-2'	
	'2-11'	0.37	0.37	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	2-10'	3-2'	2-12'	2-2'	
	'2-12'	0.47	0.47	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	2-8, 2-10	2-2'	10-1'	2-11'	
	'3-2'	0.76	0.76	డై. పుం.	మారిరెడ్డి శ్రీరాము(లేట్ సింహాచలం)	లోచర్ల బంగారమ్మ	2-11, 2-12	3-3'	3-10'	3-1'	
					మారిరెడ్డి సత్యం(లేట్ సింహాచలం)	మారిరెడ్డి సత్యం(లేట్ సింహాచలం)					
					మారిరెడ్డి చంద్రమ్మ(లేట్ అప్పారావు)	మారిరెడ్డి చంద్రమ్మ(లేట్ అప్పారావు)					
	'3-3'	0.72	0.72	డై. పుం.	మారిరెడ్డి సత్యం(లేటు చిన్నయ్య)	లావేటి బంగారమ్మ	3-2'	3-4'	3-10'	3-1'	టేకు-2 మామిడి-4 జీడి-10
					పెదరెడ్డి అప్పియ్యమ్మ(అప్పడు)						
	'3-4'	0.91	0.91	డై. పుం.	మారిరెడ్డి అప్పలనాయుడు(లేటు రాముడు)	లావేటి బంగారమ్మ	3-3'	3-5'	3-10'	3-1'	టేకు-4 జీడి-10
	'3-5'	0.06	0.06	డై. పుం.	మారిరెడ్డి అప్పన్న	అంబటి బంగారమ్మ	3-4	3-6	3-10	వి.సం. కుంటిన వలస	
	'3-6'	0.06	0.06	డై. పుం.	మారిరెడ్డి సత్యం(లేటు చిన్నయ్య)	మారిరెడ్డి సత్యం(లేటు చిన్నయ్య)	3-5	3-7, 3-9	3-10	వి.సం. కుంటిన వలస	జీడి-2
	'3-7'	0.03	0.03	డై. పుం.	మారిరెడ్డి సత్యం(చిన్నంనాయుడు)	మారిరెడ్డి సత్యం(చిన్నంనాయుడు)	3-6	3-8	3-9	వి.సం. కుంటిన వలస	జీడి-2
	'3-8'	0.04	0.04	డై. పుం.	యల్ల తిరుపతి(మల్లేసు)	యల్ల తిరుపతి(మల్లేసు)	3-7	3-9	3-9	వి.సం. కుంటిన వలస	జీడి-4
	'3-9'	0.15	0.15	డై. పుం.	మారిరెడ్డి అప్పన్న	మారిరెడ్డి అప్పన్న	3-6	3-10	3-10	3-73-8	మామిడి -2 జీడి-15 వేప-2
	'3-11'	0.31	0.31	డై. పుం.	మారిరెడ్డి అప్పలనాయుడు(లేటు రాముడు)	మారిరెడ్డి అప్పలనాయుడు(లేటు రాముడు)	3-10	3-12	9-1	3-10	జీడి-10
	'3-12'	0.37	0.37	డై. పుం.	మారిరెడ్డి సత్యం(లేటు చిన్నయ్య)	మారిరెడ్డి సత్యం(లేటు చిన్నయ్య)	3-11	3-13	9-1	3-10	జీడి-10 వేప-1
					పెదరెడ్డి అప్పియ్యమ్మ(అప్పడు)	పెదరెడ్డి అప్పియ్యమ్మ(అప్పడు)					వేప-1 జీడి-10
	3-13'	0.44	0.44	డై. పుం.	మారిరెడ్డి శ్రీరాము(లేట్ సింహాచలం)	మారిరెడ్డి శ్రీరాము(లేట్ సింహాచలం)	3-12	3-14	9-1	3-10, 3-16	వేప-1 జీడి-3
					మారిరెడ్డి సత్యం(లేట్ సింహాచలం)	మారిరెడ్డి సత్యం(లేట్ సింహాచలం)					వేప-1 జీడి-2
					మారిరెడ్డి చంద్రమ్మ(లేట్ అప్పారావు)	మారిరెడ్డి చంద్రమ్మ(లేట్ అప్పారావు)					జీడి-9 వేప-1
	'3-14'	0.16	0.16	డై. పుం.	లోచర్ల పాపయ్య(లేటుబంగారి)	లోచర్ల కనకమ్మ(లేటు పాపయ్య)	3-13	3-15	9-1	3-16	టేకు-12 మామిడి-8 జీడి-10
	'3-15'	0.15	0.15	డై. పుం.	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	తామాడ ముత్యాలమ్మ	3-14	3-22	9-1	3-16	మామిడి -2 జీడి-2
	'3-16'	0.13	0.13	డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లావేటి బంగారమ్మ(రాజు)	3-13	3-17	3-13,3-14,3-15,3-22,3-21	3-10	జీడి -10
	3-17'	0.11	0.11	డై. పుం.	అలుగోలు పోలినాయుడు(అప్పారావు)	అలుగోలు పోలినాయుడు(అప్పారావు)	3-16	3-20	3-21	3-10,3-18,3-19	
				డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లావేటి బంగారమ్మ(రాజు)					జీడి -2
	'3-18'	0.04	0.04	డై. పుం.	అంబటి రాము(లేట్ అప్పన్న)	అంబటి రాము(లేట్ అప్పన్న)	3-10,3-17	3-17	3-17	3-19	
	3-19	0.05	0.05	డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లావేటి బంగారమ్మ(రాజు)	3-18	3-20	3-173-18	3-10	జీడి -2
	'3-20'	0.10	0.10	డై. పుం.	అంబటి రాము(లేట్ అప్పన్న)	అంబటి బంగారమ్మ	3-17,3-19	4-1,4-2,4-6	3-21,3-24	3-10	
	'3-21'	0.10	0.10	డై. పుం.	కిల్ల వెంకటరావు(పెంటయ్య)	కిల్ల వెంకటరావు(పెంటయ్య)	3-22	3-24	3-23	3-14,3-17,3-20	టేకు-6 జీడి-5
	'3-22'	0.10	0.10	డై. పుం.	తామాడ పాపాలు(శీతయ్య)	తామాడ అంకమ్మ(లేటు పాపాలు)	3-15	3-21,3-23	9-1	3-16	మామిడి -3
	'3-23'	0.05	0.05	డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లోచర్ల బుద్దయ్య	3-22	3-24	9-1	3-21	
	'3-24'	0.08	0.08	డై. పుం.	తామాడ రాములు(లేటు సన్యాసి)	తామాడ పెంటయ్య	3-21,3-23	4-7	9-1	3-20	టేకు-6 మామిడి-6
	'4-1'	0.08	0.08	డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లావేటి బంగారమ్మ(రాజు)	3-20	4-2	4-2	వి.సం. కుంటిన వలస	
	'4-2'	0.27	0.27	డై. పుం.	అంబటి రాము(లేట్ అప్పన్న)	అంబటి రాము(లేట్ అప్పన్న)	3-20	4-3, 4-4, వి.సం. కుంటిన వలస	4-6,4-9'4-10,4-3,4-4	వి.సం. కుంటిన వలస	
	'4-3'	0.06	0.06	డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లావేటి బంగారమ్మ(రాజు)	4-2,4-4	వి.సం. కుంటిన వలస	4-4	4-2	
	'4-4'	0.15	0.15	డై. పుం.	లోచర్ల బంగారమ్మ(లేటు బుద్దయ్య)	లోచర్ల బంగారమ్మ(లేటు బుద్దయ్య)	4-2	4-3,4-5, వి.సం. కుంటిన వలస	4-5,4-10,4-11	4-2,4-3	
	'4-5'	0.08	0.08	డై. పుం.	అంబటి రాము(లేట్ అప్పన్న)	అంబటి రాము(లేట్ అప్పన్న)	4-4	4-14,వి.సం. కుంటిన వలస	4-11,4-12	4-4	
	'4-6'	0.08	0.08	డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లావేటి బంగారమ్మ(రాజు)	3-20	4-2	4-7,4-8,4-9	4-2	
	'4-7'	0.16	0.16	డై. పుం.	లోచర్ల బంగారమ్మ(లేటు బుద్దయ్య)	కిల్ల వెంకటరావు(పెంటయ్య)	3-24	4-8	9-1	4-6	టేకు-10 మామిడి-2 జీడి-5 వేప-6
	'4-8'	0.14	0.14	డై. పుం.	కిల్ల వెంకటరావు(పెంటయ్య)	లోచర్ల బంగారమ్మ(లేటు బుద్దయ్య)	4-7	4-9	9-1	4-2,4-6	
	'4-9'	0.16	0.16	డై. పుం.	తామాడ పాపాలు(శీతయ్య)	తామాడ అంకమ్మ(లేటు పాపాలు)	4-8	4-10	9-1	4-2,4-6	టేకు-11 మామిడి-1
	'4-10'	0.17	0.17	డై. పుం.	లోచర్ల అప్పలమ్మ(లేటు ఎల్లయ్య)	లోచర్ల అప్పలమ్మ(లేటు ఎల్లయ్య)	4-9	4-11	8-1	4-2,4-4	
						లోచర్ల సింహాచలం					టేకు-30 మామిడి-5
						లోచర్ల అప్పారావు					టేకు-15 జీడి-5
	'4-11'	0.16	0.16	డై. పుం.	తామాడ సింహాచలం(లేటు చంద్రయ్య)	తామాడ సింహాచలం(లేటు చంద్రయ్య)	4-10	4-12	8-1	4-4,4-5	
	'4-12'	0.10	0.10	డై. పుం.	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	4-11	4-13,4-14,8-1	8-1	4-5	టేకు-25 మామిడి-15
	'4-13'	0.12	0.12	డై. పుం.	కిల్ల వెంకటరావు(పెంటయ్య)	లోచర్ల అప్పన్న	4-12	4-15	8-1	4-14	జీడి-9 వేప-1
	'4-14'	0.10	0.10	డై. పుం.	లావేటి బంగారమ్మ(రాజు)	లోచర్ల అప్పారావు (లేటు బుద్దయ్య)	4-5,4-12	4-15	4-13	వి.సం. కుంటిన వలస	టేకు-4
	'4-15'	0.12	0.12	డై. పుం.	తామాడ శీతయ్య(లేటు రాములు)	తామాడ శీతయ్య(లేటు రాములు)	4-13,4-14	4-16	8-1	వి.సం. కుంటిన వలస	టేకు-265
	'4-16'	0.12	0.12	డై. పుం.	తామాడ పాపాలు(శీతయ్య)	తామాడ పాపాలు(శీతయ్య)	4-15	4-17,4-18	8-1	వి.సం. కుంటిన వలస	టేకు-30 మామిడి-10 జీడి-1
	'4-17'	0.12	0.12	డై. పుం.	తామాడ సింహాచలం(లేటు చంద్రయ్య)	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	4-16	4-20	8-1	4-18,4-19	టేకు -10 మామిడి-5
	'4-18'	0.12	0.12	డై. పుం.	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	4-16	4-19	4-17	వి.సం. కుంటిన వలస	టేకు -10 మామిడి-5
	'4-19'	0.12	0.12	డై. పుం.	తామాడ ముత్యాలమ్మ(లేటు పాపాలు)	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	4-18	4-21,4-23	4-17,4-20	వి.సం. కుంటిన వలస	టేకు -10 మామిడి-5
	'4-20'	0.10	0.10	డై. పుం.	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	తామాడ ముత్యాలమ్మ(లేట్ సింహాచలం)	4-17	4-21	8-1	4-19	టేకు -10 మామిడి-5
	'4-21'	0.12	0.12	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-19,4-20	4-22,4-28	8-1	4-22,4-23	టేకు -10 మామిడి-5 జీడి-6 వేప-3 తాటి-5
	'4-22'	0.04	0.04	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-21	4-28	4-21	4-23	టేకు -15 మామిడి-12
	'4-23'	0.10	0.10	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-19	4-28,4-24	4-21,4-22	4-25, వి.సం. కుంటిన వలస	టేకు -9 మామిడి-3
	'4-24'	0.05	0.05	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-23	4-28	4-23	4-25	టేకు -8 మామిడి-4
	'4-25'	0.01	0.01	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	V.No. Kuntinavalasa	4-26	4-23,4-24	వి.సం. కుంటిన వలస	టేకు -11 మామిడి-13 తాటి-5
	'4-26'	0.05	0.05	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-25	4-27	4-24,4-28	వి.సం. కుంటిన వలస	టేకు -11 మామిడి-11
	'4-27'	0.06	0.06	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-26	4-35	4-28,4-33	వి.సం. కుంటిన వలస	టేకు -13 మామిడి-10
	'4-28'	0.63	0.63	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-21,4-22,4-23,4-24	4-33,4-30	8-1	4-26,4-27	టేకు -21 మామిడి-10 జీడి-2
	'4-29'	0.16	0.16	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-28	4-28	4-28	4-28	టేకు -20 మామిడి-10 తాటి -5
	'4-30'	0.14	0.14	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-28	4-31	8-1	4-33	టేకు -10 మామిడి-7
	'4-31'	0.12	0.12	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-30	4-41	8-1	4-32	టేకు -5 మామిడి-6
	'4-32'	0.05	0.05	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-33	4-40,4-41	4-31	4-34	టేకు -6 మామిడి-4
	'4-33'	0.08	0.08	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-28	4-32,4-34	4-30	4-27,4-35	టేకు -3 మామిడి-6
	'4-34'	0.13	0.13	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-33	4-39,4-40	4-32	4-35	టేకు -8 మామిడి-5 తాటి-5
	'4-35'	0.02	0.02	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-27	4-36	4-33,4-34,4-39	వి.సం. కుంటిన వలస	టేకు -7 మామిడి-9
	'4-36'	0.03	0.03	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-35	4-37	4-39,4-38	వి.సం. కుంటిన వలస	టేకు -6 మామిడి-6
	'4-37'	0.03	0.03	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-36	4-52	4-38,4-51,4-52	వి.సం. కుంటిన వలస	మామిడి -3
	'4-38'	0.29	0.29	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-39,4-40	4-51	4-42	4-36,4-37	టేకు -15 మామిడి-9 తాటి -5
	'4-39'	0.10	0.10	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-34	4-38	4-40	4-35,4-36	టేకు -8 మామిడి-5
	'4-40'	0.10	0.10	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-32,4-34	4-38	4-41,4-42	4-39	టేకు -11 మామిడి-12
	'4-41'	0.05	0.05	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-31,4-32	4-42	8-1	4-40	టేకు -12 మామిడి-10 జీడి-1
	'4-42'	0.29	0.29	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-41	4-43,4-44,4-45,4-51	8-1,4-41	4-40,4-38	టేకు -7 మామిడి-5 తాటి-5
	'4-43'	0.03	0.03	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-42	4-46	8-1	4-44	మామిడి -19
	'4-44'	0.03	0.03	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-42	4-46	4-43	4-45	టేకు -8 మామిడి-18
	'4-45'	0.02	0.02	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-42	4-46	4-44	4-51	టేకు -6 మామిడి-14
	'4-46'	0.12	0.12	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-43,4-44,4-45	4-56	8-1	4-47	టేకు -8 మామిడి-10 జీడి-1
	'4-47'	0.10	0.10	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-51	4-56	4-46	4-48	టేకు -10 మామిడి-11
	'4-48'	0.10	0.10	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-51	4-56	4-47	4-49	టేకు -11 మామిడి-6
	'4-49'	0.07	0.07	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-51	4-56	4-48	4-50	టేకు -2 మామిడి-11
	'4-50'	0.10	0.10	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-51	4-56	4-49	4-55	టేకు -12 మామిడి-5
	'4-51'	0.22	0.22	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-38,4-42	4-47,4-48,4-49,4-50,4-52,4-53,4-55	4-45	4-37	టేకు -10 మామిడి-9
	'4-52'	0.04	0.04	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-37,4-51	4-54	4-53	4-37, వి.సం. కుంటిన వలస	టేకు -15 మామిడి-4
	'4-53'	0.04	0.04	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-51	4-54	4-55	4-52	టేకు -6 మామిడి-7
	'4-54'	0.14	0.14	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-52,4-53	వి.సం. కుంటిన వలస	4-55	వి.సం. కుంటిన వలస	టేకు -6 మామిడి-8
	'4-55'	0.17	0.17	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-51	వి.సం. కుంటిన వలస	4-50,4-56	4-53,4-54	టేకు -11 మామిడి-8
	'4-56'	0.45	0.45	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-46,4-47,4-48,4-49,4-50	4-57, వి.సం. కుంటిన వలస	4-57,8-1	4-55	టేకు -30 మామిడి-9 వేప-9
	'4-57'	0.17	0.17	డై. పుం.	మారేటి లక్ష్మి(సత్యం)	మారేటి లక్ష్మి(సత్యం)	4-56	5-1	8-1	4-56	టేకు -5 మామిడి-8
	7-8p'	0.77	0.77	డై. పుం.	మారిరెడ్డి రాములు(అప్పడు)	మారిరెడ్డి రాములు(అప్పడు)	7-9	7-8p	7-11p,7-12p	7-4	టేకు -110 మామిడి-64 జీడి-2 వేప-8
	7-10'	1.23	1.23	డై. పుం.	పెదరెడ్డి అప్పారావు(సింహాద్రి)	పెదరెడ్డి అప్పారావు(సింహాద్రి)	13-23	7-11	18-1	7-47-9	టేకు -85 మామిడి-13 జీడి-8 తాటి -11
					రావాడ శ్రీదేవి(సత్యనారాయణ)	పెదరెడ్డి లక్ష్మి (లేట్ అప్పలరాం)					టేకు -39 మామిడి-10
					సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)					
	7-11p'	0.35	0.35	డై. పుం.	పెదరెడ్డి అప్పారావు(సింహాద్రి)	పెదరెడ్డి అప్పారావు(సింహాద్రి)	7-10	7-11p,7-12	18-1	7-9,7-8p	టేకు -15 మామిడి-14 జీడి-2
	7-12p	0.03	0.03	డై. పుం.	పెదరెడ్డి అప్పారావు(లేట్ సింహాచలం)	పెదరెడ్డి అప్పారావు(సింహాద్రి)	7-11	7-12p	18-1	7-8p	తాటి-5
	'9-7'	0.89	0.89	డై. పుం.	మారేటి సత్య (రాములు)	మారేటి సత్య (రాములు)	9-5	9-8	9-9	9-3	
					పెదబార్ల తాతు (లేట్ రాదయ్య)	పెదబార్ల తాతు (లేట్ రాదయ్య)					
	'9-8'	0.61	0.61	డై. పుం.	మారేటి సత్య (రాములు)	మారేటి సత్య (రాములు)	9-7	8-3	9-10	9-3	
	'9-9'	0.69	0.69	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	9-5	9-10	12-1	9-7,9-8	
	'9-10'	0.66	0.66	డై. పుం.	లావేటి రాముడు (గురువులు)	లావేటి రాముడు (గురువులు)	9-9	8-11	12-1	9-8,8-10	
	'12-2'	0.51	0.51	డై. పుం.	వల్లూరి వరహాలమ్మ(లేటు చిన్నయ్యలింగం)	వల్లూరి వరహాలమ్మ(లేటు చిన్నయ్యలింగం)	11-2	12-3,12-4	12-7	12-1	
	12-3	0.42	0.42	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	12-1,12-2	12-5	12-4,12-5	12-1	
					సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)					
	'12-4'	0.26	0.26	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున	12-2	12-5	12-7	12-3	
	'12-5'	0.75	0.75	డై. పుం.	పైల రాము(లేటు ఆదమయ్య)	పైల రాము(లేటు ఆదమయ్య)	12-3,12-4	12-6,12-1	12-6,12-7	12-1,12-3	
	'12-6'	0.51	0.51	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	12-5	12-1	12-7	12-5	
	'12-10'	0.76	0.76	డై. పుం.	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున(w సత్యశేఖర్ vజమనారా)	13-21	7-4	13-22	12-9	
	13-2'	0.15	0.15	డై. పుం.	జంగం రాములు	కొమ్మెల సన్యాసిరావు	11-2	13-3	14-1	11-2	మామిడి-10
	'13-3'	0.14	0.14	డై. పుం.	మంతెల సూరమ్మ (లేట్ లక్ష్మి)	కొమ్మెల సన్యాసిరావు	13-2	13-4	14-1	11-2	టేకు-10 మామిడి-10
	'13-4'	0.37	0.37	డై. పుం.	దరిమిరెడ్డి సన్యాసమ్మ (చినరాము)	దరిమిరెడ్డి సన్యాసమ్మ (చినరాము)	13-3	13-5	14-1,13-1	13-1	మామిడి -13
	'13-5'	0.19	0.19	డై. పుం.	దొడ్డి అప్పలస్వామి (లేటు రాములు)	దొడ్డి అప్పలస్వామి (లేటు రాములు)	13-4	13-1	13-1	13-1	మామిడి -11 జీడి-5
	'13-6'	0.10	0.10	డై. పుం.	పైల సోములు (లేటు రామయ్య)	పైల సోములు (లేటు రామయ్య)	14-2	13-7	13-7	13-1	మామిడి -4 జీడి-1
	'13-7'	0.29	0.29	డై. పుం.		పైల అసిరమ్మ (బుద్దయ్య)	14-2	13-18	13-8	13-1	మామిడి -6 జీడి-9
	'13-8'	0.26	0.26	డై. పుం.	పైలా పైడితల్లి (లేట్ సింహాచలం)	పైలా పైడితల్లి (లేట్ సింహాచలం)	14-4	13-18	13-9	13-7	
	'13-18'	0.58	0.58	డై. పుం.	పైల సోములు(లేటు రామయ్య)	పైల సోములు (లేటు రామయ్య)	13-7,13-8	13-19	13-9	13-1,13-19	మామిడి -10 జీడి-5 వేప-10
						పైలా పైడితల్లి (లేట్ సింహాచలం)					మామిడి-8
	'13-19'	0.44	0.44	డై. పుం.	మారిరెడ్డి రాములు(అప్పడు)	మారిరెడ్డి రాములు(అప్పడు)	13-18,13-1	13-20	13-9	13-1,12-9	టేకు-50
					సమ్మి రియల్టోర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ తరుపున (w సత్యశేఖర్ vజమనారా)	పైల అసిరమ్మ (బుద్దయ్య)					మామిడి-3
	'13-20'	0.49	0.49	డై. పుం.	పైల సోములు (లేటు రామయ్య)	పైల సోములు (లేటు రామయ్య)	13-19	13-21	13-9	12-9	టేకు-2 మామిడి-14 జీడి-1
					శీలంరెడ్డి దుర్గమ్మ (సింహాచలం)	శీలంరెడ్డి దుర్గమ్మ (సింహాచలం)					మామిడి-14
	'13-21'	0.56	0.56	డై. పుం.	పైలా పైడితల్లి (లేట్ సింహాచలం)	పైలా పైడితల్లి (లేట్ సింహాచలం)	13-20	13-22,12-10	13-9	12-9	టేకు-36 వేప-37
	'13-22'	1.18	1.18	డై. పుం.	అలుగోలు పైడిరాజు (అప్పారావు)	అలుగోలు పైడిరాజు (అప్పారావు)	13-21	7-4	13-9	12-10	జీడి-112
					అలుగోలు పోలినాయుడు (అప్పారావు)	అలుగోలు పోలినాయుడు (అప్పారావు)					
	'14-2'	2.38	2.38	డై. పుం.	దరిమిరెడ్డి సన్యాసమ్మ (చినరాము)	దరిమిరెడ్డి సన్యాసమ్మ (చినరాము)	116-10	13-6,13-7,13-8	14-3,14-4,14-5	14-1	
	'14-3'	0.16	0.16	డై. పుం.	నక్క రామయ్యమ్మ(లేటు రాములునాయుడు)	దరిమిరెడ్డి గోవిందరావు (చినరాము)	14-2	14-4	14-5	14-2	
	'14-4'	0.29	0.29	డై. పుం.	నక్క రామయ్యమ్మ(లేటు రాములునాయుడు)		14-3	13-8	14-5	14-2	
	'14-6'	2.01	2.01	డై. పుం.	సంగిరెడ్డి కురమమ్మ(లేటు నారాయణ)	సంగిరెడ్డి కురమమ్మ(లేటు నారాయణ)	116-11	13-10	14-7,14-8,14-9	14-5	
					నాగిరెడ్డి ముసలయ్య	నాగిరెడ్డి ముసలయ్య					

మిగతా 8వ పేజీలో...

జలపాతాలు.. విషాదగాథలు



అనంతగిరి: విశాఖ మన్యంలోని ప్రకృతి రమణీయత పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఇక్కడి సహజసిద్ధ అందాలను ఆస్వాదించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివస్తుంటారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాల్లో జలపాతాలు పొంగిపొర్లుతూ.. కొత్త సోయగాలను సంతరించుకుంటున్నాయి. ఆకాశం నుంచి నేలను తాకుతున్న మబ్బులతో కొత్తందాలు ఆవిష్కృతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మన్యంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న జలపాతాల వద్దకు అధిక సంఖ్యలో పర్యాటకులు చేరుకుంటున్నారు. కొంత మంది సరదాకు ఈతకు దిగి, మరి కొంతమంది ప్రమాదవశాత్తూ జారిపడి, మరికొంత మంది సెల్ఫీలు, ఫొటోలు అంటూ అజాగ్రత్త వ్యవహరిస్తూ.. మృత్యువాతపడుతున్నారు. కన్నవాళ్లకు అంతులేని విషాదాన్ని మిగులుస్తున్నారు. ఆకట్టుకునే జలపాతాలు వెనుక అంతులేని విషాదగాథలెన్నో ఉన్నాయి.

చాపరాయి(డుంబ్రిగుడ)

చాపరాయికి పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుంది. అరకు-పాడేరు ప్రధాన రహదారి అనుకుని ఉండడంతో పాటు అటువైపుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు, పర్యాటకులు చాపరాయి అందాలను తిలకిస్తుంటారు. చాపరాయి వద్ద జరిగిన ప్రమాదాల్లో ఇప్పటివరకు సుమారు 25 మందిపైగా మృత్యువాత పడ్డారు. ఈతకు దిగి ప్రమాదవశాత్తూ సొరంగంలోకి వెళ్లడంతో మృత్యువాత పడేవారు. అధికారులు చొరవ.. టెండర్‌దారుల సహకారంతో సొరంగం రాయిని బ్లాస్టింగ్ చేయడంలో ప్రమాదాలు తప్పాయి. అయినప్పటికీ అప్రమత్తత అవసరం.

గాదిగుమ్మి(కొయ్యూరు)

చూసేందుకు గాదిగుమ్మి జలపాతం అందంగా కనిపిస్తుంది. అందులోకి దిగితే ప్రాణాలకు మీదకు తెచ్చుకున్నట్లే. ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో సుమారు 40 మందిపైగా పర్యాటకులు మృతి చెందారు. దూరం నుంచే జలపాతం అందాలను వీక్షిస్తే ప్రమాదాలు జరగావు.

దాలమ్మతల్లి(సీలేరు)

సీలేరు దాలమ్మతల్లి జలపాతం 100 అడుగులు ఎత్తుల్లోంచి జాలువారుతుంది. గుడి బయట నుంచి జలపాతం తిలకిస్తే ప్రమాదాలు జరగవు. జలపాతం పక్కనున్న కొండ సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు వెళ్లి సుమారు 20పైగా మృత్యువాతపడిన సందర్భాలు ఉన్నాయి. ఏటా ఇద్దరు, ముగ్గురు మృత్యువాతపడుతుంటారు.

దుడుమ(ఆంధ్రా-ఒడిశా సరిహద్దు)

ఆంధ్రా- ఒడిశా సరిహద్దు ప్రాంతమైన దుడుమ జలపాతం సుమారు 2,600 అడుగుల ఎత్తుల్లోంచి పరవళ్లు తొక్కుతుంది. ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో సుమారు ఆరుగురు పర్యాటకులు ప్రమాదవశాత్తూ జారిపడి మృత్యువాత పడ్డారు. హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేసినా.. పర్యాటకులు పెడచెవిన పెడుతున్నారు.



సరియా జలపాతం(అనంతగిరి)

సరియా జలపాతం 2015లో బహ్య ప్రపంచానికి పరిచయం అయింది. ఈ జలపాతం వద్ద జరిగిన ప్రమాదాల్లో ఇప్పటివరకు 20 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఇందులో 15 మందికి పైగా యువతే ఉన్నారు. కొంతమంది అజాగ్రత్త కారణంగా.. మరికొంతమంది ఈత రాక ప్రాణాలు పోగొట్టుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సరియా జలపాతం ఉరకలేస్తూ.. ప్రవహిస్తోంది. ఇక్కడకు అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలోని స్థానికుల సూచనలు, పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను చదివి అవగాహన పెంపొందించుకోవాలి. అప్పుడే ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించవచ్చు.

గుడ్డిగుమ్మి(హుకుంపేట)

హుకుంపేట మండలంలోని తీగలవలస పంచాయతీ జెండాకొండ మార్గమధ్యలో ఉన్న గుడ్డిగుమ్మి జలపాతం బహ్యప్రపంచానికి పరిచయమై ఏడాదే అయింది. ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మత్యువాతపడ్డారు. సరదాగా ఈతకు దిగి ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. వీళ్లంతా హుకుంపేట మండలానికి చెందిన వాళ్లే.



గుడ్డిగుమ్మి జలపాతంలో.. మృతుల కోసం గాలింపు

పొల్లూరు(మోతుగూడెం)

పొల్లూరు జలపాతం సినిమా షూటింగ్‌లకు కేరాఫ్ అడ్రస్. అల్లరి నరేష్ నటించిన దొంగలబండి, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా షూటింగ్‌లు ఇక్కడే జరిగాయి. చూసేందుకు జలపాతం అందంగా కనిపిస్తుంది. ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో సుమారు 30 మందికిపైగా మృత్యువాతపడ్డారు. ప్రమాదవశాత్తూ కొంత మంది, ఈతకు దిగి మరి కొంత మంది మరణించారు.

యువతా.. జాగ్రత్త

జలపాతాలను తిలకించే క్రమంలో యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వాళ్లే దూకుడుగా వ్యవహంచి.. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పోలీసుల హెచ్చరికలను సైతం పెడచెవిన పెట్టి.. ఈత సరదాలు.. సెల్ఫీలు అంటూ అక్కడ పరిస్థితిపై అవగాహన లేక ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కుటుంబానికి కన్నీరు మిగులుస్తున్నారు. కుటుంబం తమపై పెట్టుకున్న ఆశలను తుంచేసి.. తిరిగిరాని లోకాలకు వెళ్తున్నారు. వర్షాలకు రాళ్ల నాచుపట్టి ప్రమాదకరంగా ఉంటాయని.. ప్రస్తుత పరిస్థితుల్లో జలపాతాలకు దూరంగా ఉండడమే మంచిదని అధికారులు, స్థానికులు సూచిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..

- పర్యాటకులు ఎట్టి పరిస్థితిలోనూ జలపాతం కొండలపై ఎక్కడం చేయకూడదు. ఎందుకంటే ఆ బండరాళ్లపై నిరంతరం నీళ్లు ప్రవహిస్తూ ఉండటం ద్వారా అవి నాచుపట్టి ఉంటాయి. వాటిపై జారిపడి పోయే ప్రమాదం ఉంది.
- సెల్ఫీల కోసం జలపాతం లోపల ఉన్నా ఎత్తైన బండలను ఎక్కకూడదు.
- నీళ్లు అధికంగా ప్రవహిస్తున్న ప్రదేశంలో స్నానాలు చేయకూడదు.
- జలపాతాలకు వెళ్తున్న సమయంలో ఆల్కాహాల్‌కు దూరంగా ఉండాలి.
- ఈత వస్తే తప్ప జలపాతంలో దిగడానికి సహసించద్దు.
- వర్షాలు అధికంగా పడుతున్న సమయంలో జలపాతాల వద్దకు వెళ్లకపోవడం మేలు.
- జలపాతాలకు ఒక్కరుగా కాకుండా గుంపులుగానే వెళ్లాలి.

అప్రమత్తంగా ఉండాలి

ప్రస్తుతం జలపాతాల వద్ద ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయి. యువత జలపాతాల వద్దకు వెళుతూ దూకుడుగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. హెచ్చరికలు ఉన్నా పట్టించుకోవడం లేదు. దూరంగా జలపాతాల అందాలు వీక్షించడమే మేలు.

– కరక రాము, ఎస్‌ఐ, అనంతగిరి

బీసీలకు పెద్దపీట వేస్తోన్న సీఎం వైఎస్ జగన్

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): బలహీన వర్గాల వారు పాలితులుగానే కాకుండా పాలకులుగా ఉండాలన్న సీఎం వైఎస్ జగన్ నిర్ణయం దేశానికే ఆదర్శప్రాయమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పార్కులో మంగళవారం బహుజన నాయకుల విగ్రహాల ఆవిష్కరణకు ఆయన హాజరయ్యారు. సంక్షేమ రంగంతో పాటు, సామాజిక న్యాయం కోసం ఈ మూడేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనులు ఈరోజు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాజ్యాధికారం, సంపద, సామాజిక గౌరవంలో ఎవరి జనాభా ప్రకారం వారి వాటా వారికి ఇచ్చిన తొలి సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. స్పీకర్ పదవి బీసీ వర్గానికి, శాసన మండలి చైర్మన్ ఎస్సీ వర్గానికి, రాజ్యసభ సీట్లలో సగానికిపైగా బీసీలకు అప్పగించిన సామాజిక విప్లవకారుడు జగన్ అని కొనియాడారు. పార్లమెంట్‌లో కూడా బీసీలకు 50% రిజర్వేషన్ కోసం బీసీ బిల్లు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ కులాల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు 56 మందిని చైర్మన్లు, 672 మందిని డైరెక్టర్లుగా నియమించిన ఘనత జగన్‌దే అని చెప్పారు. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే అవకాశం ఇచ్చారన్నారు. దేశ చరిత్రలో రాష్ట్ర హోం మంత్రిగా ఎస్సీ మహిళను నియమించడం ఇదే తొలిసారన్నారు. రాజ్యసభలో మొత్తం 9 మంది వైఎస్సార్‌సీపీ సభ్యులుంటే అందులో ఐదుగురు బీసీలేనని చెప్పారు. సచివాలయ ఉద్యోగాల్లోనూ బీసీలకు పెద్ద మొత్తంలో ఉద్యోగాలు వచ్చాయని వివరించారు.

పిల్లల ఆదరణ కరువై తల్లిదండ్రుల ఆత్మహత్య

పక్కింట్లోనే ఉన్నా అమ్మానాన్నలను పట్టించుకోని కుమారులు





మృతులు రంగా చలమయ్య, కోటేశ్వరమ్మ

కొల్లూరు (వేమూరు): ఆసరాగా ఉండాల్సిన పిల్లల ఆదరణ కరువైంది. పక్కపక్కనే ఉంటున్నా కనిపెంచిన కొడుకులు పట్టించుకోవడం లేదు. మూడేళ్లుగా ఒంటరి జీవనం భారంగా మారింది. ఇక బాధపడుతూ బతకలేక ఆ వృద్ధ దంపతులు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. బాపట్ల జిల్లా చిలుమూరు లంక గ్రామంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. చిలుమూరు లంకకు చెందిన రంగా చలమయ్య (80), రంగా కోటేశ్వరమ్మ (76) దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ముగ్గురికి వివాహాలు కాగా, కుమార్తె కర్ణాటక రాష్ట్రంలో ఉంటున్నారు. ఇద్దరు కుమారులు మాత్రం చిలుమూరు లంకలోనే తమ తల్లిదండ్రులు ఇంటికి పక్కనే ఉంటున్నారు. కుమార్తె అప్పుడప్పుడూ వచ్చి తల్లిదండ్రులను చూసి వెళతారు. అదే గ్రామంలో పక్క ఇళ్లలో ఉంటున్న ఇద్దరు కుమారులు మాత్రం తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో మూడేళ్లగా చలమయ్య, కోటేశ్వరమ్మ వేరుగా ఉంటున్నారు. తమకున్న కొద్దిపాటి పొలం కౌలుకు ఇవ్వగా, వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి స్థానికంగా వారికి సాయం చేస్తున్న వ్యక్తి వచ్చి భోజనం పెట్టి వెళ్లారు. మంగళవారం ఉదయం చలమయ్య, కోటేశ్వరమ్మ ఇంటి నుంచి బయటకు రాకపోవడంతో ఇరుగుపొరుగువారు వెళ్లి చూడగా, మంచాలపై విగతజీవులుగా పడి ఉన్నారు. వారి మృతదేహాల వద్ద పురుగుమందు డబ్బా కనిపించింది. దీంతో సోమవారం రాత్రి భోజనం చేసిన అనంతరం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉంటారని భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు చుండూరు సీఐ కళ్యాణ్‌రాజ్, కొల్లూరు ఎస్‌ఐ శామ్యూల్‌రాజీవ్‌కుమార్ వచ్చి ఘటనాస్థలంలో వివరాలు సేకరించారు. చలమయ్య, కోటేశ్వరమ్మ కుమారులు చివరి తమ తల్లిదండ్రుల మృతదేహాలను చూసేందుకు కూడా రాకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. చివరకు పోలీసులు ఒప్పించి ఇద్దరు కుమారులను తమ తల్లిదండ్రుల మృతదేహాల వద్దకు తీసుకువచ్చి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ప్రజారాజ్యంలో పవన్ కల్యాణే నిజమైన కోవర్టు

- 18 సీట్లు అని తెలియగానే చిరంజీవిని వదిలి వెళ్లారు
- చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారిన పవన్
- మాజీ మంత్రి, వెలంపల్లి



మీడియాతో మాట్లాడుతున్న వెలంపల్లి

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ప్రజారాజ్యంలో నిజమైన కోవర్టు నాడు యువరాజ్యం అధ్యక్షుడిగా ఉన్న పవన్ కల్యాణే అని మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలోని 56వ డివిజన్‌లో మంగళవారం నిర్వహించిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ కోవర్టుగా పని చేసి ప్రజారాజ్యం పార్టీ పతనానికి కారణమయ్యారని విమర్శించారు. ప్రజారాజ్యం పార్టీకి 18 సీట్లు మాత్రమే వచ్చాయని, చిరంజీవికి అధికారం రాదని, ఆయన్ని వదిలేసి పవన్ కనిపించకుండాపోయిన విషయం వాస్తవం కాదా... అని ప్రశ్నించారు. చివరి వరకు చిరంజీవితో ఉన్నది తామేనని వెలంపల్లి స్పష్టంచేశారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయవద్దని అప్పుడు పవన్ ఎందుకు చెప్పలేదని నిలదీశారు. ప్రజారాజ్యం పార్టీ విలీనానికి కారణం పవన్‌కల్యాణేనని అన్నారు. చంద్రబాబు చేతిలో పవన్ కల్యాణ్ కీలుబొమ్మగా మారారని విమర్శించారు. పవన్ 20 చోట్ల పోటీ చేసినా గెలవరని, కనీసం ఒక కార్పొరేటర్‌గా కూడా విజయం సాధించలేరని ఎద్దేవాచేశారు. షూటింగ్ గ్యాప్‌లో వచ్చి ఏదో ఒకటి వాగి వెళ్లడం పవన్‌కల్యాణ్‌కు అలవాటుగా మారిందన్నారు. చంద్రబాబు పాలనలో పశ్చిమ నియోజకవర్గాన్ని, విజయవాడను నిర్లక్ష్యం చేశారన్నారు. కేశినేని నాని తన నియోజకవర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు. నాని ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియడం లేదన్నారు.

పులి మళ్లీ వచ్చింది!

రెండో రోజు వచ్చి ఆవు కళేబరాన్ని లాక్కువెళ్లిన పులి

మెరకముడిదాం: మండలంలోని పులిగుమ్మి గ్రామ సమీపంలోని తోటలోకి పులి మళ్లీ వచ్చింది. గ్రామ సమీపంలోని తోటలో ఆదివారం అర్ధరాత్రి వదిలి వెళ్లిన ఆవు సగభాగం కళేబరాన్ని పులి మళ్లీ వచ్చి లాక్కువెళ్లినట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. స్థానిక అధికారుల సమాచారం మేరకు గుంటూరు నుంచి వచ్చిన ప్రిన్సిపల్ కన్జర్వేటర్ ఆఫ్ వైల్డ్ యానిమల్స్ శాంతిప్రియపాండే, పార్వతీపురం డివిజనల్ ఫారెస్ట్ అధికారి వెంకటేష్ మంగళవారం వచ్చి పులి సంచరించిన ప్రదేశాలను పరిశీలించారు. పులి జాడ తెలుసుకునేందుకు అటవీశాఖ అధికారులు సోమవారం ఏర్పాటు చేసిన ఐదు సీసీ కెమెరాల్లో పులి వచ్చిన ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. సీసీ ఫుటేజీని గుంటూరులోని ల్యాబ్‌కు పంపించి పులి చారల ఆధారంగా ఏ ప్రాంతానికి చెందినది, ఎలా వచ్చింది.. అనే వివరాలు తెలుసుకుంటామని శాంతిప్రియపాండే తెలిపారు. పులి ఆడదా.. మగదా.. లేక రెండు పులులు ఉన్నాయా.. అనేది తెలియదని ఆమె చెప్పారు. మళ్లీ యథాస్థానానికి పులి వెళ్లేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పులిగుమ్మి పరిసర గ్రామాల ప్రజలు సాయంత్రం ఐదు నుంచి ఉదయం ఏడు గంటల మధ్య ఇళ్ల నుంచి బయటకు రావద్దని హెచ్చరించారు.

రైల్వే పరీక్షకు దూరమైన ఉత్తరాంధ్ర అభ్యర్థులు

కాశీబుగ్గ: శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల రైల్వే ఉద్యోగార్థులకు దురదృష్టం వెంటాడింది. భువనేశ్వర్ రైల్వేస్టేషన్ యార్డులో సోమవారం రాత్రి ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఫలితంగా వందలాది మంది పరీక్ష రాయలేకపోయారు. ప్రస్తుతం రైల్వే గ్రూప్-డీ పరీక్షలు జరుగుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అభ్యర్థులు చాలా మందికి భువనేశ్వర్‌లో సెంటర్ కేటాయించారు. మంగళవారం మూడు షిఫ్టుల్లో పరీక్షలు రాసేందుకు చాలామంది రైళ్లను ఆశ్రయించారు. రైళ్లన్నీ దాదాపు ఆరు గంటలు ఆలస్యంగా నడవడంతో వీరు సకాలంలో భువనేశ్వర్ చేరుకోలేకపోయారు. ఫలక్‌నుమా, యశ్వంత్‌పూర్, పలాస, గుణుపూర్ పాసింజర్‌లు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో అందులో టికెట్లు బుక్ చేసుకున్న ఉద్యోగార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోలేక దిగాలు పడ్డారు. భువనేశ్వర్ నుంచి వచ్చిన ప్రశాంతి, అమరావతి, యశ్వంత్‌పూర్, విశాఖ ఎక్స్‌ప్రెస్‌లు కూడా 6 గంటలు ఆలస్యంగా నడిచాయి. మళ్లీ పరీక్ష నిర్వహిస్తే తమ వంటి వారికి మేలు జరుగుతుందని వారు కోరుతున్నారు.

రాష్ట్రంలో గ్రానైట్ మెరుపులు

పరిశ్రమను ఆదుకునేందుకు శ్లాబ్ విధానం అమలు

- పాదయాత్రలో ఇచ్చిన మరో హామీ అమలుకు సీఎం జగన్ శ్రీకారం
- శ్లాబ్ విధానం అమలుకు జీవో జారీ
- ఆసక్తి ఉన్న వారు ఈ విధానంలోకి వచ్చే వెసులుబాటు
- మూతపడిన పరిశ్రమలకు మళ్లీ మంచిరోజులు
- పెరగనున్న ఉపాధి అవకాశాలు
- చిన్న సైజు గ్రానైట్‌నూ దేశీయ మార్కెట్లో వినియోగించే అవకాశం
- సీనరేజీకీ శ్లాబు విధానం అమలు



సాక్షి, అమరావతి : రాష్ట్రంలో గ్రానైట్ పరిశ్రమకు మంచి రోజులు వచ్చాయి. తన పాదయాత్రలో పలు ప్రాంతాల్లో గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకుల కష్టాలను విన్న వైఎస్ జగన్ ఆనాడు ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చారు. ఆర్థిక మాంద్యం, ప్రోత్సాహం లేకపోవడం వంటి కారణాలతో మూతపడిన గ్రానైట్ పరిశ్రమలు మళ్ళీ పుంజుకొనేలా శ్లాబ్ విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు రాష్ట్ర గనుల శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు శ్లాబ్ విధానాన్ని ప్రతిపాదించారు. చిన్న గ్రానైట్ పరిశ్రమలకు మేలు చేసేలా శ్లాబ్‌లను నిర్ణయించాలని కోరారు. దానిపై స్పందించిన వైఎస్ఆర్ 2009లో ఈ విధానాన్ని తీసుకువచ్చారు. ప్రతి కట్టర్‌కు రూ.14 వేల శ్లాబ్‌ను ఖరారు చేశారు. దీనిపై కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారు. దీంతో ఈ విధానం అమలు కాలేదు. 2016లో అప్పటి ప్రభుత్వం జీవో 97 ద్వారా శ్లాబ్ విధానాన్ని ఉపసంహరించుకుంది. ఫలితంగా అప్పటికే ఆర్థిక మాంద్యంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న గ్రానైట్ కర్మాగారాలు మరింత ఇబ్బందుల్లో పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7 వేల గ్రానైట్ కర్మాగారాల్లో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు మూతపడ్డాయి. వీటిపై ఆధారపడిన వేలాది కార్మికులు, రవాణా, మార్కెటింగ్ రంగాల వారు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. ఇదే సమయంలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌ను పలువురు గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన వారు కలిశారు. వారి కష్టాలను వివరించారు. గ్రానైట్ రంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రానైట్ పరిశ్రమలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ ఆమోదయోగ్యమైన శ్లాబ్ విధానానికి చర్యలు ప్రారంభించారు. గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులతో గనుల శాఖ అధికారులు పలుసార్లు సమావేశమయ్యారు. స్లాబ్ విధానం, ప్రయోజనాలు, ఆచరణ యోగ్యమైన విధానాలపై చర్చించారు. ఎవరైతే ఈ విధానం పట్ల ఆసక్తి చూపుతారో, వారు స్వచ్ఛందంగా దీని పరిధిలోకి వచ్చేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్నారు. అయితే, కోర్టు తుది తీర్పుకు లోబడి ఈ విధానం అమలవుతుందని జీవోలో పేర్కొన్నారు.

తిరిగి తెరుచుకోనున్న పరిశ్రమలు

ఇప్పటికే మూతపడిన పరిశ్రమలు శ్లాబ్ విధానంతో తిరిగి తెరుచుకుంటాయి. అంతే కాదు.. ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ కాకుండా రెండో రకంతో ఉన్న చిన్న సైజ్ గ్రానైట్ బ్లాక్‌లను కూడా వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. ఇప్పటివరకు వృధాగా వదిలేస్తున్న ఈ ఖనిజాన్ని కూడా దేశీయ అవసరాలకు అనుగుణంగా చిన్న సైజుల్లో తయారుచేసి, మార్కెట్ చేసుకోవచ్చు. దీనివల్ల దేశీయ మార్కెట్‌లో అన్ని వర్గాల వారికి వారి అవసరాలకు అనుగుణమైన గ్రానైట్ పలకలను అందించే వెసులుబాటు కలుగుతుంది. మరోవైపు గ్రానైట్ పరిశ్రమలు ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో గ్రానైట్, కట్టింగ్, పాలిషింగ్, రవాణా, మార్కెటింగ్ రంగాల్లో పెద్ద ఎత్తున స్థానికులకు ఉపాధి లభిస్తుంది.

సీనరేజీకీ శ్లాబు విధానం

స్టోన్ కటింగ్, క్వాలిటీ పరిశ్రమల్లో గ్రానైట్ బ్లాకులపై వసూలు చేసే సీనరేజి ఫీజుకు కూడా ప్రభుత్వం శ్లాబ్ విధానాన్ని మళ్లీ అమల్లోకి తెచ్చింది. ప్రకాశం జిల్లాలో సింగిల్ బ్లేడ్‌కి రూ.27 వేలు, మల్టీ బ్లేడ్‌కి రూ.54 వేలు రేటుగా నిర్ణయించింది. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సింగిల్ బ్లేడ్‌కు రూ.22 వేలు, మల్టీ బ్లేడ్‌కు రూ.44 వేలు రేటుగా నిర్ణయించింది.

మీలాంటి వాళ్లు 300 మంది వచ్చినా
సీఎం జగన్‌ను తాకలేరు

- పవన్ కల్యాణ్‌పై ఆర్ అండ్ బీ శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఫైర్
- పరిటాల రవి నీకు గుండు కొట్టించినప్పుడే చిరంజీవి పరువు పోయింది
- చంద్రబాబు చెబితేగానీ ఎన్ని సీట్లలో పోటీ చేస్తావో చెప్పలేని స్థితి నీది



సాక్షి, అమరావతి: ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన 'నారా–నాదెండ్ల' కుమ్మక్కై పవన్ కల్యాణ్ అనే శిఖండిని కలుపుకుని జననేత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఏదోరకంగా వెన్నుపోటు పొడుద్దామనే ప్రయత్నాలు చేస్తున్నారని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మండిపడ్డారు. ఆ ప్రయత్నంలో భాగంగానే చిల్లర రాజకీయాలు, కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారన్నారు. 'పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, చంద్రబాబు ముగ్గురే కాదు.. మీలాంటి వాళ్లు మూడొందల మంది వచ్చినా ప్రజాబలం ఉన్న వైఎస్ జగన్‌ను కనీసం తాకలేరు' అని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ఏమన్నారంటే..

అప్పుడే చిరంజీవి పరువు పోయింది

రాజకీయాలు, సినిమాల్లో చిరంజీవి ఎప్పుడూ అవమానపడలేదు. చిరంజీవికి అవమానం అంటూ జరిగితే అది పవన్ కల్యాణ్ వల్లే జరిగింది. పరిటాల రవి నీకు గుండు కొట్టించినప్పుడు నీ అన్న చిరంజీవి పరువు పోయింది. చంద్రబాబును కలవడానికి చిరంజీవి వస్తే, అధికారమదంతో ఆరోజు చంద్రబాబు, పరిటాల రవి కలిసి చేసిన అవమానమే చిరంజీవి జీవితంలో పెద్ద అవమానం. తాజాగా చిరంజీవి పుట్టిన రోజున మళ్లీ పవన్ కల్యాణే అటువంటి మాటలు మాట్లాడి ఆయనను అవమానించారు. తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు మెగాస్టార్ చిరంజీవిని సీఎం వైఎస్ జగన్ అవమానించారని పవన్‌కల్యాణ్ అబద్ధాలు మాట్లాడుతున్నారు. చిరంజీవి, వైఎస్ జగన్ ఎంత ఆప్యాయంగా ఉంటారో అందుకు నేనే ప్రత్యక్ష సాక్ష్యం. గతంలో ఆయన ఇంటికి వచ్చినప్పుడైనా, ఇటీవల భీమవరం కార్యక్రమంలో అయినా వారిద్దరూ ఎంతో ఆప్యాయంగా సొంత అన్నదమ్ముల్లా ఉంటారనేది దగ్గరుండి నేను చూశాను.

మళ్లీ సవాల్ విసురుతున్నాం

పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసే దమ్ము ఉందా అని వైఎస్సార్‌సీపీ సూటిగా ప్రశ్నిస్తోంది. నీకు ఆ దమ్ములేదు. చంద్రబాబు చెబితే తప్ప, జనసేన పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుందో కూడా చెప్పలేని పరిస్థితి నీది. రాష్ట్ర ప్రజలు పవన్ కల్యాణ్–చంద్రబాబు విముక్త ఆంధ్రప్రదేశ్ కావాలని కోరుకుంటున్నారు. నిన్నగాక మొన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ వచ్చారు. మరి నువ్వు పెద్ద పుడింగివే అయితే ఆయన నీ దగ్గరకు వచ్చి కలిసేవారు కదా. కానీ.. జూనియర్ ఎన్టీఆర్‌తో భేటీ అయ్యారు. చంద్రబాబు కానీ.. నువ్వుకానీ పెద్ద పుడింగిలు కాదు అన్నది చెప్పకనే చెప్పారు. కాపుల గురించి పదేపదే మాట్లాడే పవన్ కల్యాణ్ కాపుల ఆరాధ్య దైవమైన వంగవీటి రంగా హత్య విషయంలో చంద్రబాబుకు సంబంధం లేదని రాష్ట్రంలో ఏ ఒక్కరితో అయినా చెప్పించగలవా. నీ వెనుక నడవడానికి కాపులు ఎవరూ సిద్ధంగా లేరని స్పష్టం చేస్తున్నాం.

రివ్యూనా.. ఎస్‌ఎల్‌పీనా.. పరిశీలిస్తున్నాం

రైతులే సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ వేశారు

- హైకోర్టుకు నివేదించిన అడ్వొకేట్ జనరల్
- ఎస్‌ఎల్‌పీ పెండింగ్‌లో ఉండగా ఈ వ్యాజ్యాలపై విచారణ మంచిదికాదు
- సుప్రీంకోర్టు ఏం ఉత్తర్వులు ఇస్తుందో వేచిచూద్దామన్న హైకోర్టు ధర్మాసనం
- విచారణ అక్టోబర్ 17కి వాయిదా



సాక్షి, అమరావతి: రాజధాని నగరాన్ని, రాజధాని ప్రాంతాన్ని ఆరునెలల్లో అభివృద్ధి చేయాలంటూ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ హైకోర్టు ముందు రివ్యూ పిటిషన్ లేదా సుప్రీంకోర్టు ముందు స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్‌ఎల్‌పీ) దాఖలుచేసే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నామని రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ మంగళవారం హైకోర్టుకు నివేదించారు. రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సలహా ఇచ్చినట్లు వెల్లడించారు. హైకోర్టు తీర్పుపై పిటిషనర్లు కొందరు సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ దాఖలు చేశారని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ పెండింగ్‌లో ఉండగా రాజధాని వ్యవహారంపై దాఖలైన వ్యాజ్యాల్లో తాము విచారణ జరపడం సమంజసం కాదని స్పష్టం చేసింది. కింది కోర్టు తీర్పులపై ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు కోర్టు ధిక్కారమన్న ప్రశ్న తలెత్తదని చెప్పింది. ఈ మొత్తం వ్యవహారంలో తదుపరి విచారణను అక్టోబర్ 17కి వాయిదా వేసింది. ఈలోపు పిటిషనర్లు దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీంకోర్టు ఏం చేస్తుందో చూద్దామంది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తులు జస్టిస్ డి.వి.ఎస్.ఎస్.సోమయాజులు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. రాజధాని నగరాన్ని, రాజధాని ప్రాంతాన్ని ఆరునెలల్లో అభివృద్ధి చేయాలంటూ ఇచ్చిన తీర్పును సీఎం, మంత్రులు, అధికారులు ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని, వారిచర్యలను కోర్టు ధిక్కారంగా పరిగణించి శిక్షించాలంటూ రాజధాని రైతులు దోనె సాంబశివరావు, తాటి శ్రీనివాసరావు దాఖలు చేసిన కోర్టుధిక్కార పిటిషన్లు మంగళవారం మరోసారి విచారణకు వచ్చాయి. వీటితోపాటు రాజధాని అంశంపై వ్యాజ్యాలు కూడా విచారణకు వచ్చాయి. వీటన్నింటిని సీజే ధర్మాసనం విచారించింది.

వేడెక్కుతున్న తెలంగాణ!

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో రాజకీయం వేడెక్కుతోంది. మునుగోడు ఉప ఎన్నిక అనివార్యమైన నాటి నుంచి మొదలైన సెగ, రోజురోజుకూ రాజుకుంటోంది. ప్రధాన రాజకీయ పక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఉద్రిక్త పరిస్థితులు, అరెస్టులు, మరోవైపు దర్యాప్తు సంస్థల దాడులతో వారం రోజులుగా రాజకీయాలు అట్టుడికిపోతున్నాయి. టీఆర్‌ఎస్, బీజేపీల మధ్య ఓ రకంగా యుద్ధమే నడుస్తోంది. ఈనెల 20, 21 తేదీల్లో మునుగోడులో జరిగిన రెండు పార్టీల బహిరంగ సభలు, అంతకుముందే వెలుగులోకి వచ్చిన ఢిల్లీ మద్యం స్కాం, వాసవి.. సుమధుర రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు తాజాగా ఫీనిక్స్ సంస్థపై ఐటీ దాడులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడం, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ వర్గాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

ఐటీ దాడులతో అలజడి

వాసవి, సుమధుర రియల్ ఎస్టేట్ సంస్థలపై గత వారంలో ఐటీ దాడులు జరిగాయి. బెంగళూరుకు చెందిన ఐటీ అధికారులు హైదరాబాద్‌తో పాటు ఈ రెండు కంపెనీలకు చెందిన 20 చోట్ల ఏకకాలంలో జరిపిన దాడులు రాజకీయ రంగు పులుముకున్నాయి. సీఎం కేసీఆర్ కుటుంబానికి ఈ కంపెనీలతో సంబంధాలున్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆ తర్వాత ఢిల్లీ కేంద్రంగా వెలుగులోకి వచ్చిన మద్యం స్కాం ప్రకంపనలు రాష్ట్రంలోనూ కొనసాగుతున్నాయి. ఈ కేసు కూడా సీఎం కేసీఆర్ కుటుంబం వైపు మళ్లింది. సీఎం కేసీఆర్ కుమార్తె కవితకు ఢిల్లీ మద్యం కుంభకోణంతో సంబంధం ఉందని, ఆమె ద్వారానే నగదు చేతులు మారిందని బీజేపీ నేతలు ఆరోపించడం రాజకీయ దుమారానికి కారణమవుతోంది. తాజాగా మంగళవారం ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ సంస్థపై ఐటీ అధికారులు నిర్వహించిన దాడులు కూడా చర్చనీయాంశమయ్యాయి. పన్ను ఎగవేతకు పాల్పడ్డారంటూ ఆ సంస్థపై ఐటీ దాడులు చేయగా, ఈ కంపెనీతో కేసీఆర్ కుటుంబ సభ్యులకు సంబంధాలున్నాయంటున్నారు.

ధర్మదీక్షకు సిద్ధమైన సంజయ్

ఢిల్లీ మద్యం కుంభకోణంలో హస్తం ఉందంటూ కవిత ఇంటి ముందు బీజేపీ నేతలు సోమవారం నిర్వహించిన ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఆందోళనలో పాల్గొన్న వారిపై పోలీసుల నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. దీంతో బండి సంజయ్ తన పాదయాత్రలోనే ధర్మ దీక్షకు సిద్ధమయ్యారు. దీంతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. పోలీసుల వైఖరికి నిరసనగా బుధవారం బీజేపీ దీక్షలకు సిద్ధమవుతోంది. తన పాదయాత్రను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగిస్తానని, ఈనెల 27న హనుమకొండలో పాదయాత్ర ముగింపు బహిరంగ సభ జరుగుతుందని బండి సంజయ్ ప్రకటించడంతో ఆందోళన మరింత పెరిగింది.

మీకా దమ్ముందా?

- ఎన్టీఆర్, చిరంజీవి పేర్లు ప్రస్తావించకుండా పోటీ చేయగలరా?
- టీడీపీ, జనసేనలకు ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్



గుడివాడరూరల్: ఎన్టీఆర్, చిరంజీవి పేర్లు ప్రస్తావించకుండా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము టీడీపీ, జనసేన పార్టీలకు ఉందా అని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్ విసిరారు. ఆయన మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్, చిరంజీవి సినీ పరిశ్రమలో కష్టపడి మెట్టుమెట్టు ఎక్కి పేరు సంపాదించుకున్నారని చెప్పారు. ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలిసిన వ్యక్తులని అన్నారు. సినీ పరిశ్రమకు పెద్దగా చిరంజీవి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సతీ సమేతంగా కలసి సమస్యలను పరిష్కరించాలని కోరారని చెప్పారు. చిరంజీవిపై ఉన్న నమ్మకంతో ముఖ్యమంత్రి సినీ పరిశ్రమ సమస్యల పరిష్కార చర్యలు, సినిమా టికెట్ల ధరలను నిర్ణయించాలని ఆయన్నే కోరారన్నారు. అయితే, ఆయన ఒక్కరి అభిప్రాయంతో కాదని, సినీ పరిశ్రమలో ఉన్న పెద్దలను సీఎం దగ్గరకు తీసుకొచ్చి కలసి సమస్యలను పరిష్కరించాలని చిరంజీవి కోరారని వివరించారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మి పవన్ కళ్యాణ్ సొంత అన్నపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాపులను బీసీల్లో కలుపుతానని మాట ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి రాగానే మాట తప్పారన్నారు. ఊ 2024 ఎన్నికల్లో ఈ రాష్ట్రానికి జనసేన, టీడీపీ పీడ విరగడవుతుందని కొడాలి నాని చెప్పారు.

20 కేజీల పసుపుతో అభిషేకం



సంతోషిమాత అమ్మవారికి పసుపుతో అభిషేకం చేస్తున్న దృశ్యం



ప్రత్యేక అలంకరణలో సంతోషిమాత అమ్మ వారు

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని పాతశ్రీకాకుళంలోని శ్రీసంతోషిమాత ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా 20 కిలోల పసుపుతో మంగళవారం అభిషేకం చేశారు. ఆ ఆలయ ప్రధాన అర్చకులు మోదుకూరి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ, మహానివేదన, మహా హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రతిమ.. ప్రతిభ



గాడి బ్రహ్మం చేతిలో రూపుదిద్దుకున్న మట్టి వినాయక విగ్రహాలు

- మట్టి విగ్రహాల తయారీలో 'గాడి' కుటుంబానిది అందెవేసిన చేయి
- వంశపారంపర్యంగా విగ్రహాల తయారీ



బ్రహ్మం తండ్రి గంగయ్య చెక్కతో తయారు చేసిన శివాలయం



టెక్కలి కుమ్మరివీధిలో మట్టితో వినాయక ప్రతిమను తయారు చేస్తున్న గాడి బ్రహ్మం

టెక్కలి: వారి చేతిలో దేవుడు అందంగా ఒదిగిపోతాడు. మట్టితో మహత్తరమైన ప్రతిమలు తయారు చేయడంలో ఆ కుటుంబానిది అందె వేసిన చేయి. తరతరాలుగా మట్టితో వినాయక, దుర్గాదేవి, సరస్వతి దేవి విగ్రహాలతో పాటు మరి కొన్ని ఉత్సవాలకు అవసరమైన దేవుని ప్రతిమలు తయారు చేయడంలో వారు ప్రతిభ చూపుతూ ఉన్నారు. అయితే తాతల కాలం నుంచి రక్షించుకుంటూ వస్తున్న ఈ కళ ఇప్పుడు మసకబారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ తమకు మంచి రోజులు రావాలని కోరుతున్నారు.

టెక్కలి కుమ్మరివీధిలో గాడి కంఠన్న, ఆయన కుమారుడు గంగయ్య పేర్లు చెప్పగానే మట్టి విగ్రహాలు జ్ఞప్తికి వస్తాయి. దేవుడి ప్రతిమలు తయారు చేయడంలో వీరు సిద్ధహస్తులని పాతతరం వారంతా గుర్తు చేసుకుంటారు. అప్పట్లో టెక్కలితో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వారంతా మట్టి విగ్రహాల కోసం గాడి కుటుంబాన్నే ఆశ్రయించేవారు. ఆ తర్వాత గంగయ్య కుమారుడు బ్రహ్మం ప్రస్తుతం ఆ కళను బతికిస్తున్నారు. అయితే బ్రహ్మంకు ప్రస్తుతానికి అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ తాత, తండ్రి నుంచి ఆనవాయితీగా వచ్చిన కళను బతికించడానికి మట్టితో జీవం ఉట్టి పడే విధంగా ప్రతిమలు తయారుచేస్తున్నారు. ప్రస్తుతం వినాయకుని ప్రతిమలను తయారు చేస్తున్నారు.

మమ్మల్ని ఆదుకోవాలి

మట్టితో విగ్రహాలు తయారు చేస్తున్న మా లాంటి కళాకారులను ప్రభుత్వం మరింత ప్రోత్సహించి ఆదుకోవాలి. గతంలో మట్టి విగ్రహాలు, వివాహాలకు డెకరేషన్ చేసేవాళ్లం. అంతే కాకుండా స్థానికంగా శివాలయం వీధిలో పురాతనమైన సోమేశ్వర ఆలయాన్ని పోలిన విధంగా చేతిలో ఇమిడిపోయే విధంగా చెక్కతో శివాలయాన్ని మా కుటుంబీకులు తయారుచేశారు. ఈ బొమ్మలో శివలింగం, నంది బొమ్మలను సైతం చెక్కారు. అప్పట్లో మా నాన్నను ఎంతో ప్రశంసించారు. అలాంటి సూక్ష్మ కళను బ్రతికించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలి.

– గాడి బ్రహ్మం, మట్టితో విగ్రహాలు తయారు చేసే కళాకారుడు, టెక్కలి

'జానపదం బతకాలి'



రేగులపాడు పీత గంగయ్య తప్పెట గుళ్లు ప్రదర్శన

పలాస: శతాబ్దాలుగా జనులతో కలిసిపోయిన జానపదాలు అంతరించిపోయే దశకు చేరుకుంటున్నాయని, ఈ కళలను బతికించాలని ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు లండ రుద్రమూర్తి చెప్పారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా పలాస మండలం మాకన్నపల్లి గ్రామంలో సోమవారం రాత్రి వేడుకలు జరిగాయి. జానపద కళాకారులు, శాస్త్రీయ నృత్య కళాకారులు రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి వరకు కార్యక్రమం ఆసక్తిగా సాగింది. పలాస మండలం రేగులపాగు పీత గంగయ్య తప్పెట గుళ్ల ప్రదర్శన, సోంపేట మండలం కొర్లాం గ్రామానికి చెందిన ఎం.సుదీప్త శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, నమో నమో అమరావతి వంటి పాటలకు డ్యాన్సులు అలరించాయి. మాకన్నపల్లి యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.

శుభకార్యాలకు బ్రేక్

- ముగిసిన ముహూర్తాల జాతర
- డిసెంబర్ 2 వరకు లేని శుభ ఘడియలు

ఇచ్ఛాపురం రూరల్: శుభ కార్యాలకు కొన్నాళ్లు బ్రేక్ పడనుంది. శ్రావణ మాసంలో 15 రోజుల పాటు భాజా భజంత్రీలు మోగగా, మళ్లీ డిసెంబర్ 2 వరకు సుముహూర్తాలు లేకుండా పోయాయి. తిరిగి డిసెంబర్ 3 నుంచి 19 వ తేదీ వరకు పది ముహూర్తాలే ఉన్నాయి. అప్పటి వరకు శుభకార్యాలకు ఆగాల్సిందేనని పండితులు చెబుతున్నారు. పవిత్ర శ్రావణ బహుళ ద్వాదశి బుధవారం పునర్వసు నక్షత్రంలో పెళ్లిళ్లు కాకుండా ఇతర కార్యక్రమాలకు సంబంధించి మంచి రోజులూ ముగిశాయి.

సెప్టెంబర్ 17 నుంచి శుక్ర మౌఢ్యమి

సెప్టెంబర్ 17 బాధ్రపద బహుళ సప్తమి నుంచి శుక్ర మౌఢ్యమి ప్రారంభమై అక్టోబర్‌లో వచ్చే అశ్వయుజ, నవంబర్‌లో వచ్చే కార్తీక మాసాల్లోనూ కొనసాగుతోంది. మార్గశిర శుద్ధ దశమి డిసెంబర్ 2న ముగుస్తుంది.

డిసెంబర్ 24 నుంచి పుష్య మాసం

పుష్యమాసం డిసెంబర్ 24 నుంచి ప్రారంభమై జనవరి 21వ తేదీ వరకు ఉంటుంది. ఈ రోజుల్లో శుభ ముహూర్తాలు లేవు. తిరిగి జనవరి 22 నుంచి మాఘమాసం ప్రారంభమై, మార్చి 19 వరకు వరుసగా అన్నీ మంచి రోజులే. వివాహాది, సమస్త శుభ కార్యాలు నిర్వహించుకోవచ్చు.

డిసెంబర్‌లోనే ముహూర్తాలు

శుక్రాస్తమయం అస్తమించిన మౌఢ్యాన్నే శుక్ర మౌఢ్యమి అని అంటారు. ఇది ఉన్న కాలంలో గ్రహాలు శుభ ఫలితాలు ఇవ్వవు. ఈ సమయంలో ఎలాంటి శుభ కార్యాలు చేపట్టవద్దు. కొత్తగా ఎలాంటి పనులు ప్రారంభించకూడదు. శ్రావణంలో శుభకార్యాలకు ముహూర్తాలు మొన్న సోమవారంతో ముగిశాయి. మళ్లీ డిసెంబర్‌లో వచ్చే మార్గశిర వరకు ఆగాల్సిందే. ఆ నెలలోనూ కేవలం 10 రోజులే ముహూర్తాలున్నాయి.

– నారాయణ పాడి, పురోహితుడు. ఈదుపురం, ఇచ్ఛాపురం మండలం

1147 లీటర్ల సారా ధ్వంసం

ఇచ్ఛాపురం: జిల్లా ఎస్ఈబీ కమిషనర్ కేపీ గోపాల్ ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో దొరికిన 1147 లీటర్ల సారాయిని ధ్వంసం చేసినట్లు స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో(ఎస్ఈబీ) ఎస్ఐ గురుమూర్తి తెలిపారు. మంగళవారం ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన సారాయిని ధ్వంసం చేశారు.

టెక్కలి జిల్లా ఆస్పత్రిలో రోగి అవస్థ

టెక్కలి రూరల్: టెక్కలి జిల్లా ఆస్పత్రిలో మంగళవారం రాత్రి ఓ మహిళ తీవ్రమైన కడుపు నొప్పితే చేరింది. అయితే అత్యవసర విభాగంలో ఉన్న వారు ఆమెకు సెలైన్ పెట్టి వెళ్లిపోయారు. ఆ మహిళకు తీవ్రంగా వాంతులు కావడంతో పాటు విపరీతమైన నొప్పితో బాధ పడ్డారు. కానీ ఆస్పత్రిలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఆమెను చూసేవారే లేకపోయారు. రాత్రి సమయంలో ఆస్పత్రిలో సిబ్బంది పనితీరు సరిగా ఉండడం లేదని ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దంపతులపై యువకుల దాడి



నీలమణి దుర్గ ఆలయం వద్ద దంపతులపై దాడి చేస్తున్న యువకులు

పాతపట్నం: పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ ఆలయం వద్ద మంగళవారం సాయంత్రం ఒడిశాకు చెందిన దంపతులపై ఆరుగురు యువకులు దాడి చేశారు. ఈ ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి గొల్లవీధికి చెందిన దిండి సంతోషి, లోకనాథం దంపతులు ద్విచక్రవాహనంపై కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి గ్రామంలో శుభ కార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా పాతపట్నం నీలమణి దుర్గ ఆలయం వద్దకు వచ్చే సరికి, ఎదురుగా యువకులు కారుతో అజాగ్రత్తగా వీరిపైకి వచ్చారు. దీంతో లోకనాథం ఆ యువకులను ప్రశ్నించగా.. వారు కారు నిలిపి దంపతులపై దాడికి దిగారు. వీరితో పాటు మరో రెండు కార్లలో నలుగురు యువకులు వచ్చి దంపతులపై దాడి చేశారు. అడిగిన వారిపై కూడా దాడికి దిగారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ కామేశ్వరావు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అందరినీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనాలను తమ ఆధీనంలో ఉంచుకుని వివరాలు సేకరించారు. ఆ ఆరుగురు యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఐదుగురు యువకులను బూరగాం గ్రామానికి చెందిన ఎర్లంగి ఆశోక్, ఎర్లంగి దుర్గా మోహన్, ఎర్లంగి నవీన్, ఎర్లంగి కుమార్, ఎర్లంగి అనిల్ కుమార్‌గా గుర్తించగా.. మరొకరు కొత్తూరు మండలం మాతల గ్రామానికి చెందిన కలమట మిన్నారావుగా గుర్తించారు. వీరు విశాఖపట్నం శివాజీనగర్‌లో ఉంటున్నారు. అందరూ బూరగాం గ్రామంలో ఒక కార్యానికి వచ్చారు.

భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

గార: సచివాలయ స్థాయిలో భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ సిబ్బందికి సూచించారు. మంగళవారం అంపోలు సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం, ఆర్బీకే భవనాల నిర్మాణానికి సంబంధించి స్థల వివాదం కోర్టులో ఉండటంతో తీర్పు వచ్చాక పనులు చేద్దామన్నారు. మిగిలిన భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి.శాంతి, ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ జయరాం, తహశీల్దార్ సనపల సుధాసాగర్, వీఆర్‌ఓ సునీల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



డైమండ్ లీగ్ మీట్‌లో నీరజ్ చోప్రా

భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా గజ్జల్లో గాయం నుంచి కోలుకున్నాడు. ఈనెల 26న స్విట్జర్లాండ్‌లోని లుసాన్‌లో జరిగే డైమండ్ లీగ్ మీట్‌లో నీరజ్ బరిలోకి దిగనున్నాడు. ఈ మీట్‌లో అతను రాణిస్తే వచ్చే నెలలో 7, 8 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోనే జరిగే డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాడు. గత నెలలో అమెరికాలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో నీరజ్ రజతం సాధించాడు. ఫైనల్ సందర్భంగా గాయపడటంతో నీరజ్ కామన్వెల్త్ గేమ్స్ నుంచి వైదొలిగాడు.



అంకితా రైనాకు ‘వైల్డ్ కార్డు’

వచ్చే నెలలో జరిగే చెన్నై ఓపెన్ డబ్ల్యూటీఏ–250 టోర్నీలో పాల్గొనేందుకు భారత నంబర్‌వన్ అంకితా రైనాకు నేరుగా మెయిన్ ‘డ్రా’లో చోటు కల్పిస్తూ నిర్వాహకులు ‘వైల్డ్ కార్డు’ కేటాయించారు. 2014 వింబుల్డన్ టోర్నీ రన్నరప్ యుజీన్ బుచార్డ్ (కెనడా)కు కూడా వైల్డ్ కార్డు ఇవ్వామని తమిళనాడు టెన్నిస్ సంఘం (టీఎన్‌టీఏ) అధ్యక్షుడు విజయ్ అమృత్‌రాజ్ తెలిపారు. సెప్టెంబర్ 12 నుంచి 18 వరకు జరిగే ఈ టోర్నీ సందర్భంగా భారత స్టార్ సానియా మీర్జాను సన్మానిస్తామని ఆయన పేర్కొన్నారు.

స్పోర్ట్స్ రీల్



యూఎస్ ఓపెన్ టోర్నీకి సానియా మీర్జా దూరం

న్యూయార్క్: భారత సీనియర్ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా గాయంతో ఈ సీజన్ చివరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ నుంచి వైదొలిగింది. రెండు వారాల క్రితం కెనడాలో జరిగిన టొరంటో ఓపెన్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఆమె మోచేతికి గాయమైంది. ‘కెనడా టోర్నీ సందర్భంగా నా మోచేతికి గాయమైంది. దీని తీవ్రత అప్పుడు గుర్తించలేదు. కానీ నొప్పివల్ల స్కానింగ్ చేయించుకోగా... స్వల్ప పగులు వచ్చినట్లు తేలింది. దీంతో యూఎస్ ఓపెన్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నా. దీంతో ఈ ఏడాదే రిటైర్మెంట్ కావాలనుకున్న నా నిర్ణయంలో మార్పు ఉండే అవకాశముంది. అయితే ఈ విషయం తర్వాత వెల్లడిస్తా’ అని సానియా తెలిపింది. 35 ఏళ్ల సానియా 2014లో బ్రూనో సోరెస్ (బ్రెజిల్)తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో, 2015లో మార్టినా హింగిస్ (స్విట్జర్లాండ్)తో కలిసి మహిళల డబుల్స్‌లో యూఎస్ ఓపెన్ టైటిల్ గెలిచింది.

జపాన్‌కు భారత్ షాక్

న్యూఢిల్లీ: ఆసియా అండర్–20 పురుషుల వాలీబాల్ టోర్నీలో మూడుసార్లు విజేత జపాన్‌పై భారత్ సంచలన విజయం సాధించింది. బహ్రెయిన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో మంగళవారం జరిగిన పూల్ ‘బి’ మ్యాచ్‌లో భారత్ 19–25, 25–19, 25–21, 25–23తో జపాన్‌ను బోల్తా కొట్టించింది.

సైనా శుభారంభం



- ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశం
- మహిళల డబుల్స్ రెండో రౌండ్‌లో గాయత్రి–ట్రెసా జాలీ జోడీ

టోక్యో: ఈ ఏడాది అంతగా ఫామ్‌లో లేని భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో శుభారంభం చేసింది. కెరీర్‌లో 12వసారి ఈ మెగా ఈవెంట్‌లో ఆడుతున్న సైనా మహిళల సింగిల్స్ విభాగంలో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో ప్రపంచ మాజీ నంబర్‌వన్ సైనా 21–19, 21–9తో చెయుంగ్ ఎన్గాన్ యి (హాంకాంగ్)పై విజయం సాధించింది. వాస్తవానికి ఈ గెలుపుతో 32 ఏళ్ల సైనా రెండో రౌండ్‌కు చేరింది. అయితే రెండో రౌండ్‌లో సైనాతో ఆడాల్సిన ప్రపంచ మాజీ చాంపియన్ నొజోమి ఒకుహారా (జపాన్) గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగింది. దాంతో సైనాకు రెండో రౌండ్ మ్యాచ్ ఆడాల్సిన అవసరం లేకుండానే ప్రిక్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారైంది. 12వ సీడ్ బుసానన్ ఒంగ్‌బమ్‌రుంగ్‌ఫన్ (థాయ్‌లాండ్), వైవన్ లీ (జర్మనీ) మధ్య నేడు జరిగే రెండో రౌండ్ మ్యాచ్ విజేతతో గురువారం జరిగే ప్రిక్వార్టర్ ఫైనల్లో సైనా ఆడుతుంది. చెయుంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో సైనాకు తొలి రౌండ్‌లో గట్టి పోటీ ఎదురైంది. పలుమార్లు ఇద్దరి స్కోర్లు సమమయ్యాయి. స్కోరు 19–19 వద్ద సైనా వరుసగా రెండు పాయింట్లు నెగ్గి తొలి గేమ్‌ను దక్కించుకుంది. రెండో గేమ్‌లో సైనా పూర్తి ఆధిపత్యం చలాయించింది. ఆరంభంలోనే 3–0తో ఆధిక్యంలోకి వెళ్లిన సైనా ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఈ సంవత్సరం సైనా తొమ్మిది టోర్నీలలో పాల్గొనగా ఒక్క దాంట్లోనూ క్వార్టర్ ఫైనల్ దాటి ముందుకెళ్లలేకపోయింది. అయితే ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అద్భుత రికార్డు కలిగిన సైనా ఈ మెగా ఈవెంట్‌లో మూడో పతకంపై గురి పెట్టింది.

‘మిక్స్‌డ్’లో నిరాశ

మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారత పోరాటం ముగిసింది. బరిలో ఉన్న రెండు భారత జోడీలు ఓటమి చవిచూశాయి. రెండో రౌండ్‌లో ఇషాన్ భట్నాగర్–తనీషా క్రాస్టో ద్వయం 14–21, 17–21తో సుపక్ జోమ్కో–సుపిసారా పేవ్‌సం ప్రాన్ (థాయ్‌లాండ్) జోడీ చేతిలో... తొలి రౌండ్‌లో వెంకట్ గౌరవ్ ప్రసాద్–జూహీ దేవాంగన్ జోడీ 10–21, 21–23తో గ్రెగరీ మెయిర్స్–జెనీ మూర్ (ఇంగ్లండ్) ద్వయం చేతిలో పరాజయం పాలయ్యాయి. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో విష్ణువర్ధన్ గౌడ్–గరగ కృష్ణప్రసాద్ (భారత్) ద్వయం 14–21, 18–21తో ఫాబియన్ డెల్రూ–విలియమ్ విలెజెర్ (ఫ్రాన్స్) జోడీ చేతిలో ఓడిపోయింది.

మరో రెండు జోడీలు ముందుకు...

మహిళల డబుల్స్‌లో భారత్ తరఫున నాలుగు జోడీలు బరిలోకి దిగగా నాలుగూ రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టాయి. సోమవారం సిక్కి రెడ్డి–అశ్విని పొన్నప్ప, దండు పూజ–సంజన జోడీలు శుభారంభం చేశాయి. మంగళవారం పుల్లెల గాయత్రి–ట్రెసా జాలీ, శిఖా గౌతమ్–అశ్విని భట్ జోడీలు విజయం రుచి చూసి రెండో రౌండ్‌లోకి ప్రవేశించాయి. భారత బ్యాడ్మింటన్ హెడ్ కోచ్ పుల్లెల గోపీచంద్ కుమార్తె అయిన గాయత్రి తన భాగస్వామి ట్రెసా జాలీతో కలిసి తొలి రౌండ్‌లో 21–11, 21–13తో లో యిన్ యువాన్–వలెరీ స్లో (మలేసియా) ద్వయంపై గెలిచింది. మరో మ్యాచ్‌లో శిఖా–అశ్విని జోడీ 21–8, 21–14తో మార్టినా కోర్సిని–జూడిత్ మెయిర్ (ఇటలీ) జంటను ఓడించింది.



ద్రవిడ్‌కు కోవిడ్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కరోనా బారిన పడ్డారు. దీంతో జట్టుతో పాటు ఆసియా కప్ టి20 టోర్నీ కోసం ద్రవిడ్ దుబాయ్ విమానం ఎక్కలేదు. ‘అక్కడికి బయల్దేరే ముందు రొటీన్‌గా చేసే కోవిడ్ పరీక్షల్లో ద్రవిడ్‌కు పాజిటివ్ రిపోర్టు వచ్చింది. ఆయనకు అతి స్వల్ప లక్షణాలే ఉన్నాయి. దీంతో ఆయన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వైద్య బృందం పర్యవేక్షణలో ఉంచారు. కొన్ని రోజుల తర్వాత మళ్లీ పరీక్ష చేసి నెగెటివ్ రిపోర్టు రాగానే ద్రవిడ్ యూఏఈకి పయనమవుతారు’ అని బోర్డు కార్యదర్శి జై షా వెల్లడించారు. ప్రస్తుతానికి సహాయక కోచ్ పారస్ మాంబ్రే ఇన్‌చార్జి కోచ్‌గా వ్యవహరిస్తారు. అయితే జింబాబ్వే పర్యటనలో కేఎల్ రాహుల్ బృందానికి హెడ్ కోచ్‌గా పనిచేసిన జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్‌ను హరారే నుంచి నేరుగా అక్కడికి పంపే విషయంపై తుది నిర్ణయం తీసుకోలేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఆసియా కప్‌కు ఎంపికైన రోహిత్ శర్మ బృందంలో ముగ్గురు మినహా మెజారిటీ సభ్యులంతా మంగళవారం ఉదయం దుబాయ్‌కి పయనమయ్యారు. జింబాబ్వేలో ఉన్న వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్, దీపక్ హుడా, రిజర్వ్ ప్లేయర్ అక్షర్ పటేల్‌లు హరారే నుంచే అక్కడికి బయల్దేరతారు. ఆసియా కప్ ప్రధాన టోర్నీ యూఏఈలో ఈనెల 27 నుంచి జరుగుతుంది. 28న జరిగే తమ తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్‌తో భారత్ తలపడుతుంది.

ఆలస్యంగా దుబాయ్‌కి...

వచ్చే నెల 2న ఏఐఎఫ్‌ఎఫ్ ఎన్నికలు

న్యూఢిల్లీ: ‘ఆలస్యానికి చెల్లించాలి భారీ మూల్యం’ అనే ప్రకటన గుర్తుచేసేలా ఉంది అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) వైనం! నిషేధంతో భారీ మూల్యం చెల్లించుకున్నాక ఇప్పుడు ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసింది. వచ్చే నెల 2న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎగ్జిక్యూటివ్ కమిటీ వెల్లడించింది. బరిలో నిలవాలనుకునే అభ్యర్థులంతా కొత్తగా నామినేషన్లు వేయాలని, ఈ నెల 25 నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. 29లోపు ఉపసంహరణలకు అవకాశమిస్తారు. 30న పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఏఐఎఫ్‌ఎఫ్ వెబ్‌సైట్‌లో ఉంచుతారు.

నిషేధం ఎత్తేయండి

సత్వరం ఎన్నికల ప్రక్రియ చేపట్టామని, సీఓఏ కూడా రద్దయిందని ఈ నేపథ్యంలో తమపై విధించిన నిషేధాన్ని ఎత్తేయాలని ఏఐఎఫ్‌ఎఫ్... అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య (ఫిఫా)ను కోరింది. దేశంలో ఫుట్‌బాల్ అభివృద్ధి కోసం, అండర్–17 మహిళల ప్రపంచకప్ కోసం నిషేధాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఏఐఎఫ్‌ఎఫ్ తాత్కాలిక కార్యదర్శి సునందో ధర్ ‘ఫిఫా’కు లేఖ రాశారు.

ఇంగ్లండ్‌లో పుజారా శతకాల మోత

హోవ్: భారత టెస్టు స్పెషలిస్టుగా ముద్రపడిన వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా ఆశ్చర్యకర రీతిలో ఇంగ్లండ్ దేశవాళీ వన్డే టోర్నీలో చెలరేగిపోతున్నాడు. ‘రాయల్ లండన్ కప్’లో ససెక్స్ సారథి పుజారా శతకాల మోత మోగిస్తున్నాడు. మిడిలెసెక్స్‌తో జరిగిన వన్డేలో 90 బంతుల్లో 20 బౌండరీలు, 2 సిక్సర్లు బాదిన పుజారా 132 పరుగులు చేశాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన చతేశ్వర్ కేవలం 75 బంతుల్లోనే (14 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీని పూర్తి చేశాడు. ఈ టోర్నీలో పుజారాకిది మూడో సెంచరీ. గత వారం వార్విక్‌షైర్, సర్రేలపై కూడా అతను శతకాలు సాధించాడు. ఓపెనర్ అల్సోప్ (155 బంతుల్లో 189 నాటౌట్; 19 ఫోర్లు, 5 సిక్సర్లు)తో కలిసి పుజారా మూడో వికెట్‌కు 240 పరుగులు జోడించాడు. దీంతో ససెక్స్ 50 ఓవర్లలో 4 వికెట్లకు 400 పరుగుల భారీస్కోరు చేసింది. తర్వాత మిడిలెసెక్స్ 38.1 ఓవర్లలో 243 పరుగుల వద్ద ఆలౌటై 157 పరుగుల తేడాతో ఓడింది.



‘టాప్’లోకి తెలుగు యోధాస్

పుణే: అల్టిమేట్ ఖో–ఖో లీగ్‌లో తెలుగు యోధాస్ జట్టు నాలుగో విజయం నమోదు చేసింది. ముంబై ఖిలాడీస్ జట్టుతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు యోధాస్ 55–43తో గెలిచింది. ఈ విజయంతో తెలుగు యోధాస్ 12 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లోకి దూసుకొచ్చింది. కెప్టెన్ ప్రజ్వల్, సచిన్ భార్గవ్ తెలుగు యోధాస్ విజయంలో కీలకపాత్ర పోషించారు. ప్రజ్వల్ 3 నిమిషాలు డిఫెండ్ చేయగా... సచిన్ 3 నిమిషాల 47 సెకన్లు డిఫెండ్ చేయడంతోపాటు అటాకింగ్‌లో పది పాయింట్లు కూడా స్కోరు చేశాడు. మరో మ్యాచ్‌లో చెన్నై క్విక్‌గన్స్ 53–51తో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది.

సినిమా

కొందరు తమిళ హీరోలకు
కాలం ముందుకు వెళ్లడంలేదు..
వెనక్కి వెళుతోంది. టైమ్ మిషన్ ఎక్కలేదు.
మరి.. ఎలా వెనక్కి వెళ్లారంటే చారిత్రాత్మక చిత్రాలు
చేస్తున్నారు. వెండితెరపై పాతకాలంలోకి వెళ్తున్నారు. ఈ
పీరియాడికల్ ఫిల్మ్స్ కోసం గడియారాన్ని వెనక్కి తిప్పతున్నారు.
ఇక ఆ చిత్రాల గురించి తెలుసుకుందాం.

గడియారం వెనక్కి తిరిగింది!



• విక్రమ్



• సూర్య



• ధనుష్

ప్రముఖ దర్శకుడు మణిరత్నం పదో శతాబ్దం నేపథ్యంలో సాగే ‘పొన్నియిన్ సెల్వన్’ సినిమా తీశారు. కల్కి కృష్ణమూర్తి రచించిన ‘పొన్నియిన్ సెల్వన్’ నవల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. పదో శతాబ్దంలో చోళుల పాలన, రాజనీతి, యుద్ధనీతి వంటి అంశాల ఆధారంగా ‘పొన్నియిన్ సెల్వన్’ సాగుతుంది. ఈ పీరియాడికల్ ఫిల్మ్‌లో విక్రమ్, కార్తీ, ‘జయం’ రవి, ఐశ్వర్యా రాయ్, త్రిష, శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలు పోషించారు. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ సినిమా తొలి భాగం ఈ ఏడాది సెప్టెంబరు 30న విడుదల కానుంది. కాగా ‘పొన్నియిన్ సెల్వన్’ చిత్రంతో పాటు మరో పీరియాడికల్ ఫిల్మ్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు విక్రమ్. పా. రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ ఓ సినిమా చేయనున్నారు. 18వ శతాబ్దపు కథతో సాగనుందని కోలీవుడ్ టాక్. ఇక హీరో సూర్య కూడా పీరియాడికల్ ఫిల్మ్స్‌లో నటించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం వెట్రిమారన్ దర్శకత్వంలో ‘వాడి వాసల్’ సినిమాలో నటిస్తున్నారు. జల్లికట్టు నేపథ్యంలో సాగే ఈ చిత్రం 18వ శతాబ్దపు నేపథ్యంలో ఉంటుంది. కాగా హీరో సూర్య, దర్శకురాలు సుధా కొంగర కాంబినేషన్‌లో వచ్చిన ‘సూరరై పోట్రు’ హిట్ సాధించిన విషయం తెలిసిందే. వీరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుంది. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. అయితే ప్రస్తుతం బాల దర్శకత్వంలో ‘అచలుడు’, శివ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు సూర్య. ఈ రెండు చిత్రాల చిత్రీకరణలు ఓ కొలిక్కి వచ్చిన తర్వాతే సూర్య చేయాల్సిన పీరియాడికల్ ఫిల్మ్ పూర్తి స్థాయిలో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. మరోవైపు ‘కెప్టెన్ మిల్లర్’ అనే పీరియాడికల్ ఫిల్మ్ చేస్తున్నారు ధనుష్. 1930–1940ల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అరుణ్ మాదేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే ధనుష్ హీరోగా నటించాల్సిన మరో చిత్రం ‘ఆయిరత్తిల్ ఒరువన్ 2’. చోళ సామ్రాజ్యానికి సంబంధించిన అంశాల పరిశోధనల నేపథ్యంలో 2010లో వచ్చిన ‘ఆయిరత్తిల్ ఒరువన్’ (తెలుగులో ‘యుగానికి ఒక్కడు’) చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం రూపొందనుంది. అయితే తొలి భాగంలో కార్తీ హీరోగా నటించగా, మలి భాగంలో ధనుష్ హీరోగా నటిస్తారు. సీక్వెల్‌లో కార్తీ పాత్ర కూడా ఉంటుందనే వార్తలు వచ్చాయి. ఇక తొలి భాగానికి దర్శకత్వం వహించిన సెల్వ రాఘవన్‌నే సీక్వెల్‌నూ తెరకెక్కించనున్నారు. కాగా తమిళ, తెలుగు భాషల్లో ధనుష్ ‘సార్’ (తమిళంలో ‘వాత్తి’) సినిమా చేస్తున్నారు. వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకుడు. ఈ సినిమా కథ 2000 నేపథ్యంలో సాగుతుందట. ఇంకోవైపు తమిళ హీరో శివ కార్తికేయన్ ‘మహావీరన్’ (తెలుగులో ‘మహావీరుడు’) అనే సినిమా చేస్తున్నారు. టైటిల్‌ని బట్టి ఇది కూడా పీరియాడికల్ ఫిల్మ్ అయ్యుండొచ్చు. మరి కొందరు తమిళ హీరోలు కూడా పీరియాడికల్ ఫిల్మ్స్ కోసం కొత్త కథలు వింటున్నారు.

క్రైమ్ కామెడీ



• తరుణ్ భాస్కర్, సురేష్‌బాబు, సిద్ధార్థ్

‘పెళ్ళి చూపులు, ఈ నగరానికి ఏమైంది’ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు తరుణ్ భాస్కర్ దాస్యం. తాజాగా ఆయన దర్శకత్వంలో ‘కీడా కోలా’ అనే సినిమా ప్రారంభం అయింది. వీజీ సైన్మా ప్రొడక్షన్స్‌పై శ్రీపాద్ నందిరాజ్, సాయికృష్ణ గద్వాల్, ఉపేంద్ర వర్మ, వివేక్ సుధాంషు, కౌశిక్ నందూరి నిర్మిస్తున్నారు. ‘‘సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ ఇది. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియజేస్తాం. 2023లో పాన్ ఇండియాగా ఈ సినిమా విడుదల కానుంది’’ అని దర్శక–నిర్మాతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో నిర్మాత సురేష్ బాబు, హీరో సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

మాన్‌స్టర్ యాక్షన్



• రాజశేఖర్, ప్రవీణ్ సత్తారు

రాజశేఖర్ హీరోగా పవన్ సాదినేని దర్శకత్వంలో ‘మాన్‌స్టర్’ సినిమా ఆరంభమైంది. మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. తొలి సన్నివేశానికి నిర్మాతలు దామోదర్ ప్రసాద్, ప్రసన్న కుమార్ కెమెరా స్విచ్చాన్ చేయగా, డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్లాప్ కొట్టారు. రాజశేఖర్, నిర్మాతలు బెక్కం వేణు గోపాల్, శివకుమార్ కలిసి దర్శకుడికి స్క్రిప్ట్‌ను అందజేయగా, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్ షాట్‌కి దర్శకత్వం వహించారు. ‘‘ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. తన లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులు, గ్యాంగ్‌స్టర్ల మధ్య ఇరుక్కున్న మాన్‌స్టర్ కథ ఇది’’ అని చిత్రయూనిట్ పేర్కొంది.

నిజమైన ప్రేమకథ

తేజ్ కూరపాటి, అఖిల ఆకర్షణ జంటగా నటించిన చిత్రం ‘నా వెంటపడుతున్న చిన్నాడెవడమ్మా’. వెంకట్ వందెల దర్శకుడు. ముల్లేటి నాగేశ్వరావు నిర్మాణ సారథ్యంలో ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరావు నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబరు 2న విడుదల కానుంది. ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బి. గోపాల్ విడుదల చేసి, ‘‘ఈ సినిమా సాంగ్స్, ట్రైలర్స్ బాగున్నాయి.. సినిమా పెద్ద విజయం సాధించాలి’’ అన్నారు. ‘‘ఇది ఒక అందమైన రియలిస్టిక్ ప్రేమకథ. ఓషోలోని తత్వం, బుద్ధునిలోని సహనం, శ్రీశ్రీలోని రెవలిజం, వివేకానందుడిలోని గుణం ఉండేలా తనికెళ్ల భరణిగారి పాత్రను డిజైన్ చేయడం జరిగింది. నటీనటులు, టెక్నీషియన్స్ ఫుల్ సపోర్ట్ చేశారు’’ అన్నారు వెంకట్ వందెల. ‘‘నేను సోలో హీరోగా నటించిన తొలి చిత్రం ఇది’’ అన్నారు తేజ్ కూరపాటి. ‘‘ద్వారకా తిరుమలైన చిన్న తిరుపతిలో ఈ చిత్రం షూటింగ్ చేశాం. అనుకున్న టైమ్‌కు, అనుకున్న బడ్జెట్‌లో సినిమా పూర్తి చేశాం’’ అన్నారు ముల్లేటి కమలాక్షి.



• రాజశేఖర్, బి.గోపాల్, అఖిల, కమలాక్షి

అహం లేని బంధం వైభవంగా ఉంటుంది - గిరీశాయ



• గిరీశాయ, బీవీఎస్ఎన్ ప్రసాద్, వైష్ణవ్ తేజ్, కేతికా శర్మ

‘‘**రం**గ రంగ వైభవంగా’ ట్రైలర్ ఎంత బాగుందో సినిమా అంతకంటే బాగుంటుంది. బీవీఎస్ఎన్ ప్రసాద్‌గారివల్లే ఓ మంచి టీమ్ కలిసి చక్కని సినిమాను తీసుకొస్తున్నాం. మా చిత్రాన్ని ఎంజాయ్ చేసి, సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను’’ అని వైష్ణవ్ తేజ్ అన్నారు. గిరీశాయ దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్, కేతికా శర్మ జంటగా నటించిన చిత్రం ‘రంగ రంగ వైభవంగా’. బాపినీడు .బి సమర్పణలో బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 2న విడుదలవుతున్న సందర్భంగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ‘‘అహం లేని ఏ బంధం అయినా ‘రంగ రంగ వైభవంగా’ ఉంటుందని చెప్పటమే మా సినిమా కథ’’ అన్నారు గిరీశాయ. ‘‘మా సినిమా పెద్ద హిట్టవుతుందనే నమ్మకం ఉంది’’ అన్నారు బీవీఎస్ఎన్ ప్రసాద్.

సెప్టెంబర్ 1 నుంచి షూటింగ్స్ పునః ప్రారంభం

- అత్యవసరం అంటే ఈ నెల 25 నుంచే అనుమతి



‘‘**చి**త్రపరిశ్రమలోని సమస్యలు పరిష్కరించడానికి షూటింగ్స్ నిలిపివేసినప్పటి నుంచి పలు సమావేశాలు ఏర్పాటు చేసి, చర్చించాం. ఇందులో భాగంగా అందర్నీ సమన్వయ పరచడానికి ఎగ్జిబిటర్స్, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్‌తో పాటు 24 క్రాఫ్ట్స్‌కు చెందిన యూనియన్స్, కౌన్సిల్స్‌తో చర్చించాం. సెప్టెంబర్ 1నుంచి యథావిధిగా షూటింగ్స్ చేసుకోవచ్చనే నిర్ణయానికి వచ్చాం’’ అని ‘దిల్’ రాజు అన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఆగస్టు 1నుంచి షూటింగ్‌లు నిలిపివేసిన విషయం విదితమే. సెప్టెంబర్ 1నుంచి షూటింగ్స్ పునః ప్రారంభించుకోవచ్చని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాతలు వెల్లడించారు. ‘దిల్’ రాజు మాట్లాడుతూ– ‘‘తెలుగు రాష్ట్రాల్లో 1800 థియేటర్లు ఉన్నాయి. వీపీఎఫ్ చార్జీల విషయంలో క్యూబ్, యూఎఫ్‌ఓలతో సంప్రదించి, అగ్రిమెంట్ విధానంలో నిర్ణయాలను తీసుకున్నాం. అలాగే టికెట్స్, తినుబండారాలు వంటివాటి ధరలు ప్రేక్షకులకు అందుబాటులో ఉంటాయి. పెద్ద సినిమాలకు బడ్జెట్ బట్టి టికెట్ ధరలను పెంచుకునే వెసులుబాటు ఉంటుంది. మరికొన్ని క్రాఫ్ట్స్‌తో చర్చించి ఈ నెల 30న పూర్తి విషయాలను వెల్లడిస్తాం’’ అన్నారు. సి. కల్యాణ్ మాట్లాడుతూ– ‘‘ముందుగా షూటింగ్స్ ప్రారంభించాలనుకునేవారు ఫిల్మ్ చాంబర్‌ను సంప్రదిస్తే ఈ నెల 25 నుంచి అనుమతులు ఇస్తాం’’ అన్నారు.

వెండితెరకు సత్యసాయి జీవితం




• సి. కల్యాణ్, మురళీమోహన్, సాయి ప్రకాష్, సుమన్, సాయికుమార్

ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తి సత్య సాయి బాబా జీవితం వెండి తెరపైకి రానుంది. ‘శ్రీ సత్యసాయి అవతారం’ పేరుతో రూపొందనున్న ఈ చిత్రానికి కన్నడ, తెలుగు భాషల్లో సుపరిచితుడైన సాయిప్రకాష్ దర్శకత్వం వహించనున్నారు. ఇది ఆయనకి 100వ చిత్రం. డా. దామోదర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా లోగోను నటులు మురళీమోహన్, సుమన్, నిర్మాత సి. కల్యాణ్ ఆవిష్కరించారు. సాయి ప్రకాష్ మాట్లాడుతూ– ‘‘ఓ రోజు సత్యసాయి బాబాని కలిసినప్పుడు ‘ఏం కావాలి?’ అని అడిగితే, ‘మీ ప్రేమ కావాలి’ అని చెప్పాను. నేను తీసిన ‘షిర్డి సాయి’ సినిమాని స్వామివారు చూసి, అభినందించారు. అలాంటిది ఇప్పుడు ఆ సత్య సాయిపై సినిమా చేసే భాగ్యం కలిగింది. ఈ సినిమాను రెండు భాగాలుగా తీయాలని సంకల్పించాం’’ అన్నారు. ‘‘డాక్టర్‌గా స్వామివారి సేవలో తరించాను. సాయిప్రకాష్ గారు ఈ సినిమా గురించి చెప్పగానే నిర్మిస్తాను అన్నాను’’ అన్నారు డా. దామోదర్.

రాక్‌స్టార్ ఎలా అయ్యాడు?

గౌతమ్ కృష్ణ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం ‘ఆకాశ వీధుల్లో’. పూజితా పొన్నాడ హీరోయిన్. మనోజ్ జేడీ, డా. డీజే మణికంఠ నిర్మించిన ఈ సినిమా సెప్టెంబరు 2న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. కథారచయిత, హీరో, దర్శకుడు గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ– ‘‘చిన్నప్పటి నుంచి నాకు నటన అంటే ఇష్టం. నా ఆసక్తి చూసిన మా నాన్నగారు డాక్టర్ పూర్తయ్యాక నటనవైపు రమ్మన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి, నటనలో శిక్షణ తీసుకుని ఇండస్ట్రీకి వచ్చాను. ఓ టీనేజ్ అబ్బాయి రాక్‌స్టార్ ఎలా అయ్యాడు? అన్నదే ‘ఆకాశ వీధుల్లో’ కథ’’ అన్నారు. ‘‘మా అబ్బాయి గౌతమ్ కృష్ణ హీరోగా, డైరెక్టర్‌గా చేశాడు. మా సినిమాని ఆదరించాలి’’ అన్నారు మనోజ్ జేడీ. సంగీత దర్శకుడు జూడా శాండీ (రాజేష్ రాధాకృష్ణన్), రచయిత పరశురామ్ పాల్గొన్నారు.



• మనోజ్, గౌతమ్ కృష్ణ

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	257	59,031
నిఫ్టీ ▲	87	17,577

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)			
నాస్‌డాక్	12,391	▲	10
డోజోన్స్	32,907	▼	156
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,488	▼	46
డాక్స్	13,194	▼	36
షాంఘై	3,276	▼	1
నికాయ్	28,453	▼	342

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

అదానీ గ్రూప్ చేతికి ఎన్‌డీటీవీ!

- వాటాదారులకు ఓపెన్ ఆఫర్
- 26 శాతం వాటా కొనుగోలుకి రెడీ
- రూ. 294 ధరలో రూ. 493 కోట్లు వెచ్చింపు
- మెజారిటీ వాటావైపు అదానీ అడుగులు



అటు సంపదలోనూ, ఇటు విభిన్న వ్యాపార విస్తరణలోనూ పోటీ పడుతున్న కార్పొరేట్ దిగ్గజాలు ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ తాజాగా మీడియా విభాగంలోనూ సై అంటున్నారు. రుణాలను ఈక్విటీగా మార్పు చేసుకోవడం ద్వారా ఎన్‌డీటీవీలో 29 శాతానికిపైగా వాటాను అదానీ గ్రూప్ సొంతం చేసుకుంది. మెజారిటీ వాటాపై కన్నేసింది. ఇప్పటికే బ్రాడ్‌క్యాస్టింగ్ సంస్థ నెట్‌వర్క్ 18ను ముకేశ్ అంబానీ చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే!!

న్యూఢిల్లీ: వార్తా చానళ్ల మీడియా సంస్థ న్యూఢిల్లీ టెలివిజన్ లిమిటెడ్(ఎన్‌డీటీవీ)లో మెజారిటీ వాటాను సొంతం చేసుకునేందుకు ప్రయివేట్ రంగ దిగ్గజం అదానీ గ్రూప్ పావులు కదుపుతోంది. దీనిలో భాగంగా సాధారణ వాటాదారుల నుంచి 26 శాతం వాటా కొనుగోలుకి ఓపెన్ ఆఫర్‌ను ప్రకటించింది. ఇందుకు షేరుకి రూ. 294 ధరను నిర్ణయించింది. తద్వారా రూ. 4 ముఖ విలువగల దాదాపు 1.68 కోట్ల షేర్లను చేజిక్కించుకోవాలని చూస్తోంది. ఇందుకు రూ. 493 కోట్లు వెచ్చించనుంది. క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిబంధనలకంటే ఆఫర్ ధర అధికమని ఈ సందర్భంగా కంపెనీ పేర్కొంది. ఎన్ఎస్ఈలో ఎన్‌డీటీవీ షేరు సోమవారం ముగింపు ధర రూ. 359కాగా.. ఈ వార్తల నేపథ్యంలో మంగళవారం షేరుకి భారీ డిమాండ్ నెలకొంది. దీంతో 5 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకి (రూ. 18 లాభపడి) రూ. 377 వద్ద ముగిసింది. ఇది 52 వారాల గరిష్టంకాగా.. ఓపెన్ ఆఫర్ ధర కంటే 28% అధికం!

55 శాతానికి

ఎన్‌డీటీవీలో వారంట్ల మార్పిడి ద్వారా అదానీ గ్రూప్ దాదాపు 30% వాటాను సొంతం చేసుకుంది. దీంతో పబ్లిక్ నుంచి మరో 26% వాటా కొనుగోలుకి ఓపెన్ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ విజయవంతమైతే ఎన్‌డీటీవీలో 55%పైగా వాటాను అదానీ గ్రూప్ పొందే వీలుంది. ఏఎంజీ మీడియా నెట్‌వర్క్స్‌కు పూర్తి అనుబంధ సంస్థ విశ్వప్రధాన్ కమర్షియల్ ప్రయివేట్ లిమిటెడ్(వీసీపీఎల్) వారంట్లను మార్పిడి చేసుకోవడం ద్వారా ఆర్ఆర్‌పీఆర్ హోల్డింగ్ ప్రయివేట్‌లో 99.5% వాటాను చేజిక్కించుకుంది. దీంతో ఎన్‌డీటీవీలో ఆర్ఆర్‌పీఆర్‌కు గల 29.18% వాటాను పొందింది. ఎన్‌డీటీవీ ప్రమోటర్ కంపెనీ ఆర్ఆర్‌పీఆర్. వెరసి వీసీపీఎల్‌తో పాటు అదానీ మీడియా నెట్‌వర్క్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉమ్మడిగా ఓపెన్ ఆఫర్‌ను ప్రకటించాయి. 26% వాటాకు సమానమైన 1,67,62,530 షేర్లను వాటాదారుల నుంచి కొనుగోలు చేయనున్నాయి. ఎన్‌డీటీవీ వ్యవస్థాపకులు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌లకు సంస్థలో సంయుక్తంగా 32.26% వాటా ఉంది. కాగా.. అదానీ గ్రూప్ రూ. 114 కోట్లకు కొనుగోలు చేసిన వీసీపీఎల్ గతంలో ముకేశ్ అంబానీ గ్రూప్ సంస్థ కావడం కొసమెరుపు!

> **మాతో చర్చించ లేదు**
>
> 
>
> వారంట్ల మార్పిడి ద్వారా ఆర్ఆర్‌పీఆర్‌లో వాటా చేజిక్కించుకున్న విషయంపై ప్రమోటర్లతో వీసీపీఎల్ చర్చించలేదు. అనుమతి కోరలేదు. ఈ విషయంవీసీపీఎల్ జారీ నోటీసు ద్వారా ఈరోజే ప్రమోటర్లకు తెలిసింది. వాటా విక్రయించేందుకు ప్రమోటర్లు ఎవరితోనూ చర్చించడంలేదు'.
>
> – ఎన్‌డీటీవీ

అప్పుల కుప్ప.. అదానీ గ్రూప్: క్రెడిట్‌సైట్స్

న్యూఢిల్లీ: కరెంటు నుంచి సిమెంటు వరకూ వివిధ రంగాల్లో కార్యకలాపాలు విస్తరించిన పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్.. స్థాయికి మించి అత్యధికంగా రుణాలు తీసుకున్నట్లు (ఓవర్‌లీవరేజ్) రేటింగ్స్ ఏజెన్సీ ఫిచ్ గ్రూప్‌లో భాగమైన క్రెడిట్‌సైట్స్ వెల్లడించింది. భారీగా అప్పులు తీసుకుని ప్రస్తుత, కొత్త వ్యాపారాల్లో ఇన్వెస్ట్ చేస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఒకవేళ పరిస్థితి తల్లకిందులైతే .. రుణాల ఆధారిత వృద్ధి ప్రణాళికలు బెడిసికొట్టి, తీవ్ర రుణ సంక్షోభంలో చిక్కుకుపోయే ముప్పు ఉందని హెచ్చరించింది. ఫలితంగా గ్రూప్ కంపెనీల్లో ఒకటి పైగా సంస్థలు దివాలా తీసే అవకాశాలు ఉన్నాయని క్రెడిట్‌సైట్స్ పేర్కొంది. 2022 ఆర్థిక సంవత్సరం ఆఖరు నాటికి దేశీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయిన ఆరు అదానీ గ్రూప్ సంస్థల రుణభారం రూ. 2,30,900 కోట్లుగా ఉంది. చేతిలో నగదును మినహాయిస్తే ఇది రూ. 1,72,900 కోట్లుగా ఉంటుంది.

రోడ్ ప్రాజెక్టులకు క్యాపిటల్ మార్కెట్ల నుంచి నిధులు

కేంద్ర మంత్రి గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ: దేశీ క్యాపిటల్ మార్కెట్ల నుంచి రహదారి ప్రాజెక్టులకు పెట్టుబడులను సమీకరించనున్నట్లు రోడ్ రవాణా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా వెల్లడించారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్(ఇన్విట్స్) ద్వారా నిధులను సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. రిటైల్ ఇన్వెస్టర్లను రూ. 10 లక్షలకు మించకుండా పెట్టుబడికి అనుమతించనున్నట్లు తెలియజేశారు. తద్వారా 7–8 శాతం హామీగల రిటర్నులకు వీలుంటుందని ఫిక్కీ సదస్సులో తెలియజేశారు. వచ్చే నెలలోనే ఇన్విట్స్‌కు తెరతీయనున్నట్లు చెప్పారు. వీటిని స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ చేయడం ద్వారా ఇన్వెస్టర్లు ఈ యూనిట్లలో లావాదేవీలు చేపట్టేందుకు వీలు కల్పించనున్నట్లు వివరించారు. ఇన్విట్స్ ద్వారా ఫండ్ తరహాలో ఇన్వెస్టర్ల నుంచి సమీకరించిన నిధులను రిటర్నులకు వీలుగా మౌలిక రంగంలో ఇన్వెస్ట్ చేసే సంగతి తెలిసిందే.



2 లక్షల కి.మీ లక్ష్యం

నిర్మాణం, నిర్వహణ, బదిలీ(బీవోటీ) విధానంలో తిరిగి ప్రాజెక్టులను అనుమతించనున్నట్లు మంత్రి వెల్లడించారు. 2024కల్లా జాతీయ రహదారుల నెట్‌వర్క్‌ను 2 లక్షల కిలోమీటర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2014 ఏప్రిల్‌కల్లా 91,287 కిలోమీటర్లుగా ఉన్న ఈ నెట్‌వర్క్‌ను 2021 నవంబర్‌కల్లా 1,40,937 కి.మీ.కు పెంచిన విషయాన్ని ప్రస్తావించారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని ప్రత్యామ్నాయ ఇంధనాలతో రీప్లేస్ చేయడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. దేశీయంగా రోడ్ల నిర్మాణం, నదుల అనుసంధానం, వేస్ట్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ ప్లాజా, నీటిపారుదల, రోప్ వేలు, కేబుల్ కార్ ప్రాజెక్టులలో భారీ అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. సమీప కాలంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ద్వారా వివిధ రోడ్ ప్రాజెక్టులను మానిటైజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇన్విట్స్, టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ తదితర మార్గాలను ఇందుకు ఎంచుకోనున్నట్లు తెలియజేశారు.

మార్కెట్.. ఆద్యంతం ఊగిసలాట

- రెండు రోజుల నష్టాలకు బ్రేక్
- 1027 పాయింట్ల పరిధిలో ట్రేడైన సెన్సెక్స్
- రాణించిన బ్యాంకింగ్, మెటల్, ఆటో
- ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

ముంబై: బ్యాంకింగ్, మెటల్, ఆటో షేర్లు రాణించడంతో మంగళవారం స్టాక్ సూచీల రెండురోజుల నష్టాలకు తెర పడింది. ఇంట్రాడేలో 1027 పాయింట్ల పరిధిలో ట్రేడైన సెన్సెక్స్ చివరికి 257 పాయింట్ల లాభంతో 59,031 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 280 పాయింట్ల మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసేసరికి 87 పాయింట్లను బలపడి 17,577 వద్ద నిలిచింది. తీవ్ర ఒడిదుడుకుల మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ట్రెండ్‌ను కనబరిచాయి. సాఫ్ట్‌వేర్ కంపెనీలు వేరియబుల్ పేలో కోత విధిస్తుండంతో ఐటీ కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బీఎస్ఈ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు ఒకశాతం చొప్పున పతనమయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.563 కోట్ల షేర్లను కొన్నారు. దేశీయ ఇన్వెస్టర్లు రూ.215 కోట్ల షేర్లను అమ్మేశారు. యూరప్‌లో ఇంధన ధరల పెరుగుదలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ట్రేడ్ అవుతున్నాయి. ''తీవ్ర ఒడిదుడుకుల ట్రేడింగ్.. మార్కెట్లో ఇప్పటికీ భయాందోళనలు నెలకొని ఉన్నాయనేందుకు సంకేతం. అయితే పురోగమిస్తున్న దేశ ఆర్థిక వ్యవస్థ ఇన్వెస్టర్లకు విశ్వాసాన్నిచ్చింది. జాక్సన్ హోల్ సింపోజియం వార్షిక చర్చా సమావేశం(బుధవారం)తో సహా పలు దేశాల స్థూల ఆర్థిక గణాంకాల వెల్లడి నేపథ్యంలో రానున్న రోజుల్లో ఊగిసలాట కొనసాగవచ్చు. నిఫ్టీ 17,700 స్థాయి వద్ద కీలక నిరోధాన్ని ఛేదించాల్సి ఉంటుంది'' అని కోటక్ సెక్యూరిటీస్ ఈక్విటీ రీసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ తెలిపారు.



అదానీ షేర్లకు అమ్మకాల సెగ

అదానీ గ్రూప్ స్థాయికి మించి రుణాలు తీసుకున్నట్లు ఫిచ్ రేటింగ్ ఏజెన్సీకి చెందిన క్రెడిట్‌సైట్స్ నివేదిక వెల్లడించడంతో అదానీ కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు ఐదు శాతం నష్టపోయాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ సహా పలు గ్రూప్ కంపెనీల షేర్లు 1% నుంచి 4%మేర పతనమయ్యాయి.

స్టిచ్ టెక్స్‌టైల్స్ ఐపీవో రద్దు

మెన్స్‌వేర్ ఫ్యాషన్ బ్రాండ్ బార్సెలోనా గ్రూప్‌నకు చెందిన స్టిచ్ టెక్స్‌టైల్స్ కంపెనీ రూ.200 కోట్ల ఐపీఓను రద్దు చేసుకుంది. ఈ ఏడాది జూన్ 17న సెబీకి సమర్పించిన ముసాయిదా పత్రాలను మంగళవారం ఉపసహరించుకుంది. పబ్లిక్ ఇష్యూ రద్దుకు గల కారణాలను కంపెనీ తెలపలేదు.

ఆడి కార్ల రేట్ల పెంపు..

వచ్చే నెల నుంచి 2.4% వరకూ పెరుగుదల

న్యూఢిల్లీ: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల సంస్థ ఆడి తమ వాహనాల ధరలను 2.4 శాతం వరకూ పెంచనున్నట్లు వెల్లడించింది. ఇవి సెప్టెంబర్ 20 నుండి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ముడి వస్తువుల ధరలు, సరఫరా వ్యవస్థ వ్యయాలు పెరగడం ఇందుకు కారణమని ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. ఆడి ఇండియా .. భారత్‌లో ఏ4, ఏ6, ఏ8 ఎల్, క్యూ5 తదితర మోడల్స్‌ను విక్రయిస్తోంది. ఈ–ట్రాన్ బ్రాండ్ కింద ఎలక్ట్రిక్ వాహనాలను కూడా అమ్ముతోంది.



బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	51,421
బంగారం (99.5 స్వచ్ఛత)	51,215
వెండి (కిలో)	55,000

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

24-8-2022	
విశాఖ	438–00
చిత్తూరు	463–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	438–00
విజయవాడ	438–00
రిటైల్ ధర (డజను)	66.00
23-8-2022 ఫామ్ ధర...	
హైదరాబాద్	414–00
వరంగల్	416–00
రిటైల్ ధర	4.75

విదేశాల్లో వ్యూహాత్మక పెట్టుబడులకు ఓకే..

న్యూఢిల్లీ: దేశీ కార్పొరేట్ కంపెనీలు విదేశాల్లో ఇంధనం, సహజ వనరులు వంటి వ్యూహాత్మక రంగాల్లో, నిర్దేశిత పరిమితులకు మించి పెట్టుబడులు పెట్టేందుకు అనుమతిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అయితే, ఇందుకోసం అవసరమైన అనుమతులను ముందస్తుగా తీసుకోవాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ పేర్కొంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ల మధ్య వ్యత్యాసాన్ని స్పష్టం చేసేలా కేంద్రం సోమవారం రెండు గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసింది. గత నిబంధనల ప్రకారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లకు ప్రత్యేక నిర్వచనం లేదు. తాజాగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలు 2022కి వివరణనిస్తూ ఆర్థికేతర రంగ సంస్థ .. ఆర్థిక సేవలు అందించే (బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ మినహా) విదేశీ సంస్థలో ఆటోమేటిక్ పద్ధతిలో ప్రత్యక్షంగా పెట్టుబడులు పెట్టొచ్చని ఆర్థిక శాఖ మంగళవారం తెలిపింది. కొత్తగా వ్యూహాత్మక రంగాల కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టినట్లు, ఈ విధానంలో విదేశీ పెట్టుబడుల నిబంధనల్లో నిర్దేశించిన పరిమితులకు మించి పెట్టుబడులను అనుమతించేందుకు ప్రభుత్వానికి అధికారాలు ఉంటాయని పేర్కొంది.



భవిత

• ప్రభుత్వ ఉద్యోగాల సమాచారం- జాబ్ పాయింట్ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

జాబ్ పాయింట్

ములుగు అటవీ కళాశాలలో ప్రొఫెసర్ పోస్టులు

తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాలో ఉన్న ఫారెస్ట్ కాలేజీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో టీచింగ్ పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ(తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 27
» **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్–02, అసోసియేట్ ప్రొఫెసర్–04,అసిస్టెంట్ ప్రొఫెసర్–21
» **అర్హతలు:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎమ్మెస్సీ, ఎంసీఏ, ఎంటెక్, ఎంవీఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు బోధన, పరిశోధన అనుభవం ఉండాలి.
» **వయోపరిమితి:** 01.07.2022 నాటికి 21 నుంచి 61ఏళ్ల మధ్య ఉండాలి.
» **వేతనం:** నెలకు ప్రొఫెసర్‌కు రూ.1,44,200, అసోసియేట్ ప్రొఫెసర్‌కు రూ.1,31,400, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.57,700 ఉంటుంది.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ స్కోర్, అకడెమిక్/రీసెర్చ్ యాక్టివిటీ, బోధన అనుభవం, రీసెర్చ్ పబ్లికేషన్స్, ఇంటర్వ్యూ కమ్ డెమోల ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.
» **ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం:** 06.09.2022
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:**27.09.2022
» **వెబ్‌సైట్:** https://www.tspsc.gov.in/

స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌లో స్టెనోగ్రాఫర్ పోస్టులు

న్యూఢిల్లీలోని స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) వివిధ మంత్రిత్వ శాఖల్లో/విభాగాల్లో/సంస్థల్లో ఖాళీగా ఉన్న స్టెనోగ్రాఫర్ గ్రేడ్–సి(గ్రూప్ బి, నాన్ గెజిటెడ్), స్టెనోగ్రాఫర్ గ్రేడ్ డి(గ్రూప్ సి) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. స్టెనోగ్రాఫర్ గ్రేడ్ డి పోస్టులకు పురుషులు మాత్రమే అర్హులు.

» **పోస్టులు:** స్టెనోగ్రాఫర్ గ్రేడ్–సి (గ్రూప్–బి, నాన్ గెజిటెడ్), స్టెనోగ్రాఫర్ గ్రేడ్–డి (గ్రూప్–సి)
» **అర్హత:** ఇంటర్మీడియట్/తత్సమాన ఉత్తీర్ణులవ్వాలి. స్టెనోగ్రఫీలో నైపుణ్యం ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.
» **వయసు:** 01.01.2022 నాటికి స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి పోస్టులకు 18–30 ఏళ్లు, గ్రేడ్ డి పోస్టులకు 18–27 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలు:** గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 05.09.2022
» **చలానా ద్వారా చెల్లింపు చివరితేది:**06.09.2022
» **వెబ్‌సైట్:** https://ssc.nic.in

ఇన్‌కాయిస్‌లో 138 ఉద్యోగాలు

హైదరాబాద్‌లోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఇన్‌కాయిస్).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 138
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్ 3–09, ప్రాజెక్ట్ సైంటిస్ 2–23, ప్రాజెక్ట్ సైంటిస్ట్1–59, ప్రాజెక్ట్ అసిస్టెంట్–36, ప్రాజెక్ట్ సైంటిఫిక్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్–06, ఎక్స్‌పర్ట్/కన్సల్టెంట్–05.
» **అర్హత:**పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఎస్సీ, బీసీఏ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్,ఎంఎస్సీ(టెక్),ఎంఎఫ్ఎస్సీ,పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 09.09.2022
» **వెబ్‌సైట్:** www.incois.gov.in

ఇండియన్ నేవీలో 112 ట్రేడ్స్‌మ్యాన్ మేట్ పోస్టులు

హెడ్‌క్వార్టర్స్ అండమాన్–నికోబార్ కమాండ్‌లోని వివిధ యూనిట్లలో.. గ్రూప్–సి నాన్ గెజిటెడ్‌గా ట్రేడ్స్ మ్యాన్ మేట్ పోస్టుల భర్తీకి భారత నౌకాదళం ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 112
» **అర్హత:** పదో తరగతి, సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణులవ్వాలి.
» **ట్రేడులు:** కార్పెంటర్,కంప్యూటర్ హార్డ్‌వేర్–నెట్‌వర్క్ మెయింటెనెన్స్, కంప్యూటర్ ఆపరేటర్–ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రీషియన్ పవర్ డిస్ట్రిబ్యూషన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్స్, ఎలక్ట్రీషియన్ పవర్ డిస్ట్రిబ్యూషన్,ఎలక్ట్రానిక్స్ మెకానిక్స్, ఎలక్ట్రోప్లేటర్, ఫిట్టర్, ఫౌండ్రీమ్యాన్, ఇండస్ట్రీయల్ పెయింటర్ తదితరాలు.
» **వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** దరఖాస్తుల స్క్రీనింగ్, రాత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేది:** 06.09.2022
» **వెబ్‌సైట్:** joinindiannavy.gov.in

న్యాయం చేసే లా!

» ఇంటర్‌తోనే నేషనల్ 'లా' యూనివర్సిటీల్లో బీఏ ఎల్ఎల్‌బీ
» క్లాట్‌లో ర్యాంకు ద్వారా ప్రవేశాలు ఖరారు
» డిసెంబర్ 18న క్లాట్–2023
» మొదలైన దరఖాస్తు ప్రక్రియ

న్యాయశాస్త్రం.. సంప్రదాయ న్యాయవాద వృత్తి మొదలు కార్పొరేట్ సంస్థల్లో సైతం నేడు కొలువులు సొంతం చేసుకోవచ్చు. 'లా'లో రాణించాలంటే.. అకడమిక్‌గా అద్భుత నైపుణ్యాలు ఉండాలి. అలాంటి నైపుణ్యాలు అందించే వేదికలే.. నేషనల్ లా యూనివర్సిటీలు! వీటిల్లో ఇంటర్మీడియెట్ అర్హతతోనే అయిదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీలో ప్రవేశం పొందొచ్చు! అందుకోసం జాతీయ స్థాయిలో నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్(క్లాట్)లో ర్యాంకు సాధించాలి. తాజాగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి క్లాట్-2023 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో.. క్లాట్‌తో ప్రయోజనాలు, పరీక్ష విధానం, భవిష్యత్తు అవకాశాలపై ప్రత్యేక కథనం..



ఇంజనీరింగ్‌కు ఐఐటీలు,మేనేజ్‌మెంట్ విద్యకు ఐఐఎంల మాదిరిగానే ఉన్నత ప్రమాణాలతో న్యాయ విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటైన విద్యాసంస్థలు.. నేషనల్ లా యూనివర్సిటీస్. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 22 న్యాయ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో బ్యాచిలర్, పీజీ స్థాయి కోర్సుల్లో ప్రవేశాలకు క్లాట్-యూజీ, క్లాట్-పీజీ నిర్వహిస్తున్నారు. క్లాట్-యూజీ ద్వారా అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ ఎల్ఎల్‌బీ కోర్సులో ప్రవేశం లభిస్తుంది. అలాగే క్లాట్-పీజీ ద్వారా ఎల్ఎల్ఎంలో అడ్మిషన్ పొందొచ్చు.

అర్హతలు

- **క్లాట్–యూజీ:** 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 40 శాతం మార్కులు సాధించాలి. చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి గరిష్ఠ వయోపరిమితి నిబంధన లేదు.
- క్లాట్–పీజీకి దరఖాస్తు చేసుకునేందుకు కనీసం 50 శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ/బీఏ-ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణులై ఉండాలి. రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు కనీసం 45 శాతం మార్కులు రావాలి.

క్లాట్–యూజీ ఇలా

- క్లాట్–యూజీ పరీక్ష మొత్తం 150 మార్కులకు ఉంటుంది. ఇందులో అయిదు విభాగాలు ఉంటాయి. అవి..ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో 28 నుంచి 32 ప్రశ్నలు; జీకే అండ్ కరెంట్ అఫైర్స్‌లో 35 నుంచి 39 ప్రశ్నలు; లీగల్ రీజనింగ్‌లో 35 నుంచి 39 ప్రశ్నలు; లాజికల్ రీజనింగ్‌లో 28 నుంచి 32 ప్రశ్నలు; క్వాంటిటేటివ్ టెక్నిక్స్‌లో 13 నుంచి 17 ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. పరీక్ష సమయం రెండు గంటలు.
- ఇంగ్లిష్ లాంగ్వేజ్, కరెంట్ అఫైర్స్, లీగల్ రీజనింగ్, లాజికల్ రీజనింగ్‌లలో పూర్తిగా ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలే అడుగుతారు.
- క్వాంటిటేటివ్ టెక్నిక్స్ విభాగంలోనూ గ్రాఫ్, టేబుల్స్, డయాగ్రమ్స్ ఆధారిత ప్రశ్నలు ఉంటాయి.

క్లాట్–పీజీ..

- బీఏ–ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్‌బీ అర్హతగా నేషనల్ లా యూనివర్సిటీల్లోని ఎల్ఎల్ఎం స్పెషలైజేషన్లలోని సీట్ల భర్తీకి నిర్వహించే క్లాట్–పీజీ పరీక్షను 120 ప్రశ్నలు–120 మార్కులకు నిర్వహిస్తారు. వీటిని కూడా ప్యాసేజ్ ఆధారితంగా ఆబ్జెక్టివ్ ప్రశ్నలుగా అడుగుతారు. పరీక్ష సమయం రెండు గంటలు.
- పరీక్షలో కాన్‌స్టిట్యూషనల్ లా సంబంధిత ప్రశ్నలు, జ్యూరిస్పుడెన్స్, అడ్మినిస్ట్రేటివ్ లా, లా ఆఫ్ కాంట్రాక్ట్, టార్ట్స్, ఫ్యామిలీ లా, క్రిమినల్ లా, ప్రాపర్టీ లా, కంపెనీ లా, పబ్లిక్ ఇంటర్నేషనల్ లా, ట్యాక్స్ లా, ఎన్విరాన్‌మెంటల్ లా, లేబర్ అండ్ ఇండస్ట్రియల్ లా విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

విజయం సాధించండి'లా'!

ఇంగ్లిష్ లాంగ్వేజ్

అభ్యర్థుల్లోని ఇంగ్లిష్ లాంగ్వేజ్ నైపుణ్యాన్ని పరిశీలించే ఈ విభాగంలో.. ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలు ఉంటాయి. ఇందులో రాణించడానికి కాంప్రహెన్షన్, ప్యాసేజ్ రీడింగ్‌పై అవగాహన పెంచుకోవాలి. సునిశిత పరిశీలన నైపుణ్యం, ఇచ్చిన ప్యాసేజ్ సారాంశాన్ని గ్రహించడం, ప్యాసేజ్ ప్రధాన ఉద్దేశం తెలుసుకోవడం వంటి నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇందుకోసం జనరల్ ఎస్సేలు, న్యూస్ పేపర్ ఎడిటోరియల్స్, ఇతర ముఖ్య ప్రచురణలు చదవాలి.

కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్

ఈ విభాగం నుంచి కూడా ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలే అడుగుతారు. సమకాలీన అంశాలు, కళలు, సంస్కృతి, అంతర్జాతీయ వ్యవహారాలు, ప్రాధాన్యత కలిగిన చారిత్రక అంశాలకు సంబంధించిన ప్యాసేజ్‌లు ఇచ్చి.. వీటి నుంచి ప్రశ్నలు అడుగుతారు. అభ్యర్థులు జాతీయోద్యమంలో కీలక ఘట్టాలపై దృష్టి పెట్టాలి. భారత రాజ్యాంగానికి సంబంధించి రాజ్యాంగ రూపకల్పన నుంచి తాజా సవరణల వరకు అన్నీ తెలుసుకోవాలి. కరెంట్ అఫైర్స్‌కు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో ద్వైపాక్షిక ఒప్పందాలు, ముఖ్యమైన సంఘటనలు, సదస్సులు గురించి పూర్తి స్థాయిలో పట్టు సాధించాలి.

లీగల్ రీజనింగ్

ఈ విభాగం ద్వారా అభ్యర్థుల న్యాయపరమైన దృక్పథం, సహేతుక ఆలోచన ధోరణి, నిర్ణయ సామర్థ్యాలను పరిశీలిస్తారు.ఈ విభాగంలోనూ ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలే ఎదురవుతాయి. సంబంధిత ప్యాసేజ్‌ల నుంచి నిబంధనలు,సిద్ధాంతాలు,ఫ్యాక్ట్స్, వాటిద్వారా చోటు చేసుకుంటున్న మార్పులకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. ముఖ్యమైన చట్టాలు,న్యాయ శాఖకు సంబంధించి ఇటీవల కాలంలో చోటు చేసుకున్న తాజా పరిణామాలు, లీగల్ టెర్మినాలజీపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఈ విభాగంలో మంచి మార్కులు సాధించొచ్చు.

లాజికల్ రీజనింగ్

ఈ విభాగంలో అభ్యర్థుల్లోని తార్కిక విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నలు అడుగుతారు. ఇందులో ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఈ విభాగంలో రాణించాలంటే.. ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలు; అసెర్షన్ అండ్ రీజనింగ్ విధానం ప్రశ్నలపై పట్టు సాధించాలి. ఇందుకోసం సిలాజిజమ్, కోడింగ్–డీకోడింగ్, డైరెక్షన్, అనాలజీ, సిరీస్, సీటింగ్ అరేంజ్‌మెంట్ వంటి అంశాలపై అవగాహన పొందాలి. స్టేట్‌మెంట్ ఆధారిత ప్రశ్నల కోసం కంపేరిటివ్ అప్రోచ్‌ను అలవర్చుకోవాలి.

క్వాంటిటేటివ్ టెక్నిక్స్

ఈ విభాగంలో మంచి మార్కులు సాధించాలంటే..ముందుగా పదో తరగతి స్థాయిలోని గణిత అంశాలపై పట్టు సాధించాలి. గత ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే అర్థమెటిక్‌కు కొంత ఎక్కువ వెయిటేజీ కనిపిస్తోంది. కాబట్టి పర్సంటేజెస్, టైమ్ అండ్ డిస్టెన్స్, టైమ్ అండ్ స్పీడ్, యావరేజెస్, రేషియో తదితర అంశాలను బాగా ప్రాక్టీస్ చేయాలి. గ్రాఫ్‌లు, చార్ట్‌లను విశ్లేషించే నైపుణ్యం సొంతం చేసుకోవాలి.

క్లాట్ పీజీలో విజయానికి

క్లాట్ పీజీలో విజయానికి.. అభ్యర్థులు తాజా తీర్పులు, రాజ్యాంగ, శాసనపరమైన అంశాలు, చారిత్రాత్మక తీర్పులు, వాటి ప్రభావం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలి. అంతేకాకుండా అకడమిక్‌గా బ్యాచిలర్ స్థాయిలోని అంశాలపై పట్టు సాధించడం కూడా మేలు చేస్తుంది.

ఉజ్వల కెరీర్

నేషనల్ లా యూనివర్సిటీల్లో కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉజ్వల కెరీర్ అవకాశాలు ఖాయమని చెప్పొచ్చు. వీరికి న్యాయవాద వృత్తితోపాటు కార్పొరేట్ కొలువులు సైతం సొంతం చేసుకునే అవకాశం లభిస్తుంది. ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య విధానాలు, పలు దేశాల కంపెనీల మధ్య ఒప్పందాలు తదితరాల కారణంగా న్యాయ నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది. పలు సంస్థలు లీగల్ డిపార్ట్‌మెంట్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుంటున్నాయి. సదరు న్యాయ విభాగాల్లో లా కోర్సులు పూర్తి చేసిన వారిని నియమించుకుంటున్నాయి. నేషనల్ లా యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన వారిని నియమించుకునేందుకు కార్పొరేట్ సంస్థలు క్యూ కడుతున్నాయి. వీరికి సగటున రూ.8లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ వార్షిక వేతనం అందిస్తున్నాయి.

> **క్లాట్‌తో ప్రవేశాలు కల్పించే నేషనల్ లా యూనివర్సిటీలు**
>
> 1) నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా–బెంగళూరు; 2) నల్సార్–హైదరాబాద్; 3) నేషనల్ లా యూనివర్సిటీ–భోపాల్; 4) వెస్ట్ బెంగాల్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జ్యూరిడికల్ సైన్సెస్–కోల్‌కత; 5) నేషనల్ లా యూనివర్సిటీ–జోథ్‌పూర్; 6)హిదయతుల్లా నేషనల్ లా యూనివర్సిటీ– రాయ్‌పూర్; 7) గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ–గాంధీనగర్; 8) డా॥రామ్‌మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ–లక్నో; 9) రాజీవ్‌గాంధీ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లా–పంజాబ్; 10)చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ–పాట్నా; 11) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్–కొచి; 12) నేషనల్ లా యూనివర్సిటీ–కటక్ (ఒడిశా); 13) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ స్టడీ అండ్ రీసెర్చ్ ఇన్ లా–రాంచి; 14) నేషనల్ లా యూనివర్సిటీ అండ్ జ్యూరిడికల్ అకాడమీ–అసోం; 15)దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ–విశాఖపట్నం; 16) తమిళనాడు నేషనల్ లా స్కూల్ – తిరుచిరాపల్లి;17) మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ–ముంబై; 18) మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ–నాగ్‌పూర్; 19)మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ–ఔరంగాబాద్; 20) హిమాచల్‌ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీ–షిమ్లా; 21) ధర్మశాస్త్ర నేషనల్ లా యూనివర్సిటీ(ఎంపీడీఎన్ఎల్‌యూ)–జబల్‌పూర్. 22)డాక్టర్.బి.ఆర్.అం బేడ్కర్ నేషనల్ లా యూనివర్సిటీ–సోనేపట్, హర్యానా.

క్లాట్–2023 సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: నవంబర్ 13, 2022
- క్లాట్ పరీక్ష తేదీ: డిసెంబర్ 18, 2022
- తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ
- వివరాలకు వెబ్‌సైట్: https://consortiumofnlus.ac.in/clat2023

జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌ల రిజిస్ట్రేషన్‌కు ప్రత్యేక యాప్

సాక్షి, అమరావతి: క్రీడాభివృద్ధిలో భాగంగా జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌ల ఏర్పాటుపై వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఎండీ ఎన్.ప్రభాకరరెడ్డి చెప్పారు. మంగళవారం శాప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే ప్రత్యేక యాప్ ద్వారా జగనన్న స్పోర్ట్స్ కబ్ల్‌ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడతామన్నారు. గ్రామస్థాయి నుంచి 25కుపైగా క్రీడాంశాల్లో జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వద్ద నిర్దిష్ట క్రీడాకారుల వివరాల కోసం చరిత్రలో తొలిసారి క్రీడల వారీగా క్రీడాకారుల జాబితాను రూపొందిస్తున్నామన్నారు.

ఇంధన శాఖలో 600 బ్యాక్‌లాగ్ పోస్టులు

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబు

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వంలో ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయకుండా గిరిజనులకు అన్యాయం చేశారని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ రవిబాబు విమర్శించారు. మన ప్రభుత్వ హయాంలోనైనా గిరిజనులకు ఉద్యోగాలిద్దామన్నారు. ఇంధనశాఖ ఉద్యోగాల్లో ఎస్టీలకు రిజర్వేషన్ల అమలుపై ఆయన మంగళవారం విజయవాడలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఏపీ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలతోసహా ఇంధన శాఖలో దాదాపు పదేళ్లుగా సుమారు 600 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీకాలేదని చెప్పారు. ఈ సమావేశంలో ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ బి.శ్రీధర్, డిస్కంల సీఎండీలు కె.సంతోష రావు, జె.పద్మజనార్ధనరెడ్డి పాల్గొన్నారు.



కర్ణాటకలో తెల్ల కొండచిలువ

కొండచిలువ అంటే ఆకుపచ్చ, నలుపు, తెలుపు మచ్చలతో పరిసరాల్లో కలిసిపోయేలా ఉంటుంది. కానీ తెల్లని రంగులో కనిపించడం చాలా అరుదు. అటువంటి అపురూపమైన తెల్ల కొండచిలువ కర్ణాటకలో పశ్చిమ కనుమల్లోని ఉత్తర కన్నడ జిల్లా కుమటా తాలూకా రామనగరలో కనిపించింది. సుబ్రహ్మణ్య నాయక్ ఇంటి పరిసరాల్లో కొండచిలువ ఉండగా దాన్ని గమనించి పాములు పట్టే పవన్‌నాయక్‌ను పిలిపించారు. జన్యులోపాలతో చర్మం రంగు లోపించడం వల్ల తెల్లగా ఉందని, ఈ ఉత్పరివర్తనాన్ని అల్బినో అంటారని నిపుణులు తెలిపారు. అది చిన్న పిల్ల కావడంతో మరిన్ని పిల్ల కొండచిలువలు అక్కడే ఉండి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. దానిని దూరంగా అడవుల్లో వదిలేశారు. ప్రస్తుతం ఈ తెల్ల కొండచిలువ వీడియోలు వైరల్ అయ్యాయి. - యశవంతపుర



పులస @ రూ. 19,000

కేంద్రపాలిత ప్రాంతం యానాం గౌతమీగోదావరిలో మంగళవారం మధ్యాహ్నం పులస చేప మత్స్యకారుల వలకు చిక్కింది. దీనికి స్థానిక రాజీవ్ రివర్ బీచ్ వద్ద జరిగిన వేలం పాటలో రూ.19,000 రేటు పలికింది. పార్వతి అనే మత్స్యకార మహిళ దీనిని దక్కించుకుంది. - యానాం

ఆర్బీకేలు అద్భుత ఆవిష్కరణలే

ప్రపంచ బ్యాంక్ సీనియర్ కన్సల్టెంట్ హిమ్మత్ పటేల్

- గన్నవరం ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్, ఆర్బీకే ఛానల్ సందర్శన
- వణుకూరు ఆర్బీకేలో రైతులతో, ఘంటసాల కేవీకేలో విద్యార్థులతో భేటీ

సాక్షి, అమరావతి/అవనిగడ్డ: ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు అంతర్జాతీయ ఆవిష్కరణలు అనడంలో ఎలాంటి సందేహం లేదని ప్రపంచ బ్యాంకు సీనియర్ కన్సల్టెంట్ (అగ్రికల్చర్, ఫుడ్ గ్లోబల్ ప్రాక్టీస్) హిమ్మత్ పటేల్ పేర్కొన్నారు. గ్రామస్థాయిలో రైతులకు సేవలందించే ఆర్బీకేలు ఎంతో వినూత్నంగా ఉన్నాయని ప్రశంసించారు. వ్యవసాయంపై ఆధారపడ్డ దేశాలన్నీ వీటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రప్రభుత్వ సిఫార్సు మేరకు ఆర్బీకే తరహా వ్యవస్థ ఏర్పాటుకు ఆఫ్రికాలోని ఇథియోపియా సన్నద్ధమవుతున్న నేపథ్యంలో హిమ్మత్ పటేల్ రాష్ట్రంలో పర్యటించి వీటి పనితీరును స్వయంగా పరిశీలించారు. మంగళవారం గన్నవరంలోని ఇంటిగ్రేటెడ్ కిసాన్ కాల్ సెంటర్, ఆర్బీకే ఛానల్‌ను సందర్శించారు. పెనమలూరు మండలం వణుకూరు ఆర్బీకే వద్ద రైతులు వినియోగించుకుంటున్న సేవలను పరిశీలించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంచుకునేందుకు ఇథియోపియా సహకారం కోరిన సమయంలో ఏపీలో ఆర్బీకేలు సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో రైతులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకుని ఆశ్చర్యానికి గురైనట్లు చెప్పారు.

ఇంత టెక్నాలజీ ఎక్కడా లేదు..

'ఆర్బీకేలు వన్‌స్టాప్ సెంటర్‌గా విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అన్ని రకాల సేవలు గ్రామ స్థాయిలో అందించడంపై మాకున్న సందేహాలు ఇక్కడకు వచ్చాక పటాపంచలయ్యాయి. ఆర్బీకేల ద్వారా నిజంగా అద్భుతమైన సేవలందిస్తున్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ ని ఇంత బాగా వినియోగిస్తున్న ప్రభుత్వం బహుశా మరెక్కడా లేదు. ఈ తరహా సేవలను వ్యవసాయ ఆధారిత దేశాలన్నీ అందిపుచ్చుకోవాలి' అని సూచించారు. ఇథియోపియా వ్యవసాయశాఖ మంత్రి నేతృత్వంలో ప్రతినిధి బృందం సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఏపీలో పర్యటించి రాష్ట్ర ప్రభు త్వంతో ఎంవోయూ కుదుర్చుకోనుందని వెల్లడించారు. గన్నవరంలోని ఇంటిగ్రేటెడ్ కిసాన్ కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసే రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు, అధికారులు నివృత్తి చేస్తున్న తీరును హిమ్మత్ పటేల్ పరిశీలించారు. వణుకూరు ఆర్బీకేలో కియోస్క్ ద్వారా రైతులు ఇన్‌పుట్స్ బుకింగ్ చేస్తున్న తీరును పరిశీలించారు. వైఎస్సార్ సంచార వెటర్నరీ అంబులెన్స్ పనితీరును గమనించారు. ఘంటసాలలోని కృషివిజ్ఞాన కేంద్రాన్ని (కేవీకే) సందర్శించారు.



గన్నవరం లోని ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న హిమ్మత్ పటేల్

సీఎం జగన్ కృషి అభినందనీయం

సీఎం వైఎస్ జగన్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల ఇబ్బందులను తెలుసుకుని దూరదృష్టితో ఆర్బీకేలను ఏర్పాటు చేశారని, ఆయన కృషి అభినందనీయమని హిమ్మత్ పటేల్ ప్రశంసించారు. సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా ఏర్పాటైన ఆర్బీకేల ద్వారా గ్రామ స్థాయిలో రైతులకందిస్తున్న సేవలను వ్యవసా యశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వివరిం చారు. శాఖల వారీగా అందిస్తున్న సేవలను వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాల కొండయ్య, స్పెషల్ కమిషనర్ హరికిరణ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియచేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్ర టరీ చిరంజీవి చౌదరి, ఉద్యాన, మత్స్యశాఖల కమిషనర్లు శ్రీధర్, కె.కన్నబాబు, విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ శేఖర్‌బాబు, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్, ఉద్యాన శాఖ అదనపు డైరెక్టర్లు ఎం.వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, స్టేట్ ఆర్బీకేల ఇన్‌చార్జి శ్రీధర్, ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ పి రాంబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పీఏసీఎస్‌లు, డెయిరీ సంఘాలకు ఎన్‌సీడీసీ అవార్డులు

సాక్షి, అమరావతి: జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) 2021–22 ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్), డెయిరీ అసోసియేషన్ సెంటర్లకు అవార్డులను ప్రకటించింది. అత్యుత్తమ సొసైటీ కేటగిరిలో దేవగుప్తం పీఏసీఎస్ (కోనసీమ జిల్లా), నగరి పీఏసీఎస్‌తో పాటు కమ్మవారిపల్లె మహిళా డెయిరీ అసోసియేషన్‌సెంటర్ (చిత్తూరు జిల్లా), అచ్చెవెల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ (వైఎస్సార్ జిల్లా) నిలవగా, మెరిట్ కేటగిరిలోనాగులాపల్లి పీఏసీఎస్ (అనకాపల్లి జిల్లా) నూజెల్లపల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ (ప్రకాశం జిల్లా), ప్రగడవరం మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ (పశ్చిమ గోదావరి జిల్లా), విప్పర్ల మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ (గుంటూరు జిల్లా)లు నిలిచాయి. ఆయా సొసైటీలు, సంఘాలకు ఈ నెల25న గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో అవార్డులను అందజేయనున్నారు.

తీగ తెగితే.. కరెంటు ఆగాలి

విద్యుత్ నియమావళిపై ఎలక్ట్రికల్ సేఫ్టీ స్టాండింగ్ కమిటీ సూచనలు



సమావేశంలో పాల్గొన్న అధికారులు

సాక్షి, అమరావతి: దేశవ్యాప్తంగా విద్యుత్ ప్రమాదాల్లో ఎక్కువ శాతం విద్యుత్ వైర్లను తాకడం వల్లనే జరుగుతున్నాయని, వీటి నుంచి ప్రజలను రక్షించేందుకు విదేశాల్లో అమల్లో ఉన్న కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయాలని ఎలక్ట్రికల్ సేఫ్టీ స్టాండింగ్ కమిటీ సూచించింది. వైరు తెగిపోగానే విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా చేసే ఫీడర్ ప్రొటెక్షన్ రిలే విధానంపై అధ్యయనం చేయాలని చెప్పింది. విద్యుత్ భద్రతపై జాతీయస్థాయిలో మూడేళ్ల తరువాత 6వ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం విజయవాడలో జరిగింది. విద్యుత్ భద్రత, సరఫరాకు ఈ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) నిబంధనలు–2010లో సవరణలు చేయాలని కమిటీ సూచించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి చర్యలు చేపట్టాలని పేర్కొంది. కమిటీ చైర్మన్ గౌతమ్ రాయ్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకు రాష్ట్రాలు సూచనలివ్వాలని కోరారు. వాటిని పరిగణనలోకి తీసుకుని నిబంధనల్ని సవరించేందుకు సీఈఏకి నివేదిక పంపుతామని తెలిపారు. కమిటీ మెంబర్ సెక్రటరీ రమేష్‌కుమార్ మాట్లాడుతూ 2017లో ఈ కమిటీ ఏర్పడి కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం చేస్తోందని చెప్పారు. ఏపీసీపీడీసీఎల్ సీఎండీ జె.పద్మాజనార్ధనరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై అవగాహన నిరంతరం జరగాల్సిన ప్రక్రియ అని చెప్పారు. చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కండక్టర్ల స్నాపింగ్, లైవ్‌వైర్లతో జరిగే ప్రమా దాలు ఎక్కువగా ఉన్నందున వాటిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంద న్నారు. సీఈఏ అసిస్టెంట్ డైరెక్టర్ ముకుల్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర ఎలక్ట్రికల్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముంబై (వెస్ట్), చెన్నై (సౌత్), ఢిల్లీ (నార్త్), కోల్‌కతా (ఈస్ట్), మేఘాలయ (నార్త్‌ఈస్ట్) ప్రాంతీయ ఇన్‌స్పెక్టరేట్‌ల డైరెక్టర్లు, వివిధ రాష్ట్రాల ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

హద్దు మీరితే కఠిన చర్యలు

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ

సాక్షి, అమరావతి: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి, క్రమశిక్షణ ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ స్పష్టం చేశారు. ఎవరైనా అధికారులు, ఉద్యోగులు హద్దుమీరితే కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. వెలగపూడి సచివాలయంలోని తన కార్యాలయంలో మంగళవారం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వ్యవహారాలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడలోని పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారంపై స్పందించారు. పటమట సబ్ రిజిస్ట్రార్‌గా రాఘవరావును డీఐజీ ప్యానల్ నియమించిందని, కానీ ఆయన గతంలోనే అక్కడ పనిచేసి ఉండటం, ఏసీబీ కేసు కూడా ఉండటంతో వేరే చోటుకు బదిలీ చేశామని తెలిపారు. తన బదిలీపై రాఘవరావు కోర్టుకు వెళ్లారని, కోర్టు తనకు అనుకూలంగా ఆదేశాలిచ్చిందని చెబుతూ రాఘవరావు క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు

- అక్రమణలపై కేసుల నమోదు, కౌంటర్ల దాఖలుకు చర్యలు
- ఇందుకోసం నలుగురు రిటైర్డు జడ్జిల నియామకం
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో దేవుడి భూములు ఆక్రమణలకు గురైనచోట సమర్థంగా కోర్టుల్లో కేసులు ఫైల్ చేయడంతోపాటు కోర్టుల్లో కేసులున్నచోట సకాలంలో కౌంటర్లు దాఖలు చేసేందుకు నలుగురు రిటైర్డు జడ్జిలనుగానీ, సీనియర్ న్యాయవాదులనుగానీ నియమించుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. గొల్లపూడిలోని దేవదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కమిషనర్ హరిజవహర్‌లాల్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలయ ఆస్తుల్ని కాపాడేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గతంలో దేవుడి భూముల అంశంలో దేవదాయ శాఖకు వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వచ్చినా పైకోర్టులకు అప్పీలుకు వెళ్లని వాటి విషయంలో అవసరమైతే సుప్రీంకోర్టులో స్పెషల్ పిటిషన్ వేసి ఆ భూములను దేవుడి ఆధీనంలోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. తొమ్మిదిమంది స్టాండింగ్ కౌన్సిళ్లను నియమించమని అడ్వొకేట్ జనరల్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. కోర్టుల్లో కౌంటర్ల దాఖలు అంశంలో అక్టోబర్‌లోపు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్తగా 2,699 ఆలయాలకు ధూపదీపనైవేద్యం పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించామని, ఇప్పటికే 718 ఆలయాలకు మంజూరు చేశామని, 1,981 ఆలయాలకు మంజూరు చేయబోతున్నామని చెప్పారు. ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు న్యాయం చేసేలా త్వరలో ప్రకటన చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో హితకారిణి సమాజం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎయిడెడ్ కాలేజీని విద్యాశాఖకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి మంగళవారం శాఖాపరమైన అంశాలపై సమీక్షిస్తానన్నారు. దసరా ఉత్సవాలు జరిగే ఆలయాల ఈవోలతో ఈ నెల 30న మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు.



నాయీ బ్రాహ్మణ నేతల వినతిపత్రం

ఆలయాల్లోని కేశఖండనశాలలో పనిచేసే నాయీ బ్రాహ్మణులు కొందరు పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. అధికారులతో సమీక్ష అనంతరం తిరిగి వెళుతున్న ఆయన కారుకు అడ్డంగా కూర్చుని తమ సమస్యలపై ఇప్పటికిప్పుడే ప్రభుత్వం స్పందించాలంటూ డిమాండ్ చేశారు.



కర్నూలు జిల్లా బంటనహాళ్ గ్రామంలో మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

అదే ఆదరణ

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలు తెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కి తమ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని దీవిస్తున్నారు. అన్ని జిల్లాల్లో మంగళవారం ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.



పల్నాడు జిల్లా దొండపాడులో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు



విజయనగరం జిల్లా బొబ్బిలిలో ప్రజలతో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Survey no 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402. and Pulished at Survey No. 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 08942-281444, 499, 466 Fax No. 08942-281666 RNI Regn No. APTEL/2008/23798. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
ఫ్యామిలీ
శ్రీకాకుళం
బుధవారం ॥ 24-8-2022

"అక్కా! ఈ జంతికలు సరిగ్గా కాలాయో లేదో ఓ సారి చూస్తావా!"

"ఉషా! తోటకూర వేపుడు పొడి చేయిస్తున్నావా? కమ్మటి వాసన వస్తోంది!!"

"పెద్దమ్మాయి పిల్లలకు మునగాకు పొడి కావాలట. ప్యాక్ చేయించక్కా!"

"పాలు వచ్చాయి... కోవా బాణలి స్టవ్ మీద పెట్టమ్మాయ్. నేను వస్తున్నా.. అడుగంటకుండా కాగాలి పాలు. గులాబ్ జామూన్ మృదువుగా ఉండాలి"



ఆహారమే ఆరోగ్యం! అదే విజయ రహస్యం!!

సికింద్రాబాద్, న్యూ బోయిన్ పల్లి, 'బాణలి' లో ఇద్దరు అక్కాచెల్లెళ్ల సంభాషణ ఇది. ఇద్దరూ అరవయ్యేళ్లు దాటిన వాళ్లే. వాళ్లకు అధిక బరువు సమస్య ఎలా ఉంటుందో తెలియదు. జుట్టుకు డై వేయాల్సిన అవసరమూ రాలేదు. 'ఆరోగ్యంగా తింటే అనారోగ్యం ఎందుకు వస్తుంది' అంటారు. ఆరోగ్యంగా తినడం అంటే... మన సంప్రదాయ వంటకాలేనంటారు వాళ్లు. ''మేము రోజూ ఆవకాయతో మొదలు పెట్టి గడ్డపెరుగుతో పూర్తి చేస్తాం. ఏ అనారోగ్యమూ లేదు. రోజూ ఒక ముద్ద వేడి అన్నంలో నెయ్యి, మునగాకు పొడి కలిపి తినండి. రోజూ సున్నుండ, నువ్వులుండ తినండి. మెత్తగా జారి పోయే కేకుల బదులు వేరుశనగ పట్టీని పటపటా కొరికి బాగా నమిలి తినండి. మా ఇంట్లో అలాగే తింటాం. ఆరోగ్యంగా ఉన్నాం. అనారోగ్యం పాల వుతున్న కొత్తతరానికి ఆరోగ్యపు బాట వేయడానికే ఈ పని మొదలు పెట్టాం'' అంటూ 'బాణలి' పేరుతో హోమ్‌ఫుడ్ సెంటర్ ప్రారంభించడానికి కారణాన్ని వివరించారు ఈ అక్కాచెల్లెళ్లు దాట్ల రాజేశ్వరి, పెన్మెత్స ఉష.

వంటలన్నీ ఇంట్లోనే

''మా పుట్టిల్లు ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం, దర్భరేవు గ్రామం. పదహారేళ్లకే మాకు పిండి వంటలు చేయడం నేర్పించింది మా అమ్మ. మా నాన్న కలిదిండి సత్యనారాయణ రాజు. ఆయన రాజకీయాల్లో చురుగ్గా ఉండడంతో రోజూ అతిథులుండేవారు. రకరకాలు వండడం వడ్డించడంలో మా అమ్మకు రోజు సరిపోయేది కాదు. పెళ్లయి అత్త గారింటికి వెళ్తే అక్కడ మామగారు మునసబు. గ్రామానికి ఏ ఉద్యోగి వచ్చినా భోజనం మా ఇంట్లోనే. ఏ ఫంక్షన్ అయినా అన్నీ ఇంట్లోనే వండే వాళ్లం. పెళ్లి, పేరంటాలకు పాతిక కావిళ్ల సారె పంపించడం... ఇలా ఎప్పుడూ వండడమే. ఒక్కమాటలో చెప్పాలంటే వండడం తప్ప మరొకటి తెలియదు, వంటల్లో మాకు తెలియనిది లేదు'' అన్నారు రాజేశ్వరి.


అక్క రాజేశ్వరి, చెల్లెలు ఉష

వంద రుచులు వచ్చు!

''పచ్చళ్లు, పొడులు, స్వీట్లు, చెగోడీ-జంతికల వంటివి మొత్తం ఎనభై రకాలు వండుతాం. ఇతర వంటకాలన్నీ కలిపి వంద రకాలు వచ్చు. మాకు వంటల పుస్తకాలు తెలియదు. దినుసులన్నీ ఉజ్జాయింపుగా వేయడమే. వంటల పుస్తకాలు రాయమని చెప్తున్నారు. కానీ దేనికీ కొలతలు పాటించం, కొలతలతో వండడం మాకు తెలియదు. కొలతలతో చెప్పడమూ తెలియదు. మా అమ్మ వండుతుంటే చూసి నేర్చుకున్నాం. మా దగ్గర పని చేసే వాళ్లకూ అలాగే నేర్పించాం'' అన్నారు ఉష.

పలాస జీడిపప్పు... నర్సాపురం బెల్లం

''వండడం వస్తే సరిపోదు, దినుసుల్లో నాణ్యత కూడా ముఖ్యమే. బెల్లం నర్సాపురం నుంచి, కారం బోధన్ నుంచి, జీడిపప్పు పలాస నుంచి, మంచి ఆవునెయ్యి కర్ణాటక నుంచి తెప్పించుకుంటాం. ఇంట్లో దినుసులు ఎలాగ మంచివి తెచ్చుకుంటామో అలాగే ఇదీనూ. మా అమ్మాయి హైదరాబాద్‌లో ఉండడంతో తరచూ అమ్మాయి ఇంట్లో పది- ఇరవై రోజులుండేవాళ్లం. మనుమడు ప్యాకెట్లలో దొరికే చిరుతిళ్లు తింటుంటే... ఇదేం తిండి అనిపించేది. ఒంటికి బలం రాని తిండితో పిల్లలు ఊబదేలుతారు, ఎముక పుష్టితో పెరగరు. అందుకే ఇంట్లో రకరకాల పిండివంటలు చేసేదాన్ని. అమ్మాయి స్నేహితులు, వాళ్ల పిల్లలు ఎంతో మెచ్చుకుంటూ ఉంటే సంతోషంగా అనిపించేది. 'మీ చేతిలో ఉన్న విద్య విలువ మీకు తెలియడం లేదు. చాలామందికి మన గోదారి జిల్లాల వంటల పేర్లు తప్ప రుచి కూడా తెలియదు. అందరికీ పరిచయం చేయవచ్చు కదా! నేర్చుకునే ఆసక్తి ఉన్న వాళ్లకు నేర్పించనూ వచ్చు. అన్నింటికంటే ముందు మన పిల్లలతోపాటు అందరి పిల్లలూ ఆరోగ్యంగా పెరుగుతారు. మీకు నాలుగు డబ్బులు కూడా వస్తాయి' అని మా వియ్యంకులు చెబితే... ఎందుకో చాలా బిడియం వేసింది. మాకు చక్కగా వండి పెట్టడమే తెలుసు, వంటను అమ్మడం చిన్నతనంగా అనిపించింది. కానీ వాళ్ల మాటలు కాదనలేక మొదలుపెట్టాం. గత ఏడాది ఉగాది రోజు మొదలైంది. ఇప్పుడు మా వంటల్ని కొన్న వాళ్లు నాలుగువేల మంది. ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్‌గారు ఈ సెంటర్‌ను చూసి మమ్మల్ని అభినందించారు. 'ఈ వంటలు మీ తరంతో అంతరించి పోకూడదమ్మా. కొత్త తరానికి అందించండి' అని చెప్పారాయన. అంతపెద్ద ఆఫీసర్‌గారు ప్రశంసిస్తుంటే మేము చేస్తున్న పని మంచిదే అని మాకు ధైర్యం వచ్చింది'' అన్నారు ఉష.

అక్కడ ఇడ్లీ ప్రియం!

'ఈ స్టోర్ చూసిన వాళ్లు మీ ఇద్దరే ఇన్ని చేస్తున్నారా! అని ఆశ్చర్యపడుతుంటారు. ఈ వయసులో చక్కటి ఆరోగ్యం మీది' అని మెచ్చుకుంటారు. దేహానికి మంచి ఆహారం, తగినంత శ్రమ ఉంటే అనారోగ్యాలెందుకు వస్తాయి? అంటారు రాజేశ్వరి. 'చపాతీలు చేయాలంటే గోధుమలు రోట్లో దంచాం, పిండి తిరగలితో విసిరాం. గారెలకు పిండి రోట్లో రుబ్బాం. ఈ చేతులకు ఈ పని పెద్ద పనేమీ కాదు'' అని స్టోర్‌లో ఉన్న రకరకాల పిండివంటలను చూపించారీ సీనియర్ సిస్టర్స్. ఇంకా... ''మన సంప్రదాయ వంటల్లో ఆరోగ్యం ఉంది. ముందు తరాలకు అందివ్వాలి. వీటిని మన తరంతో అంతరించిపోనివ్వకండి. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు వాళ్ల పిల్లలకు వీటిని వండడం నేర్పించండి. మనం కేకులు, పిజ్జాలు, బర్గర్లు తినడం ఫ్యాషన్ అనుకుంటున్నాం. పాశ్చాత్యదేశాల వాళ్లు మన ఇడ్లీ, దోశలను లొట్టలేసుకుంటూ తింటున్నారు. మన రుచిని మర్చిపోవద్దు. మన పోపుల పెట్టి ఔషధాల గని. తరతరాలకు అందించండి'' అని సాటి మహిళలకు ఓ మంచిమాట చెప్పారు. మరొక్క చిన్న మాట... 'మేము స్వీట్లు చేస్తాం. కానీ తినం. రోజూ ప్రతి స్వీట్‌నీ తయారైనప్పుడు తప్పకుండా రుచి చూస్తాం. ఎక్కువ మోతాదులో తింటే రుచిని గుర్తించడం కష్టం' అన్నారు. బహుశా! వీళ్ల విజయ రహస్యం, ఆరోగ్య రహస్యం ఇదే కావచ్చు.

– వాకా మంజులారెడ్డి
ఫొటోలు: మోర్ల అనిల్ కుమార్



సక్సెస్

క్యాన్సర్‌ను జయించాం

మారిన జీవన శైలి ఎన్నో ముప్పులను తెచ్చి పెడుతోంది. తీసుకునే ఆహారం, పర్యావరణ ప్రతికూలతలు మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా ఎన్నో వ్యాధులు చుట్టుముడుతున్నాయి. వాటిలో ప్రధానంగా చెప్పుకోదగినది క్యాన్సర్. మహిళలను వేధించే గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్లు ఏటేటా పెరుగుతూనే ఉన్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక హెల్త్ సెమినార్‌లో క్యాన్సర్‌ను జయించిన మహిళలు తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకున్నారు. రోజువారీ పనుల్లో తీరికలేకుండా ఉండే మహిళలు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధతో పాటు, ధైర్యంగా సమస్యను ఎలా అధిగమించాలో వివరించారు.

– నిర్మలారెడ్డి

మంచీ – చెడు సమతౌల్యం అవసరం

నా వయసు 48 ఏళ్లు. ఇరవై ఆరేళ్ల క్రితం పెళ్లయ్యింది. మాకు ఒక పాప. తను విదేశాల్లో ఉద్యోగం చేస్తుంది. రెండేళ్ల క్రితం తన గ్రాడ్యుయేషన్ పూర్తయిన సందర్భంగా అమెరికా వెళ్లాను. అక్కడ నెలసరిలో సమస్యలు తలెత్తడంతో డాక్టర్లను కలిశాను. మెనోపాజ్ వల్ల అయ్యుంటుంది అన్నారు. కానీ, ఆ తర్వాత జరిగిన పరీక్షలు, వారు ఇచ్చిన సూచనలతో ఇండియాకు వచ్చేశాను. రాగానే, కిందటేడాది మొదట్లో ఇక్కడ గైనకాలజిస్టును కలిశాను. అన్ని హెల్త్ చెకప్స్ పూర్తయ్యాక, బయాప్సీ చేశారు. పెట్‌స్కాన్‌లో గర్భాశయ క్యాన్సర్ అని నిర్ధారణ అయ్యింది. కోవిడ్ వల్ల నా కూతురు రాలేకపోయింది. కానీ, ఫోన్ కాల్స్‌తోనే నాలో పాజిటివ్ థింకింగ్ నింపింది. మా పేరెంట్స్ వయసు పైబడినవాళ్లు. వాళ్లకు ఈ విషయం చెప్పలేకపోయాను. ఆపరేషన్ అయ్యింది. డాక్టర్ల సలహాలు పాటిస్తూ మంచి పోషకాహారం తీసుకుంటూ కోలుకోగలిగాను. సైడ్‌ఎఫెక్ట్స్‌కు కూడా చికిత్స చేయించుకోవాలి. క్యాన్సర్ జర్నీ చాలా కష్టమైనదే. కానీ, మనోధైర్యం చాలా అవసరం. చాలామంది క్యాన్సర్‌తో యుద్ధం చేస్తున్నారు. డాక్టర్లు, కుటుంబం, స్నేహితుల వల్ల నాకున్న భయాలు, నొప్పి ఇవన్నీ కోలుకోవడంలో భాగమయ్యా. ఈ ప్రయాణంలో మంచి రోజులు, చెడు రోజులు రెండూ చూశాను. కానీ, అన్నీ బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్లాను. క్యాన్సర్ బారిన పడినవారు దాని నుంచి బయటపడానికి ప్రతి రోజూ ఒక చిన్న స్టెప్ తీసుకున్నా అది మనల్ని ఈ యుద్ధంలో గెలిచేలా చేస్తుంది.

- అర్చనా అర్థాపుర్కర్, గృహిణి


శిప్రా

సిగ్గుపడకూడదు..

నేను ఇద్దరు అమ్మాయిలకు తల్లిని. 45 ఏళ్లు. సైకాలజీలో భాగమైన హ్యూమన్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ చేశాను. నాకు సామాజిక సేవ అంటే చాలా ఇష్టం. 22 ఏళ్లుగా సామాజిక సేవలో భాగంగా స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేశాను. వాటిలో పిల్లల చదువు, వృత్తి నైపుణ్యాలు, పర్యావరణానికి సంబంధించిన సేవా కార్యక్రమాల్లో ఎక్కువ పాల్గొన్నాను. నాకు బ్రెస్ట్ క్యాన్సర్ అని ముందు తెలియదు. లక్షణాల్లో మొదట నా జుట్టు బాగా అంటే కుచ్చులు కుచ్చులుగా ఊడి వచ్చేది. ఇది ఆరోగ్యానికి మంచి లక్షణం కాదనిపించింది. మా నాన్న డాక్టర్. ఈ సమస్య గురించి తనతో చర్చించాను. అన్ని పరీక్షలు చేయించారు. బ్రెస్ట్ క్యాన్సర్ 2వ దశలో ఉందని తెలిసి చాలా షాక్ అయ్యాను. ఆపరేషన్ తర్వాత 25 సెషన్స్ రేడియేషన్స్ తీసుకున్నాను. మా పెద్దమ్మాయి విదేశాల్లో చదువుకుంటుంది. కోవిడ్ సమయం కావడంతో తను రాలేకపోయింది. చిన్నమ్మాయి 8వ తరగతి చదువుతోంది. మావారు తన బిజినెస్ రీత్యా దూరంగా ఉన్నారు. అది చాలా కష్టమైన సమయం అనిపించింది. హాస్పిటల్‌కి వెళ్లాలన్నా చాలా సవాల్‌గా అనిపించింది. మొదట మా తల్లితదండ్రులు నా దగ్గరకు వచ్చి చికిత్స పూర్తయ్యేంతవరకు ఆరు నెలల పాటు నాతోనే ఉన్నారు. ఆ సమయంలోనే మావారు కూడా రావడం, దగ్గరుండి మందులు ఇవ్వడం దగ్గరనుంచీ ప్రతీది కేర్ తీసుకున్నారు. కుటుంబంతో పాటు బంధువులు, స్నేహితులు నాకు ఎంతో ధైర్యం ఇచ్చారు. దీంతో త్వరలోనే క్యాన్సర్ నుంచి కోలుకోగలిగాను. నలభై ఏళ్లు దాటిన తర్వాత మహిళలు సరైన ఆహారం తీసుకోవడంలోనే కాదు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ కూడా చేయించుకోవాలి. క్యాన్సర్స్ అనేవి ఈ రోజుల్లో చాలా సాధారణమైపోయాయి. ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. వీటికి సంబంధించిన హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారు. మామోగ్రామ్ పరీక్షలు చేయించుకోవడానికి సిగ్గుపడాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. మంచి పోషకాహారం, వ్యాయామం, సరైన జీవనశైలిని అలవర్చుకుంటే ఈ ప్రమాదం రాకుండానే జాగ్రత్తపడవచ్చు. రెగ్యులర్ పరీక్షల వల్ల మొదటి దశలోనే సమస్యను గుర్తిస్తే చికిత్స సులభమవుతుంది.

- శిప్రా, సామాజిక సేవా కార్యకర్త

రోజూ గూగుల్‌లో ఆకట్టుకునే డూడుల్స్ చూస్తుంటాం. అయితే యూత్‌కు అవి 'ఆహా'లు మాత్రమే కాదు అనేక రకాలుగా ఇన్‌స్పిరేషన్‌లు. డూడులింగ్‌లో తమదైన శైలిని సృష్టించుకుంటున్నారు. విశేషం ఏమిటంటే డూడులింగ్ అనేది వారి దృష్టిలో కళాప్రక్రియ మాత్రమే కాదు. ధ్యానం కూడా!



యూత్ పల్స్

వెరీ గుడ్ డూడులర్స్

ఏదో ఒక అవసరానికి యూత్ వేళ్లు గూగుల్‌పైన ఉంటూనే ఉంటాయి. ఈ క్రమంలోనే వారిని 'డూడుల్స్' కట్టి పారేసాయి. క్రియేటివిటీని తట్టి లేపాయి.

కోల్‌కతాకు చెందిన శ్రేయ కుందు రోజువారి జీవితానికి సంబంధించిన సంఘటనల్లో నుంచి డూడుల్స్ రూపొందిస్తుంటుంది. 'శ్రేయాడూడుల్స్' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఎకౌంట్ ఓపెన్ చేసింది. ఇప్పుడు శ్రేయాకు వందల సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు.

'ఊహించని ఆదరణ ఇది' అంటుంది శ్రేయ.

ఫన్నీ బ్లాగ్స్, పుస్తకాలు చదవడం, సిట్‌కామ్‌లు వీక్షించడం అంటే ఇష్టపడే శ్రేయ భవిష్యత్ లక్ష్యం... డూడులర్‌గా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవడం.





భోపాల్‌కు చెందిన తేజస్విని కంప్యూటర్ సైన్స్ స్టూడెంట్. ఎప్పటికప్పుడు గూగుల్ డూడుల్స్ ఫాలో కావడం అంటే ఎంత ఇష్టమో, తనదైన శైలిలో గీయడం అంటే కూడా అంతే ఇష్టం. 'సరదాగా పరిచయం అయిన డూడుల్ ఇప్పుడు నన్ను నేను సరిచేసుకోవడానికి ఉపకరిస్తుంది. టెన్షన్‌గా అనిపించినప్పుడు, నిరుత్సాహంలో ఉన్నప్పుడు, పరీక్షల సమయంలో ఒత్తిడిగా అనిపించినప్పుడు డూడుల్స్ గీస్తుంటాను. ఎంతో రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుంది' అంటుంది తేజస్విని.

సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అయిన కొందరు డూడులర్స్ గురించి...

సాధ్య తన డూడులింగ్ స్కిల్స్‌తో నెటిజనులను ఆకట్టుకుంది. వాటర్ కలర్స్, కాలిగ్రఫీ తన ప్రత్యేకత.

'కాలిగ్రఫీలో డూడుల్స్‌ను చూడడం కొత్తగా, ఆకర్షణీయంగా ఉంది' అంటూ ఆమెపై ప్రశంసల వర్షం కురిసింది.

భావోద్వేగాలు, ఇన్‌స్పైరింగ్ పాయింట్స్‌ను ఆధారంగా చేసుకొని డూడుల్స్ గీస్తుంటుంది సాధ్య. ఆహా అనిపించడానికే కాదు ఆలోచింపజేయడానికి కూడా డూడుల్ ఉపయోగపడాలి అనేది ఆమె అభిప్రాయం.

'వెన్ లైన్స్ మెట్ సర్కిల్స్' అంటున్న సంజమ్ బగ్గా డూడుల్స్‌కు ఎంతోమంది అభిమానులు ఉన్నారు. తన ప్యాషన్‌ను బిజినెస్ వెంచర్‌గా మార్చి విజయం సాధిస్తుంది సంజమ్.

అనఘ దండేకర్ డూడుల్స్‌కు ప్రత్యేక ఆకర్షణ ఫ్యాన్సీ ఫాంట్స్, కలర్స్.

'సబ్జెక్ట్‌తో పాటు ఫామ్ కూడా బాగుండాలి' అనేది ఆమె థియరీ.

అబ్‌స్ట్రాక్ట్ ఫామ్‌ను, డూడుల్‌కు జోడించి 'డూడుల్ డబ్బా' పేరుతో తన ప్రత్యేకతను చాటుకుంటుంది ఖుష్బు.

ఫైన్ ఆర్ట్స్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చిన టాంజిల సామాజిక సందేశానికి డూడుల్‌ను వాహికగా చేసుకుంది. తన దృష్టిలో డూడులింగ్ అనేది ఆర్ట్ ఫామ్ మాత్రమే కాదు అంతకంటే ఎక్కువ. డూడులింగ్ తనకు ధ్యానం లాంటిది.

చిత్ర అయ్యర్‌కు బాల్యం నుంచి చిత్రకళతో అనుబంధం ఉంది. కాస్త ఆలస్యంగానే 'డూడుల్ మేకింగ్'లోకి వచ్చింది. 'గడ్డు కాలంలో నాకు డూడులింగ్ ఎంతగానో ఉపయోగపడింది. ఒకానొక దశలో డిప్రెషన్ బారినపడ్డప్పుడు అందులో నుంచి బయటికి రావడానికి బలమైన శక్తిని ఇచ్చింది' అంటుంది చిత్ర.

ఆసక్తి నుంచి సరదాగా మొదలైన డూడులింగ్ ఇప్పుడు అనేక రూపాల్లో యూత్‌కు దర్శనమవుతుంది. ఎన్నో రకాలుగా ఉపయోగపడుతూ మరింత దగ్గరవుతుంది. ఆత్మీయనేస్తం అవుతుంది.

బ్యూటిప్స్

చింతలేని అందం






కూరల్లో పులుపు, రుచికోసం వాడే చింతపండు ఆరోగ్యాన్ని కాపాడడంలో, చర్మాన్ని అందంగా ఉంచడంలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. చింతపండులో విటమిన్స్, ఐరన్, పొటాషియం, ఖనిజపోషకాలు, పీచుపదార్థంతో పాటు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీనివల్ల చింతపండు రోగాల నుంచి శరీరాన్ని కాపాడడమేగాక, శరీరానికి తగినంత రక్తాన్ని అందించి చర్మాన్ని మెరిపిస్తుంది. చింతపండులోని విటమిన్ సి ముఖం మీద మొటిమలు తొలగించి అందంగా ఉంచుతుంది. ఇన్ని గుణాలు ఉన్న చింతపండు సిరప్‌ను ముఖానికి రాసుకున్నా, నేరుగా తాగినా ఈ గుణాలన్నీ శరీరానికి పుష్కలంగా అందుతాయి. ఇంకెందుకాలస్యం... చింతపండు సిరప్ తయారీ, వాడకం గురించి తెలుసుకుందాం...

- చింతపండుని నీళ్లలో మరిగించి వడగట్టాలి. ఈ నీటిలో కొద్దిగా తేనె లేదా బెల్లం వేసి బాగా కలపాలి. దీనిలో నాలుగైదు ఐస్‌ముక్కలు వేస్తే చింతపండు సిరప్ రెడీ! దీనిని నేరుగా తాగేయాలి.
- చింతపండు మరిగించిన నీటిలో కొద్దిగా తేనెవేసి ముఖానికి అప్లై చేసి ఇరవైనిమిషాలపాటు మర్దనచేసి ఆరాక కడిగేయాలి.

వారానికి రెండుమూడుసార్లు ఈ విధంగా చేయడం వల్ల ముఖం మీద మొటిమలు, మచ్చలు పోయి ముఖం కాంతిమంతంగా మారుతుంది. సిరప్‌ను తరచూ తాగినా ఆరోగ్యంతోపాటు, చర్మం అందంగా మెరుస్తుంది.

ఇంటిప్





అరటి తొక్కలను పడేయకుండా... బాగా దుమ్ము పట్టిన బూట్లను రుద్దితే బూట్లు కొత్త వాటిలా మెరుస్తాయి. అరటితొక్కతో తుడిచిన తరువాత బట్టతో తుడిస్తే సరిపోతుంది. నీళ్లతో కడగాల్సిన పనిలేదు.